



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

# ఎలక్ట్రిక్ వాహనాలదే భవిష్యత్



- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఒక అడుగు ముందే ఏపీ
- హీరో మోటార్స్ సంస్థ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0కు ముఖ్యమంత్రి శంకుస్థాపన
- సత్యవేడులోని ప్లాంట్‌ను సందర్శించి సిబ్బందితో మాట్లాడిన చంద్రబాబు
- 'బ్రిజ్ మోహన్‌లాల్ ముంజల్ హీరోస్ ఆఫ్ టుమారో' పేరిట స్కాలర్‌షిప్‌ను ఆవిష్కరించిన సీఎం

4

*'భవిష్యత్తంతా ఎలక్ట్రిక్ వాహనాలదే... ఈవీ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు, ఉత్పాదకతతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక అడుగు ముందే ఉంది" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని మదనంపాలెం వద్ద ఉన్న హీరో మోటార్స్ ప్లాంట్‌లో సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పవన్ ముంజాల్‌తో కలిసి ఆయన రూ.3,200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 'గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0'కు ఆయన భూమిపూజ చేశారు. రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ రంగానికి పెద్దపీట వేస్తూ పరిశ్రమల విస్తరణకు కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని సీఎం తెలిపారు.*

## ఉద్యోగార్థులుగా కాదు... ఉద్యోగాల సృష్టికర్తలుగా యువత ఎదగాలి



- అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి కాన్వకేషన్‌లో మంత్రి లోకేష్

5

*"ప్రధాని మోదీ 'వికసిత్ భారత్-2047' దార్శనికతకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌ను విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతున్నాం" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవ సదస్సుకు బుధవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీలు పూర్తి చేసుకున్న తొలి బ్యాచ్ విద్యార్థులను అభినందించిన మంత్రి లోకేష్.. యువత కేవలం ఉద్యోగాలు వెతుక్కునే వారిగా కాకుండా సరికొత్త ఆవిష్కరణలతో ఉపాధిని సృష్టించే 'ఉద్యోగకర్తలు'గా ఎదగాలని, ఒక చిన్న గిరిజన గ్రామం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు చేరిన ద్రౌపది ముర్ము స్ఫూర్తిమంతమైన జీవిత ప్రయాణాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.*



## బాలికలదే పైచేయి!

**ఏపీఈఏపీసెట్-2026 ఫలితాలు విడుదల - ఇంజనీరింగ్‌లో 70.52%, అగ్రికల్చర్-ఫార్మసీలో 89.59% ఉత్తీర్ణత**

అమరావతి (చైతన్యరథం): ఏపీఈఏపీసెట్-2026 ఫలితాలు బుధవారం అధికారికంగా విడుదలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి తరపున జేఎన్టీయూ (కాకినాడ) ఈ పరీక్షలను నిర్వహించింది. ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాల వివరాలను వెల్లడిస్తూ... ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ సామాజిక మాధ్యమాల ద్వారా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చగా, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో భారీ స్థాయిలో ఉత్తీర్ణత నమోదైంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,58,545 మంది పరీక్షలు రాయగా 1,82,317 మంది, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగంలో 70,929 మంది పరీక్షలు రాయగా 63,546 మంది ఉత్తీర్ణులయ్యారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో అమ్మాయిలు పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 69.63 నమోదు కాగా, అమ్మాయిలు 71.65%తో ముందంజలో నిలిచారు. "మన కుమార్తెలు ఇంజనీరింగ్‌లో లీడ్ చేయడం ఎంతో గర్వకారణం, మీ విజయం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు సరికొత్త శక్తి" అని మంత్రి నారా లోకేష్ కొనియాడారు.

### ర్యాంక్ కార్డ్స్, సహాయ కేంద్రం

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ అధికారిక ర్యాంక్ కార్డులను cets.apsche.ap.gov.in/EAPCET వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం, సమాచారం కోసం అధికారిక వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్ 9552300009ను అందుబాటులో ఉంచారు.



**రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించడమే**

# మా లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రభుత్వ పాలన
- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2



*గత పాలకుల ఐదేళ్ల విధ్వంసాన్ని తుడిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి బాట పట్టించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించడమే తమ ధ్యేయమన్నారు. ప్రజాభీష్టం మేరకే పాలన సాగిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలోని పున్నపువారిపల్లెలో బుధవారం జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సవరించామన్నారు. పేదరికం లేని సమాజం కోసం 'పీ4' విధానంతో పాటు నెలకు రూ.2,712 కోట్ల పింఛన్లను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్తూ.. రాష్ట్రాన్ని గంజాయి ముఠాలు, రౌడీయిజం నుంచి విముక్తి చేసి తీరుతామని సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు.*

## ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు
- రూ.36 కోట్ల వ్యయంతో 18 నగరవనాల అభివృద్ధి
- అటవీ సంపద, సంప్రదాయాల కలబోతగా నిర్మాణం
- వినోదం, ఆరోగ్యం ఒకేచోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- నగర వనాలను వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం

12

## ఎస్‌హెచ్‌జీలకు శుభవార్త

- మహిళా సంఘాల రుణాలపై ప్రాసెస్, ఇన్‌స్పెక్షన్ చార్జీలు రద్దు
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం
- ప్రతి సంఘానికీ మూడేళ్లలో రు.93,500 లబ్ధి
- 1.75 లక్షల సంఘాలకు ఏడాదికి 586.25 కోట్ల ఆదా
- చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

18

## టూరిజం హబ్‌గా 'పోలవరం'

- తెలుగుదనంతో పాటు రాష్ట్ర ఔన్నత్యం ఉట్టిపడేలా డిజైన్
- జపాన్ నిప్పాన్ కోయి సంస్థతో చర్చలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

14





## ఐదేళ్లు జగన్ నిద్రపోయి... ఇప్పుడు రైతుల కోసం కన్నీటి కుట్ర?

- నాడు చేయని పనులకు క్రెడిట్... నేడు కూటమి అభివృద్ధిపై విమర్శ
- ప్రజా తీర్పు విస్మరించి.. మళ్లీ అదే పాత కథ
- నిజాలు పక్కన పెట్టి... ఆరోపణలే అతని అజెండా
- పాఠాలు కాదు, ముందు మీ ఐదేళ్ల పాలన లెక్క చెప్పండి...
- జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్న
- దమ్ముంటే సేద్యరంగంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్

16

చైతన్యరథం



## రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించడమే

# మా లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రభుత్వ పాలన
- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నేరస్తులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లెలో 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

గూడూరు (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని, ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో బుధవారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 'ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటులేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతినెలా ఒకటో తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.68,598 కోట్ల మేర పంపిణీ చేసింది. ప్రతినెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అన్నారు.

### పొదుపు ఉద్యమానికి డ్వాక్రా మహిళలే దిక్సూచి

'గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మించడంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నాం. గత పాలకులు ఐదేళ్ల పాటు




విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్లలోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పట్లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్-ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

### రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా

'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడిదారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం' అని సీఎం అన్నారు.

### నీటి భద్రతపై నిరంతర శ్రద్ధ

'సాగునీటికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేసేలా కేలండర్ విడుదల చేశాం. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇస్తాం. ఇంకా రూ.4వేల కోట్ల పనులు పెండింగ్ ఉండగానే గత పాలకుడు ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశాడు. డ్రామాల రాయుడికి నాటకాలు అడటమే పని. రూ.900 కోట్లు పునరావాసానికి నిధులు విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నిర్వాసితులకు రూ.300 కోట్లు చెల్లింపులు చేశాం. త్వరలోనే మిగతా మొత్తాన్ని కూడా చెల్లిస్తాం. రూ.2,500 కోట్లతో వెలిగొండ మొదటి దశను పూర్తి చేసి ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప తదితర జిల్లాలకు నీళ్లిస్తాం. ఎల్‌నినో ప్రభావం ప్రపంచ దేశాలపై తీవ్రంగా ఉంది. వర్షాలు బాగా తగ్గాయి. గత ఏడాది పడిన వర్షాలకు గోదావరి, కృష్ణా నదులు పొంగిపొర్లాయి. ఆ సమయంలోనే రిజర్వాయర్లను నింపాం. ఈ ఏడాది ఇప్పటికీ నదుల్లో ప్రవాహాలు రాలేదు. అయినా ప్రాజెక్టుల్లో 65శాతం మేర నిల్వలు ఉన్నాయి. అందుకే భూమినే జలాశయంగా మార్చుకునేలా జలధార లాంటి కార్యక్రమాలు చేపట్టాం. నదులను అనుసంధానం చేసేలా ప్రణాళికలు కూడా చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేస్తే దిగువ రాష్ట్రాలకూ నీరు ఇచ్చే పరిస్థితి ఉంటుంది' అని చంద్రబాబు అన్నారు.

### తీవ్రవాదుల తరహాలో ప్రజల్ని భయపెడుతున్నారు

'పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో పెట్రోలు, డీజిల్ ధరలు కూడా పెరిగాయి. ఈ సమయంలోనే ఇథనాల్ వినియోగించుకుని ఇంధన పొదుపు చేయాల్సి ఉంది. ఇథనాల్ తయారీ కోసం మొక్కజొన్న లాంటి పంటలు అవసరం అవుతాయి. రైతులు ఈ ప్రత్యామ్నాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరిశ్రమల్ని ఆహ్వానించడానికి సమయం పడుతుంది. కానీ తరిమికొట్టడానికి ఒక్క క్షణం చాలు. గత పాలకులు పరిశ్రమల్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టారు. కర్ణాటకకు వెళ్లిపోవాల్సిన హీరో మోటార్స్ సంస్థను రాష్ట్రానికి తీసుకువచ్చి ఇక్కడ మోటారు సైకిళ్లు ఉత్పత్తి చేసేలా కృషి చేశాం. కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు కూడా ఈ నెల 3వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నాం. 2028 నాటికి అది ఉత్పత్తి ప్రారంభిస్తుంది. నా ప్రయత్నం అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే. గొడ్డలి పార్టీ తీవ్రవాదుల తరహాలో అందరినీ భయాందోళనలకు గురిచేస్తోంది. రోజుకో ఫేక్ న్యూస్,

(తరువాయి 3లో..)



చైతన్యరథం

## రాష్ట్రాభివృద్ధి, తెలుగువారిని అందలం ఎక్కించడమే

# మా లక్ష్యం



(2వ పేజీ తరువాయి..)

రోజుకో విన్యాసంతో గొడ్డలి పార్టీ కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోంది. గొడ్డలి పార్టీ రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చింది. మేం అధికారంలోకి వచ్చాక ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా నియంత్రించాం. గత పాలకులు ప్రజల్ని బంధించి, భయపెట్టి మరీ సమావేశాలు పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రాజధాని అమరావతి గొడ్డలి పార్టీకి అవసరం లేదు. అందుకే ఇంకా రాజధానిపై కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు వేగంగా పనులు జరుగుతుంటే సహించలేకపోతున్నారు. గత పాలకుడు తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా పోయింది. మూడు రాజధానుల పేరిట గందరగోళపరిచారు. ఎవరైనా పొరుగు రాష్ట్రాలకు వెళ్తే ఏపీకి మూడు రాజధానులా అని హేళనకు గురయ్యారు. పార్లమెంటులో శాశ్వత రాజధాని చట్టం చేస్తుంటే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలుపెట్టారు. అమరావతి పరిరక్షణ కోసం అంటూ రౌడీలతో ఇప్పుడు దండయాత్ర చేస్తున్నారు. నిలకడలేని వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

### హోం మంత్రిపై అవమానకర వ్యాఖ్యలు

'విజయవాడలో యువకుడి అదృశ్యం ఘటన నా దృష్టికి వస్తూనే సీఐను సస్పెండ్ చేశాం, చర్యలకు ఆదేశించాం. కానీ వైసీపీ నాయకులు కులాల మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో విష ప్రచారం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో ఆ పార్టీ నేతలు రెచ్చిపోతున్నారు. హోం మంత్రి అనిత మేకప్‌పై ఆ పార్టీ నేతలు అసహ్యంగా, అవమానకరంగా మాట్లాడారు. మహిళా కమిషన్ ఈ అంశంపై గట్టిగా ప్రశ్నించినా ఆ పార్టీ నేతలు తమ వ్యాఖ్యల్ని సమర్థించుకుంటున్నారు. జగన్ సహకారం లేకపోతే ఆయన వెంట ఉన్న నేతలు విచ్చలవిడిగా మాట్లాడే పరిస్థితి ఉండదు. మా పార్టీలో ఈ తరహా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపించాం. మేం యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా దానికి ఆటంకం కలిగిస్తున్నారు. నేరాలు చేసే పార్టీ, నేరస్తులను కాపాడే పార్టీ, నేరస్తులతో రాజకీయాలు చేసే పార్టీని ఇప్పుడే చూస్తున్నాం. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సమస్యలు వస్తాయి. ఇలాంటి వ్యక్తులను జైల్లో పెట్టాలంటే ఒక్క నిముషం పని... కానీ మేం ప్రతీ కార రాజకీయాలు చేయటం లేదు. మా దృష్టి అంతా రాష్ట్రం అభివృద్ధి కావాలని, తెలుగువారిని అందలం ఎక్కించాలనే. రాష్ట్రంలో రౌడీయిజం చేయాలన్నదే వైసీపీ నేతల ఆలోచన. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అనే సంకల్పం ప్రజలు చేయాలని కోరుతున్నాను. ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అన్నదే మన నినాదం కావాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. నేరస్తులకు వంతపాడటం, నేరాలు చేయటం రాజకీయ పార్టీలకు తగదు. ఇలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.



### డ్వాక్రా మహిళలకు అభినందన

అనంతరం ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల మహిళలు ప్రదర్శించిన అధునాతన కుట్టు మిషన్లను తిలకించారు. ఆధునిక కుట్టుమిషన్ తో చంద్రబాబు చిత్రపటాన్ని అప్పటికప్పుడే తయారు చేసిన మహిళలు దానిని ఆయనకు అందించారు. అరటి నారతో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను చూసిన సీఎం డ్వాక్రా సంఘాల మహిళలను అభినందించారు. ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న ఉద్యాన పంటల ఉత్పత్తులు, మత్స్యకార బోట్లకు బిగించే ట్రాన్స్‌పాండర్లను సీఎం పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సునీల్ కుమార్, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## పున్నపువారిపాలెంలో


# 'పేదల సేవలో' ముఖ్యమంత్రి



*గూడూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లిన సీఎం చంద్రబాబు పద్మమ్మకు వితంతు పింఛను రూ. 4వేలు, దివ్యాంగురాలు తులశమ్మకు రూ. 15వేలు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో సమావేశమై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.*







## తెలుగుదనానికి సమున్నత రూపం

అమరావతి (చైతన్యరథం): భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మ విభూషణ్ వెంకయ్యనాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. 'భారతీయ విలువలను, తెలుగుదనాన్ని సమున్నతంగా చాటుతూ, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను... అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు విషెస్ చెప్పారు.

## కనిపించే దేవుడు వైద్యుడు

అమరావతి (చైతన్యరథం): 'ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసే వైద్యుల సేవలు ప్రశంసనీయం. కనిపించే దేవుడు వైద్యుడు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని, ప్రాణాలను కాపాడే వైద్యులను గౌరవిద్దాం' అంటూ నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సామాజిక మాధ్యమాల ద్వారా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## టీటీడీ చైర్మన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): 'భక్తి, క్రమశిక్షణ, అంకితభావంతో ఆధ్యాత్మిక సేవలో తరిస్తున్నారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు. ఆయన ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవితం గడపాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నాను.' అంటూ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నైతిక విలువలకు నిలువెత్తు రూపం వెంకయ్యనాయుడు

అమరావతి (చైతన్యరథం): నైతిక విలువలకు నిలువెత్తు రూపం, భావితరాలకు స్ఫూర్తిమంతం మీరు. చేపట్టిన పదవులకు వన్నెతెచ్చిన అచ్చమైన తెలుగుదనం మీరు. నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అంటూ మాజీ ఉప రాష్ట్రపతి, పెద్దలు వెంకయ్యనాయుడుకి సామాజిక మాధ్యమం వేదికగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు.

చైతన్యరథం




# ఎలక్ట్రిక్ వాహనాలదే భవిష్యత్

## గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఒక అడుగు ముందే ఏపీ

- హీరో మోటార్స్ సంస్థ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0కు ముఖ్యమంత్రి శంకుస్థాపన
- సత్యవేడులోని ప్లాంట్‌ను సందర్శించి సిబ్బందితో మాట్లాడిన చంద్రబాబు
- బ్రిజ్ మోహన్‌లాల్ ముంజల్ హీరోస్ ఆఫ్ టుమారో పేరిట స్కాలర్‌షిప్‌ను ఆవిష్కరించిన సీఎం



సత్యవేడు (చైతన్యరథం): భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈవీల తయారీపై హీరో మోటార్స్ సంస్థ పెద్ద ఎత్తున దృష్టి సారించాలని సూచించారు. తిరుపతి జిల్లా సత్యవేడులోని మాదన్నపాలెం వద్ద హీరో మోటార్స్ సంస్థకు చెందిన గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0కు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజాల్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 'హీరో మోటార్స్ వ్యవస్థాపక చైర్మన్ బ్రిజ్ మోహన్‌లాల్ ముంజాల్ పారిశ్రామిక వేత్తగా జాతి నిర్మాణానికి సహకరించిన గొప్ప వ్యక్తి. హీరో మోటార్స్ సంస్థ వేరే రాష్ట్రంలో ప్లాంట్ పెట్టాలనుకుంటే వారితో ప్రత్యేకంగా చర్చించి ఏపీలో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పించాం. 2018లో తిరుపతిలో శంకుస్థాపన చేసిన హీరో మోటార్స్ ప్లాంట్ ఇప్పుడు పెద్ద ఎత్తున వాహనాలను ఉత్పత్తి చేస్తోంది. ఇప్పుడు విడా పేరుతో ఎలక్ట్రిక్ టూ వీలర్లను ఉత్పత్తి చేయడం సంతోషంగా ఉంది. హీరో సంస్థకు ఉన్న అన్ని ఉత్పత్తి కేంద్రాల కంటే ఇక్కడి యూనిట్‌ను ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయాలి. ప్లాంట్ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహకరిస్తుంది. వేగంగా ప్రాజెక్టు యూనిట్‌ను పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలి. హీరో సంస్థ ప్రకటించిన మేరకు రూ.3,200 కోట్ల పెట్టుబడులతో ప్లాంట్ విస్తరణ పనులు ప్రారంభించాలని కోరుతున్నాను.' అన్నారు.

### భవిష్యత్ అంతా ఈవీలదే...

డిమాండ్‌కు తగినట్టుగా ఈవీల ఉత్పత్తికి హీరో సంస్థ సిద్దంగా కావాలి. ఇవాళ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. ఇప్పటికే 100 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఒక అడుగు ముందే ఉంది. హీరో సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో 40శాతం మంది మహిళలే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళలు కష్టపడి పనిచేస్తారు. త్వరగా నేర్చుకునే మనస్తత్వం వారికి ఉంది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రోడ్డు, రైలు, పోర్టు, ఎయిర్ కనెక్టివిటీ ఉంది. సేద్యంతో పాటు పరిశ్రమలకూ నీరు అందించేలా ఏపీలో కార్యాచరణ చేపట్టాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో రైతులనూ భాగస్వాములను చేస్తున్నాం. ఒప్పందాలతో పాటు పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలూ ప్రభుత్వం తీసుకుంటుంది. పరిశ్రమలకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలూ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. వనరుల్ని దృష్టిలో ఉంచుకునే డేటా సెంటర్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాం'. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిపై ప్రత్యేకంగా దృష్టి

"ఏపీ ఖనిజ వనరులకు నిలయం. ఇటీవలే జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ లో మైనింగ్ ప్రారంభించాం. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా మారుతుంది. ఈ నెల 3న కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. 2028 నాటికల్లా ఉత్పత్తి ప్రారంభించేలా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి అవుతుంది. గ్రీన్ ఎనర్జీ సహా పునరుద్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. తిరుపతిలో మహిళా పోలీసులకు ఎలక్ట్రిక్ టూవీలర్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన హీరో మోటార్స్ సంస్థకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పీ4 ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంపద సృష్టిస్తూనే పేదలకు ఫలాలు అందాలన్నది మా ఆలోచన. అసమానతలు లేని సమాజం కోసం అందరం కృషి చేయాలి. ఏపీలో వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో పనిచేస్తున్నాం. డ్వాక్రా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. పొదుపు చర్యల్లో ఏపీలోని డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా ఉన్నారు. అని ముఖ్యమంత్రి అన్నారు.

### హీరోస్ ఆఫ్ టుమారో స్కాలర్‌షిప్‌లు

స్వర్ణాంధ్ర ఫౌండేషన్‌తో కలిసి పీ4లో భాగస్వామ్యం వహించేందుకు హీరో మోటార్స్ కార్పొరేషన్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బ్రిజ్ మోహన్ లాల్ ముంజాల్ 'హీరోస్ ఆఫ్ టుమారో' పేరిట ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్ లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు హీరో మోటార్స్ కార్పొరేషన్ ఉత్పత్తి ప్లాంట్‌ను సందర్శించారు. ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజాల్ స్వయంగా ఈవీ వాహనాన్ని డ్రైవ్ చేస్తూ ముఖ్యమంత్రికి ప్లాంట్‌లోని వేర్వేరు విభాగాలను చూపించారు. మోటార్ సైకిళ్లు తయారు చేస్తున్న ఉద్యోగులు, మహిళా సిబ్బందితో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఉత్పత్తి చేస్తున్న వాహనాల ప్రత్యేకతలను పవన్ ముంజాల్ వివరించారు. హీరో సంస్థ రూపొందించిన స్కూటీ కమ్ ఆటో వాహనాన్ని సీఎం ఆసక్తిగా పరిశీలించారు.





## ఉద్యోగార్థులుగా కాదు...

# ఉద్యోగాల సృష్టికర్తలుగా యువత ఎదగాలి

- సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు
- ప్రధాని మోదీ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర-2047 దిశగా చంద్రబాబు అడుగులు
- ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపీ
- రాష్ట్రపతి ముర్ము జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తి
- అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి కాన్వకేషన్‌లో మంత్రి లోకేష్




అనంతపురం (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశ జాతీయ విద్యా విధానం (NEP), డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్–2047 దార్శనికత ద్వారా విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ (Knowledge based economy) నిర్మిస్తున్నారు. ఈ స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'స్వర్ణాంధ్ర- 2047' దిశగా అడుగులు వేస్తున్నారు. తద్వారా విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించగల, భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'ఈరోజు యువ పట్టభద్రులతో నిండిన ఈ సభను చూస్తున్నప్పుడు... నాకు కేవలం పట్టాలు స్వీకరిస్తున్న విద్యార్థులు మాత్రమే కనిపించట్లేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్న ఒక తరం కనిపిస్తోంది. ప్రతి తరానికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భవిష్యత్తును నిర్మించే అవకాశం ఈ తరానికి లభించింది. ఇది మీ సమయం, ఇది మీకు లభించిన గొప్ప అవకాశం. మీ నేపథ్యం మీ భవిష్యత్తును నిర్ణయించేలా ఎప్పుడూ అనుమతించకండి. మీ కలలు, మీ కఠోర శ్రమ, మీ వ్యక్తిత్వం... ఇవే మీరు ఎవరన్న దానిని నిర్వచించేలా చూసుకోండి.' అన్నారు.

### ముర్ము జీవితం స్ఫూర్తిదాయకం

ఈరోజు గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఇక్కడ కూర్చునే భాగ్యం మనకు దక్కింది. ఆమె జీవితం కేవలం తరగతి గదిలో నేర్వలేని ఒక పాఠం. ఆమె ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించారు. చాలా మందిలాగే కుంగదీసే వ్యక్తిగత విషాదాలను ఎదుర్కొన్నారు. అయినా ఎన్నడూ విశ్వాసం కోల్పోలేదు... సేవ చేయడం ఆపలేదు... ముందుకు సాగడం ఆపలేదు... ఒక ఉపాధ్యాయురాలిగా, ఒక శాసనసభ్యురాలిగా, ఒక గవర్నర్‌గా... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి యువ విద్యార్థికి ఒక సత్యాన్ని చెప్తుంది... మీ ప్రారంభం మీ గమ్యాన్ని నిర్ణయించదు. మీ ధైర్యమే నిర్ణయిస్తుంది. భారత రాష్ట్రపతి ఒక చిన్న గిరిజన గ్రామం నుంచి రాష్ట్రపతి భవన్‌కు ఎదగగలిగితే... మీ విద్య మీకు ఏమి సాధించడంలో సహాయపడుతుందో ఊహించండి. మేడమ్ జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.

### తొలి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది





ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి హాజరవ్వడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే... కానీ మొదటి స్నాతకోత్సవం ఎప్పటికీ చారిత్రాత్మకమైనది. ప్రతి సంవత్సరం డిగ్రీలు ప్రదానం చేస్తారు. కానీ చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే సంవత్సరాల్లో ఈ విశ్వవిద్యాలయం నుంచి వేలాది మంది విద్యార్థులు పట్టభద్రులవుతారు. కానీ కేవలం ఒకే ఒక్క బ్యాచ్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండిపోతుంది... అదే మొదటి బ్యాచ్. ఆ గౌరవం... ఆ వారసత్వం... మీకే చెందుతుంది. ప్రతి పట్టభద్రుడికి, ప్రతి స్వర్ణ పతక విజేతకు నా హృదయపూర్వక అభినందనలు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ కేవలం ఒక విద్యా ప్రాంగణం మాత్రమే కాదు, అదొక హామీ. నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి యువ మేధస్సుకు కలలు కనే, నేర్చుకునే, విజయం సాధించే అవకాశం దక్కాలన్న హామీ అది. నేడు... ఇక్కడ కూర్చున్న ప్రతి పట్టభద్రుడి రూపంలో ఆ హామీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తోంది.

### మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపీ

ప్రపంచం మునుపెన్నడూ లేనంత వేగంగా మారుతోంది. కొత్త టెక్నాలజీ రూపాంతరం చెందుతూనే ఉంటుంది. కానీ పోటీతత్వ ప్రయోజనం కేవలం సాంకేతికత మాత్రమే కాదు. అది ఎల్లప్పుడూ జిజ్ఞాస, సృజనాత్మకత, ధైర్యం, నిరంతరం నేర్చుకోవాలనే తపనతో కూడుకుని ఉంటుంది. నిరంతరం నేర్చుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా మారుతూ, మార్పునకు నాయకత్వం వహించే ధైర్యవంతులదే భవిష్యత్తు. ఎందుకంటే భవిష్యత్తు టెక్నాలజీని ప్రతిఘటించేవారిది కాదు, దానిని నేర్చుకుని, పరిస్థితులకు అనుగుణంగా మారి నూతన ఆవిష్కరణలు చేసేవారిదే. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి చైతన్యవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా మారుతోంది. యువ భారతీయులకు ఇది ఎంతో ఉత్సాహభరితమైన సమయం ఇది. సాంకేతికత, తయారీ, పరిశోధన, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ వంటి రంగాల్లో కొత్త అవకాశాలు ఆవిర్భవిస్తున్నాయి.

### అవకాశాలు సృష్టించే వారు కావాలి

నేటి ప్రపంచానికి అవకాశాల కోసం ఎదురుచూసే వారు అవసరం లేదు. అవకాశాలను సృష్టించే వారు కావాలి. కేవలం ఉద్యోగార్థులుగా ఉండాలని ఆశించవద్దు. ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను నిర్మించండి. ఆవిష్కరణలను నిర్మించండి. పరిష్కారాలను రూపొందించండి. ఇతరుల్లో ఆశను నింపండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన మార్గాన్ని ఎంచుకునే ధైర్యం ఉన్నవారికే విజయం లభిస్తుంది. తక్కువ మంది ప్రయాణించే మార్గమే తరచుగా అద్భుతమైన విజయానికి దారితీస్తుంది. కొత్త విషయాలను అన్వేషించే ఆసక్తి పెంపొందించుకోండి. విఫలమైనా తట్టుకునే ధైర్యం, మళ్లీ పుంజుకునేంత దృఢ సంకల్పం కలిగి ఉండండి. గుర్తుంచుకోండి... పట్టభద్రుల వేడుక (convocation)తో విద్య ముగిసిపోదు. అది జీవితకాల అభ్యాసానికి నాంది పలుకుతుంది.

### యూనివర్సిటీ గర్వపడే స్థాయికి ఎదగండి

'ఈ రోజు మీరు ఈ ప్రాంగణం నుంచి వెళు_తున్నప్పుడు మీ విజ్ఞానాన్ని (knowledge) ఆత్మవిశ్వాసంతో, మీ విలువలను వినయంతో, మీ కలలను ధైర్యంతో ముందుకు తీసుకెళ్లండి. జీవితంలో ఎక్కువ మంది ప్రయాణించని మార్గాన్ని ఎంచుకోవడానికి ఎప్పుడూ భయపడకండి. ఎందుకంటే గొప్ప విజయాలు సమూహాలను అనుసరించడం వల్ల రావు. దానికి నాయకత్వం వహించే ధైర్యంతోనే వస్తాయి. మీ కుటుంబం గర్వపడేలా చేసే వృత్తిని ఎంచుకోండి. మీ విశ్వవిద్యాలయానికి గర్వకారణమయ్యే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోండి. భారతదేశం గర్వపడేలా ఒక గొప్ప వారసత్వాన్ని సృష్టించండి. ఎందుకంటే పట్టభద్రులయ్యే మొదటి బ్యాచ్ కేవలం డిగ్రీలను మాత్రమే పొందదు. అది మీ తర్వాత వచ్చే ప్రతి తరానికీ స్ఫూర్తినిస్తుంది. మీ అందరికీ అభినందనలు. కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టండి... కేవలం జీవనోపాధి కోసం మాత్రమే కాదు... అవకాశాలను సృష్టించడానికి... సమస్యలను పరిష్కరించడానికి... ఈ ప్రపంచాన్ని మీరు చూసిన దానికంటే మెరుగైనదిగా తీర్చిదిద్దడానికి కార్యోన్ముఖులు కావాలి' అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు హాజరయ్యారు.



చైతన్యరథం

# ఉమ్మడి చిత్తూరు జిల్లా అంటే

# మా కుటుంబానికి ప్రత్యేక ప్రేమ



- నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు జిల్లా అభివృద్ధికి కృషి చేశారు
- నుంచి కూటమి ప్రభుత్వ విజయాలపై ఈ నెల 15 డోర్ టు డోర్ కార్యక్రమం
- గొడ్డలిపార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్‌దే
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు అవసరం
- శ్రీకాళహస్తి టీడీపీ కార్యకర్తల సమావేశంలో నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్



శ్రీకాళహస్తి (చైతన్యరథం): 'ఈ రోజు మేం పదవుల్లో కూర్చోవడానికి టీడీపీ కేడర్ చెమట, త్యాగమే కారణం. వారి త్యాగాలను ఎన్నడూ మరువం' అని టీడీసీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం రేణిగుంట సమీపంలోని కొత్తపాలెంలో జరిగింది. లోకేష్ మాట్లాడుతూ... 'ఉమ్మడి చిత్తూరు జిల్లా అంటే మా కుటుంబానికి ప్రత్యేకమైన ప్రేమ. స్టూడెంట్ లీడర్‌గా ప్రయాణం ప్రారంభించిన చంద్రబాబును ఎమ్మెల్యేగా, మంత్రిగా, నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన నేల చిత్తూరు జిల్లా. దివంగత ఎన్టీఆర్‌కు కూడా చిత్తూరుపై ప్రేమ ఉంది. మహిళలకు ఉన్నత విద్య అందించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ ఏర్పాటుచేసిన నాయకుడు ఆయన. వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం ప్రారంభించిన వ్యక్తి. చంద్రబాబు 2003లో ప్రాణదాన ట్రస్టు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చిన ఘనత చంద్రబాబుది. ఒకపక్క ఎన్టీఆర్, ఇంకోవైపు చంద్రబాబు ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేశారు.

### కుంభకోణాల్లో మునిగిన చరిత్ర గొడ్డలి పార్టీది

ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలు మంచి చేస్తే ప్రేమిస్తారు, మోసం చేస్తే జీరో చేస్తారు. మొన్న జరిగిన ఎన్నికల్లో గొడ్డలిపార్టీని ఎలా శిక్షించారో చూశాం. ఉమ్మడి చిత్తూరులో మన పార్టీ నాయకులు, గొడ్డలి పార్టీ నాయకులను బేరీజు వేయండి. దోపిడీ, దౌర్జన్యాలు, లిక్కర్, ఎర్రచందనం స్మగ్లింగ్, టీడీఆర్ కుంభకోణాల్లో మునిగిన చరిత్ర వైసీపీ నేతలది. మన పార్టీలో గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఎన్.శివప్రసాద్ లాంటి నిష్కళంక నాయకులు వున్నారు. ఇప్పుడు యువరక్తం కూడా ముందుకు నడుస్తోంది. తెలుగుదేశం పార్టీకి కంచుకోట శ్రీకాళహస్తి నియోజకవర్గం. గోపాల్ అన్నకు, బాబుకి ఉన్న బంధం... మీ లోకేష్‌కు-సుధీర్‌కు ఉంది. ఆయన ఓవర్ స్పీడ్ వల్ల కొన్నిసార్లు యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయి. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న బడాచోర్ ఎలా వేధించారో, దానివల్ల ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో చూశాం. సుధీర్ నేను చేయలేని పని చేశారు. అనంత్ అంబానీ ద్వారా సుమారు రూ.50కోట్లు విరాళాలు తీసుకొచ్చారు. నియోజకవర్గంలో బాగా చదువుకున్న పిల్లల కుటుంబాలకు 3సెంట్ల భూమి ఇచ్చారు.

### పనిచేసిన కేడర్‌కు న్యాయం చేసే బాధ్యత నాది

మనమంతా కలసికట్టుగా ముందుకు నడవాలి. 2025 మహానాడులో ఆరు శాసనాలను ప్రకటించాం. అందులో ముఖ్యమైనది కార్యకర్తే అధినేత. పుంగనూరులో అంజిరెడ్డి తాత, పల్నాడులో మంజుల, విజయవాడలో చెన్నుపాటి గాంధీ, పార్టీకోసం ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య మనకు ఆదర్శం. పక్క రాష్ట్రంలో ఒక్క ఎన్నికల్లో ఓడిపోతే ఎలా అయ్యారో చూశాం. 45ఏళ్ల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నిలబడింది తెలుగుదేశమే. నేను తీసుకునే నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 8మందికి రాష్ట్ర స్థాయి, 53 మందికి నియోజకవర్గస్థాయి పదవులు ఇచ్చాం. ప్రతి పదవిని చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఒక్క పొరపాటు జరిగినా మమ్మల్ని తిట్టిపోస్తున్నారు. అందుకే ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా ముందుకెళుతున్నాం. ప్రతిపక్షంలో ఉన్నపుడు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత నాది.

### కార్యకర్తలకు అండగా నిలుస్తాం

పాడి రైతులను ఆదుకోవడానికి చంద్రబాబు ఆనాడు పీలేరులో ఒక్క మిల్క్ చిల్లింగ్ సెంటర్ పెట్టారు. నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి కష్టం వల్ల హెరిటేజ్ ఉన్నత స్థాయికి చేరింది. మూడు దశాబ్దాల తర్వాత 7లక్షల లీటర్ల పాలసేకరణ స్థాయికి వచ్చింది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించాలనుకోవడం చాలా తప్పు. నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యతను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి అప్పగిస్తున్నాను. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆయన నియోజకవర్గంలో 25మందితో చిన్నతరహా పరిశ్రమలు పెట్టించారు. దానిని ఇక్కడ కూడా అమలు చేయండి, అండగా నిలుస్తాం. క్లస్టర్ ఇన్‌చార్జిల ట్రైనింగ్ లో భాగంగా యోగా నేర్పించాం, యూనిట్ సభ్యులకు ట్రైనింగ్ తాజాగా ప్రారంభించాం. సుమారు 1300 మంది యూనిట్ ఇన్ చార్జిలకు పరీక్షలు చేస్తే 75శాతం మందికి సుగర్, బీపీ, కొలెస్ట్రాల్ ఉన్నాయి. చాలామందికి ఆరోగ్య సమస్య ఉందని కూడా తెలియదు. క్లస్టర్, యూనిట్, గ్రామస్థాయి వరకు నాయకులకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు అంద జేయాలని అధినేత చంద్రబాబు నిర్ణయించారు.

### కలసికట్టుగా పార్టీని బలోపేతం చేద్దాం

తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం. కోటిమందికి పైగా ఉన్న అతిపెద్ద వ్యవస్థలో చిన్నచిన్న సమస్యలు ఉంటాయి. వాటిని అంతర్గతంగా పరిష్కరించుకోవాలి. బయటకు వెళ్తే జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని

(తరువాయి 7లో..)



చైతన్యరథం



# శెభాష్... లోకేష్

### యువతలో స్ఫూర్తి నింపేలా ప్రసంగించారంటూ అభినందించిన రాష్ట్రపతి

### విద్యా శాఖలో సంస్కరణలు కొనసాగించాలని సూచన

*అనంతపురం (చైతన్యరథం): విద్యా శాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ ఎన్నో సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తున్న నారా లోకేష్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి హాజరై తిరిగి వెళుతున్నప్పుడు రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వరకు మంత్రి లోకేష్ వెళ్లారు. తన దగ్గరకు మంత్రిని పిలిచిన రాష్ట్రపతి.. ఏపీలో విద్యా సంస్కరణలు, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు చాలా బాగున్నాయని అభినందించారు. వీటిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు కేంద్రంగా సాగుతున్న విద్యా వ్యవస్థ మార్పులు వారికి బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తాయన్నారు. స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం స్ఫూర్తివంతంగా సాగిందని రాష్ట్రపతి అభినందించారు. సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్‌కు మంచి సందేశం ఇచ్చారని ప్రశంసించారు.*



## ఉమ్మడి చిత్తూరు జిల్లా అంటే

# మా కుటుంబానికి ప్రత్యేక ప్రేమ





(6వ పేజీ తరువాయి..)

ఏకతాటిపై నిలవాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేద్దాం.

**కూటమి విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

కూటమి ప్రభుత్వ విజయాలపై ఈ నెల 15వ తేదీ నుంచి డోర్ టు డోర్ ప్రచారం ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఇస్తున్న సంక్షేమం డోర్ టు డోర్ క్యాడర్ ప్రచారం చేయాలి. 16, 17, 18 తేదీల్లో మెగా పీటీఎం నిర్వహించే సమయంలోనే 'తల్లికి వందనం' రెండో విడత డబ్బులను తల్లుల ఖాతాలో జమ చేస్తాం.

సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు ప్రవాహంలా వస్తున్నాయి. యువగళంలో మెగా డిఎస్సీ హామీ ఇచ్చా. ప్రజలఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక 150రోజుల్లో 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. 6వేల కానిస్టేబుల్ పోస్టులు కూడా ఇచ్చాం. ఈ ఏడాది 10వేల పోస్టులతో మెగా జాబ్ క్యాలండర్ ప్రకటించాం. ఆగిపోయిన అమరావతి, పోలవరం పనులను పరుగెత్తిస్తున్నాం. మనం సాధించిన ఈ విజయాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**ప్రజలతో అనుబంధం పెంచుకోండి**

పార్టీ కేడర్ ఓపికగా ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకం కావాలి. 1985 తర్వాత గెలవని మంగళగిరిలో పోటీచేసి నేను తొలిసారి ఓడిపోయా, అదే నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిచా. నాకు, ప్రజలకు మధ్య ఏర్పడిన అనుబంధమే ఈ ఘన విజయానికి ప్రధాన కారణం. ఇలాంటి అనుబంధాన్ని ప్రతి కార్యకర్త ప్రజలతో కొనసాగించాలి. కష్టపడి పనిచేసిన వాళ్లను గుర్తించేందుకు మై టిడిపి యాప్ తెచ్చాం. ప్రతి కార్యకర్త ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని వారుచేసిన ప్రతి కార్యక్రమాన్ని పార్టీకి తెలియజేయండి.

**గొడ్డలిపార్టీ విధ్వంసాన్నీ ప్రజలకు తెలియజేయండి**

మన రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఉంది, వారికి కూడా అనుబంధ విభాగాలు ఉన్నాయి. వాళ్లకు గంజాయి, బ్లేడ్, సైకో బ్యాచ్‌లు ఉన్నాయి. వారి నేర చరిత్రను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లండి. లా అండ్ ఆర్డర్ గురించి జగన్ మాట్లాడుతున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేస్తే ఇప్పటివరకు సస్పెండ్ చేయలేదు. గొడ్డలి పార్టీ హత్యాకాండను ప్రజలకు వివరించాలి. జగన్ మాటతప్పం, మడమ తిప్పం అంటారు. వాళ్లు అబద్దాలు చెప్పినట్లు, మనం నిజాలు కూడా చెప్పలేకపోతున్నాం. మొన్నటివరకు మూడు రాజధానులు అన్న జగన్ ఇప్పుడు మావిగన్ అంటున్నాడు, రేపు బెంతాహై అంటాడు. వాటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది. గొడ్డలి పార్టీ అరాచకం, వేధింపులు, అహంకారం వంటి అవలక్షణాలు మనవాళ్లకు అంటకూడదు. ప్రజలు మనం పొరపాటు చేయకూడదని కోరుకుంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పనిచేయాలి. అహంకారం, అవినీతికి తావీయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలి.

**రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు అవసరం**

రాష్ట్రం స్థిరంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ఒకే ప్రభుత్వం సుదీర్ఘంగా ఉండటం వల్ల గుజరాత్, ఒరిస్సా అభివృద్ధి చెందాయి. ఆ రాష్ట్రాలకు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఈరోజు ప్రతి వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయలు ఏపీకి వస్తున్నాయి. మిగతా 75 రాకపోవడానికి వైసీపీ విధ్వంస పాలనే కారణం. గొడ్డలిపార్టీ వస్తే మా పరిస్థితి ఏమిటని ఈరోజు పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లినా ముందు కేడర్‌ను కలిశాకే చంద్రబాబు, నేను అధికారిక కార్యక్రమాలకు వెళుతున్నాం. కలసికట్టుగా జై తెలుగుదేశం, జై చంద్రబాబు అన్నదే మన నినాదం కావాలి. రెడ్‌బుక్ దాని పని అది చేస్తుంది. కేడర్‌కు ఎటువంటి డౌట్లు అవసరం లేదని లోకేష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు ఇన్ చార్జి పనబాక లక్ష్మి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణినాయుడు, 'శాప్' చైర్మన్ అనిమిని రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం



# రాష్ట్రపతికి ధర్మవరం చేనేత చీర కానుక

అనంతపురం (చైతన్యరథం): ఏ దేశం వెళ్లినా, ఏ సందర్భం అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ప్రత్యేకమైన చేనేత గొప్పతనం తెలియజేయడంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముందుంటారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేత శాలువాతో అతిథులను సత్కరించడం, చేనేతను ప్రమోట్ చేయడం మంత్రి లోకేష్ ఒక అలవాటుగా చేసుకున్నారు. అనంతపురం ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ధర్మవరం చేనేత చీర లోకేష్ స్వాగతం పలికారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

- ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి
- విద్యార్థులు, ఉపాధ్యాయుల సంకల్పంతోనే 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' సాకారం
- పదో తరగతి టాపర్లకు ఇంటి స్థలం మంజూరుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే హామీ
- విద్యార్థులకు ఇంటి పట్టాలు అందజేసిన మంత్రి లోకేష్



రేణిగుంట (చైతన్యరథం): విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ రెండు సెంట్ల మేర ఇంటి పట్టాలు అందజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం మంజూరుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్.. రేణిగుంట సమీపంలోని కొత్తపాలెం వేదిక వద్ద పదో తరగతి టాపర్లు అయిన పి.జస్మిత, జి.సాయిపూజిత, పి.మోహిత్‌చరణ్ సాయిలకు ఒక్కొక్కరికీ శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్‌లో రెండేసి సెంట్ల చొప్పున ఇంటి పట్టాలు అందించారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గం కుంటిపూడికి చెందిన జస్మిత పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600కి 598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సెకండ్, జిల్లాలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. శ్రీకాళహస్తి బాబు అగ్రహారం మున్సిపల్ హైస్కూల్లో విద్యనభ్యసించిన సాయి పూజిత 594, తొండమనాడు జడ్పీ హైస్కూల్లో చదివిన మోహిత్ చరణ్ సాయి 591 మార్కులు సాధించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. 'విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశానికి విపరీతమైన పోటీ నెలకొంది. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలనేదే మా లక్ష్యం. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంకల్పంతోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధించగలుగుతాం. విద్యార్థులకు విలువతో కూడిన విద్యను అందిస్తాం' అని మంత్రి చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి సన్మానించారు.











చైతన్యరథం

# కుప్పంలో మూడు రోజులు ముఖ్యమంత్రి పర్యటన

- అభివృద్ధి సహా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొననున్న చంద్రబాబు
- రూ.3,847 కోట్ల విలువైన పెట్టుబడులకు శంకుస్థాపనలు
- సీఎం సమక్షంలో రూ.1,026 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు
- MSME పార్క్, 'కడా' గెస్ట్‌హౌస్ ప్రారంభం, కుప్పం బస్టాండ్, డిపో నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న సీఎం
- దాదాపు ఏడాదిన్నర తర్వాత కుప్పం టీడీపీ కార్యాలయాన్ని సందర్శించనున్న బాబు


కుప్పం (చైతన్యరథం): ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఒప్పందాలు, పార్టీ కార్యక్రమాలు, క్షేత్ర స్థాయి పర్యటనలు. ఇదీ మూడు రోజుల పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు షెడ్యూల్. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు సీఎం కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు... పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. అధికారిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ చంద్రబాబు పర్యటన సాగనుంది. ఈ పర్యటనలో భాగంగా తొలి రోజు గుడిపల్లె మండలం పొగురుపల్లెలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మొత్తంగా రూ.3,847 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టే 12 పరిశ్రమలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 23వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. దీంతో పాటు మరో రూ.1,026 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి కుప్పంలో పరిశ్రమలు ఏర్పాటుచేసే వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమక్షంలో అధికారులు ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. వీటితో పాటు పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టనున్నారు. అబీస్ ప్రోటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటుచేసిన చికెన్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించి 200 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందిస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రూఫ్‌టాప్ సోలార్ నిమిత్తం ఏర్పాటుచేసిన సోలార్ పవర్ ప్లాంట్లను ప్రారంభిస్తారు. పీఎంఏవై పథకం కింద నిర్మించిన 5,179 ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తారు. కుప్పంలో మరిన్ని పరిశ్రమలను ఏర్పాటు చేసే నిమిత్తం పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమవుతారు. పొగురుపల్లెలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం స్థానికులనుద్దేశించి పాల్గొంటారు.

### క్షేత్ర స్థాయి పర్యటనలు, వివిధ ప్రాంతాల సందర్శన

ఇక రెండో రోజున శెట్టిపల్లి, గుట్రాలపల్లి, కంగుంది గ్రామాలతో పాటు కుప్పం మున్సిపాల్టీలో సీఎం చంద్రబాబు పర్యటిస్తారు. 44.58 ఎకరాల్లో 167 ఇండస్ట్రియల్ ప్లాట్లతో ఏర్పాటుచేసిన MSME పార్క్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 'కడా' గెస్ట్ హౌస్‌ను ప్రారంభించడంతో పాటు కుప్పం బస్టాండ్, డిపో నిర్మాణాలకు శంకుస్థాపనలు చేపట్టనున్నారు. శెట్టిపల్లిలో నెట్ జీరో విధానాన్ని అనుసరిస్తున్న ఇళ్లను పరిశీలిస్తారు. కుప్పం ఏరియా ఆస్పత్రిని సందర్శించి.. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటి.. ఏరియా ఆస్పత్రిలో సీటీ స్కానింగ్, డయాలసిస్ సెంటర్లను ప్రారంభిస్తారు. కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. దాదాపు ఏడాదిన్నర క్రితం కుప్పం కార్యాలయాన్ని సందర్శించిన సీఎం.. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. జన నాయకుడు పేరుతో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. కంగుంది గ్రామంలో నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలను అందిస్తారు. కుప్పం మాస్టర్ ప్లాన్, స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ రూపకల్పనపై అధికారులతోను, ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులతోను చర్చిస్తారు. కుప్పం స్థానిక నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. రెండో రోజున కుప్పం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

### కుప్పం టీడీపీ సంస్థాగత వ్యవహారాలపై సమీక్ష

కుప్పంలో మూడో రోజు పర్యటనలో పార్టీ కార్యక్రమాలతో పాటు.. శాంతిపురం, గుడిపల్లె మండలంలో వివిధ క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టనున్నారు. కుప్పంలోని ముఖ్య నేతలు మొదలుకుని బూత్ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. కుప్పం నియోజకవర్గంలోని పార్టీ సంస్థాగత వ్యవహా రాలపై స్థానిక నేతల నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు... SIR వంటి అంశాలపై నేతలకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. పీ4లో భాగంగా పలు బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశమవుతారు. పీ4 కార్యక్రమం అమలుపై చర్చిస్తారు. పర్యావరణానికి హాని కలిగించకుండా ఏర్పాటు చేసిన పౌల్ట్రీ షెడ్లను సీఎం సందర్శిస్తారు. ఆదర్శ రైతులను పలకరిస్తారు.. వారితో ముఖాముఖిలో పాల్గొంటారు. ద్రవిడ యూనివర్సిటీ మీటింగ్ హాల్లో చిత్తూరు జిల్లా అధికారులు, కుప్పం నియోజకవర్గంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. దీంతో కుప్పంలో మూడు రోజుల పర్యటన ముగుస్తుంది.



## శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్







*శ్రీకాళహస్తి (చైతన్యరథం): ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, ఈవో వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం జ్ఞాన ప్రసూనాంబికా సమేత వాయులింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. పండితులు మంత్రి నారా లోకేష్‌కు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సాయి ప్రసాద్, పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.*

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి నివాసంలో ఆత్మీయ విందు భేటీ





### హాజరైన మంత్రి నారా లోకేష్, టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి (చైతన్యరథం): శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నివాసంలో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ భేటీకి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. మంత్రి లోకేష్ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. ఈ భేటీలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతంపై నేతలు చర్చించారు.

### పెద్దలంటే అదే భక్తి, అదే గౌరవం

అంతకు ముందు బొజ్జల సుధీర్ రెడ్డి నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నాయకులు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సుధీర్ రెడ్డి మాతృమూర్తి బృందమ్మ కాళ్లకు నమస్కారం చేసి ఆశీర్వాదం పొందారు. పెద్దల పట్ల తన గౌరవాన్ని మరోసారి చాటుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, మురళీమోహన్, 'శాప్' చైర్మన్ అనిమిని రవినాయుడు, టీడీపీ కో-ఆర్డినేటర్, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్-బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, టీడీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో లోకేష్‌కు ఘన స్వాగతం



తిరుపతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తిరుపతి చేరుకున్నారు. ఆయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయంలో బీజేపీ సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ, బీజేపీ జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీలను నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనని కలవడానికి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన లోకేష్ వారి నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

























# వర్షాన్ని లెక్కచేయకుండా పింఛన్లు పంచిన హోంమంత్రి



పాయకరావుపేట (చైతన్య రథం): పాయకరావుపేట నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన హోంమంత్రి వంగలపూడి అనిత, పాయకరావుపేట పట్టణంలోని పాత పెదిరెడ్డి వారి వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. వర్షంలో సైతం ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం విశేషం. పర్యటనలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన మంత్రి అనిత, పరిసరాలను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యటన మధ్యలో మామిడిపళ్లు అమ్ముకునే పైడమ్మను ఆప్యాయంగా పలకరించి మంచి చెడ్డలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పైడమ్మవద్ద మామిడిపళ్ళు కొనుగోలు చేశారు. పాయకరావుపేట రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి, టిఫిన్ షాప్‌వద్ద గారెలు తిన్న బేరం కల్పించారు. అనంతరం పాయకరావుపేట పీహెచ్‌సీలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు. కార్యక్రమంలో అధికార్లు, కూటమి పార్టీల శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన మంత్రి మండిపల్లి



రాయచోటి (చైతన్య రథం): రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి టౌన్‌లో నిర్వహించిన "పేదలకు సేవలో" కార్యక్రమంలో భాగంగా రవాణా, యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హతగల కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చెత్త సేకరణ ఆటోల ప్రారంభం

10 చెత్త సేకరణ ఆటోలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మంత్రి మండిపల్లి పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచే లక్ష్యంతో 10 చెత్త సేకరణ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పరిసరాల పరిశుభ్రత ఎంతో కీలకమని, పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆధునిక పారిశుధ్య సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్

### ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమం

### పింఛన్ల పంపిణీలో మంత్రి జనార్ధన్ రెడ్డి



బనగానపల్లి (చైతన్య రథం): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో గత రెండేళ్లలో రూ.68,598 కోట్లు పింఛన్లరూపంలో లబ్ధిదారులకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం బనగానపల్లి పట్టణం భానుముక్కల ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా -సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో పాల్గొని.. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని.. ఇంటివద్దే అవ్వాతాతలకు పింఛన్లు అందచేశారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా స్థానికంగా ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పనితీరువంటి అంశాలపై నేరుగా ప్రజాభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ప్రజాకాంక్ష మేరకు సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశామని, ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.3 వేలనుంచి 4 వేలకు పింఛను పెంచిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ప్రతి నెల 1న క్రమం తప్పకుండా లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తోందన్న ప్రభుత్వం కూటమి అన్నారు. జూలైలో దాదాపుగా 62.19లక్షలమందికి పైగా లబ్ధిదారులకు రూ.2,711 కోట్లు పింఛన్లు అందిస్తున్నామని, అవ్వాతాతల సౌకర్యార్థం ఒకేసారి 3 నెలల పింఛన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని గుర్తు చేశారు.

స్పౌజ్ పింఛన్లు సైతం కేవలం ఒక నెల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వంలో అందిస్తున్నామని, జూలై నుంచి కొత్తగా 7,792 మందికి స్పౌజ్ పింఛన్లు అందజేస్తున్నామని వివరించా రు. కార్యక్రమంలో అధికార్లు, కూటమి పార్టీల శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్ల పంపిణీకి ఏటా రూ.33 కోట్లు ఖర్చు చేస్తున్నాం

### అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి



అద్దంకి (చైతన్య రథం): రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని కొమ్మినేని వారిపాలెంలో బుధవారం సామాజిక పింఛన్లపంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా 65 లక్షలమందికి సామాజిక భద్రతపింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.33 వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. దేశంలోనే ఇంత భారీస్థాయిలో సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని పేర్కొన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందేలాచర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. మరోవైపు స్పౌజ్‌పింఛన్ల మంజూరును కూడా ప్రభుత్వం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందనిచెప్పారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గర్భిణీలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎలక్ట్రిక్ స్టవ్‌లను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రతి పథకం పారదర్శకంగా,అర్హులైన ప్రతిఒక్కరికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

# పొగాకు రైతును నష్టపోనివ్వం

- కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంది
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- వేలం ప్రక్రియ, పొగాకు బేళ్ల పరిశీలన
- రైతులు, వ్యాపారులతో మాట్లాడిన మంత్రి

ప్రకాశం/టంగుటూరు (చైతన్య రథం): పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా టంగుటూరులో పొగాకు వేలం కేంద్రం (24)ను పరిశీలించారు. ఈ సందర్భంగా వేలం ప్రక్రియను, పొగాకు బేళ్లను మంత్రి పరిశీలించి రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. కిలో పొగాకు ధర రూ.200కు తగ్గకుండా కొనాలని కొనుగోలుదారులకు మంత్రి సూచించారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ ... పొగాకు రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్ర బాబు ఇప్పటికే పొగాకు బోర్డు, రైతులు వ్యాపారులు, మంత్రులు వ్యవసాయ అధికారు లతో సమీక్ష నిర్వహించారన్నారు. కిలో పొగాకు ధర రూ.200తగ్గకుండా కొనేలా,ఎక్కడా నోబిడ్ లేకుండా చూడాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల అమలుకు పొగాకు బోర్డు చర్యలు చేపట్టాలన్నారు. బోర్డు సెలక్షన్ గ్రేడ్ తీసుకోవాలని, వ్యాపారులపై మంత్రులు, మ్మెల్యేలు ఒత్తిడి తెచ్చి రైతు లకు మేలు జరిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు. "వ్యాపారు లంతా అన్ని ప్లాట్ఫా మ్స్‌లో వేలంలో పాల్గొని రైతులకి సహకరించాలి. ఈవేలం కేంద్రంలో గమనించిన అంశాలు,రైతుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా. రైతులనుంచి చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ సీజన్లో ఏ ఒక్క పొగాకు రైతును నష్టపోనివ్వం. వారికి అన్ని విధాలా అండగా ఉంటాం" అని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు
- రూ.36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి
- అటవీ సంపద, సాంప్రదాయాల కలబోతగా నిర్మాణం
- వినోదం, ఆరోగ్యం ఒకేచోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- నగర వనాలను వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం






అమరావతి (చైతన్య రథం): 'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితోపాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధిచేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్‌లా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతోపాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ.36 కోట్ల భారీ వ్యయంతో ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం.

### పచ్చదనాన్ని కాపాడుకుందాం

'కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు.

### స్వయంగా పరిశీలించాను... నిజంగా అద్భుతం: మంత్రి ఆనం

దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతతోపాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, బి.వి.జయనాగేశ్వర రెడ్డి, పార్థసారథి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్ నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు

- 331మంది హజ్ యాత్రికులకు రూ.3.31కోట్లు విడుదల
- ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎండీ షరీఫ్



మంగళగిరి (చైతన్య రథం): 2026 మక్కా హజ్ యాత్రకు వెళ్లిన హజ్ యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అదనపు విమాన ఛార్జీల భార పరిహారంకింద రూ.లక్ష సబ్సిడీని విడుదల చేయడంపట్ల ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎండీ షరీఫ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. "2026 సంవత్సరానికి గాను రాష్ట్రం నుండి మొత్తం 1,987 మంది మక్కా హజ్ యాత్రకు వెళ్లారు. అందులో 330 మంది విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి, సుమారు 500 మంది బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం నుండి, మిగిలిన వారు హైదరాబాద్ అంతర్జాతీ య విమానాశ్రయం నుండి ప్రయాణ మయ్యారు. బెంగళూరు, హైదరాబాద్ విమానాశ్రయాలతో పోలిస్తే, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వెళ్లిన హాజీలపై రూ.80,000 అదనపు విమాన చార్జీల భారంపడింది. దీనిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో స్పందించి, ఆ అదనపు భారానికి పరిహారంగా ఏకంగా రూ. లక్ష రూపాయలు చెల్లించాలని ఉదాత్తమైన నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది విజయవాడ నుండి వెళ్లిన వారికి ఈ అదనపు భారాన్ని ప్రభుత్వం చెల్లించింది. అదేవిధంగా, ఈ ఏడాది విజయవాడ నుండి వెళ్లిన 331మందికి కూడా తలా లక్ష రూపాయల చొప్పున, మొత్తం రూ.3 కోట్ల 31 లక్షల పరిహారాన్ని సబ్సిడీ రూపంలో ఈరోజు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు ప్రభుత్వం నేరుగా జమ చేసింది. ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటుందనడానికి ఇదే సజీవ నిదర్శనం" అన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమంపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ఇచ్చిన హామీ మేరకు హజ్ యాత్రికులకు లక్ష రూపాయల అదనపు భార పరిహారాన్ని సత్వరమే విడుదల చేసిన సీఎంకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హజ్ యాత్రికుల సబ్సిడీ చెల్లింపు ప్రక్రియలో కేవలం 15 రోజులు ఆలస్యమైన తరుణాన్ని ఆసరాగా చేసుకుని, సాక్షి పత్రిక, బ్లూ సోషల్ మీడియా దీనిని భూతద్దంలో చూపిస్తూ అసత్య ప్రచారాలకు ఒడిగట్టడం సిగ్గుమాలిన రాజకీయమని షరీఫ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ అనుకూల మీడియా చేస్తున్న ఇటువంటి తప్పుడు, దిగజారుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా వైఎస్సార్సీపీ, వారి సోషల్ మీడియా విభాగాలు ఇటువంటి అబద్ధాల ప్రచార పద్ధతిని మానుకోకపోతే... "తస్మాత్ జాగ్రత్త" ప్రజలు మీకు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమని షరీఫ్ హెచ్చరించారు.

# అది.. ఆమె భావదారిద్ర్యం!

- అబద్ధాల విమర్శలు మానకుంటే పరువు నష్టం దావా
- లక్ష్మీపార్వతిపై అట్రాసిటీ కేసు కూడా నమోదు చేస్తాం
- తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి విల్సన్ హెచ్చరిక

అమరావతి (చైతన్య రథం): అబద్ధాలే జీవితంగా బతుకుతున్న లక్ష్మీపార్వతి తెలుగు అకాడమీమీద అబద్ధపు కారుకూతలు కూయడాన్ని తీవ్రంగా గర్హిస్తున్నామని తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి విల్సన్ ఏ శరత్ చంద్ర పేర్కొన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఆమె హయాంలో నచ్చిన నాలుగు సంస్థలకు ప్రింటింగ్ బాధ్యతలు ఇచ్చి ముడుపులు తీసుకున్నారు తప్ప ఎక్కడా పారదర్శకత పాటించలేదని దుయ్యబట్టారు.

### మా హయాంలో ఓపెన్ టెండర్లు పిలిచాము.

లక్ష్మీపార్వతి హయాంలో జరిగిన అవకతవకలపై సంపూర్ణ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ.. అప్పట్లో కొన్ని సంస్థలకే ఎలా ఆర్డర్లు ఇచ్చారు, లక్ష్మి పార్వతి హయాంలో ఎంత ఆదాయం అకాడమీకి వచ్చిందో తెలియ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఓపెన్ టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం కూడా బేరీజు వేసుకోవాలని అంటూ.. విక్రమ్.. విజివెన్ పబ్లిషర్లు వచ్చింది వైసీపీ హయాంలోనేనని, ఆమె వాళ్లను అడ్డుకున్నాననడం పెద్ద అబద్ధమని దుయ్యబట్టారు.

### గాసిప్స్ మీద బ్రతక వద్దు

ఎవరో తప్పుడు సమాచారం రాసిస్తే చదవడం లక్ష్మీ పార్వతి భావ దారిద్ర్యమని అంటూ.. "తమిళనాడు తరహాలో వర్చువల్ అకాడమీ పెడితే బావుంటుందన్నది ప్రతిపాదన మాత్రమే. దీనికి డీపీఆర్ తయారు చెయ్యమని మంత్రి ఆదేశాల మీద మాత్రమే తయారు చేశామే తప్పా.. ఒక్క రూపాయి కూడా అకాడమీ నుంచి ఖర్చు చెయ్యలేదని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక విప్లవంలో భాగంగా సోషల్ మీడియా ప్రజలకు అత్యంత చేరువగా ఉంటే, యూట్యూబ్ ఛానల్ పెట్టడాన్ని విమర్శించడం ఆమె అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పెట్టని యూట్యూబ్‌కి నిధులు ఎలా కేటాయిస్తాం? అసలు యూట్యూబ్ ఛానల్ గురించి పూర్తిగా తెలుసుకొని మాట్లాడటం మంచిదని హితవు పలికారు.

### మంత్రి లోకేష్ హయాంలో విద్యాశాఖ అభివృద్ధి

వైసీపీ హయాంలో నాడు-నేడు పేరిట పాఠశాలలకు రంగులు వేయడం తప్పు.. చేసిన అభివృద్ధి శూన్యమని దుయ్యబట్టారు. లోకేష్ నిడమర్రు తరహాలో అంతర్జాతీయ విలువలతో పాఠశాలలు కనీసం జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలనుకోవడం ఆయన పని తీరుకు నిదర్శనమని ప్రశంసించారు. లోకేష్ అకాడమీకి మార్గదర్శనం చేస్తారు తప్ప.. ఎప్పుడూ అకాడమీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోలేదన్నారు. లోకేష్ కుటుంబంపై వున్న వ్యక్తిగత ద్వేషంతో కారుకూతలు కుయ్యడం లక్ష్మీపార్వతి దిగజారుడు స్వభావానికి నిదర్శనమన్నారు. అకాడమీ ప్రతిష్ట దెబ్బ తీసేలా మాట్లాడిన లక్ష్మీపార్వతి తన వ్యాఖ్యలు ఉప సంహరించుకోకపోతే పరువు నష్టం దావాతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి విల్సన్ హెచ్చరించారు.

# సమాజంలో చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు

- అదే.. సీఎం చంద్రబాబు సంకల్పం
- మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- జగన్‌లా మోసం చేయకుండా.. హామీలు అమలు చేస్తున్నాం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- కట్టుబడిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



ప్రకాశం/కొండపి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా పేదరిక నిర్మూలన, సామాజిక భద్రతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా "ఎన్టీఆర్ భరోసా పింఛన్లను" పంపిణీ చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చెప్పారు. బుధవారం ప్రకాశం జిల్లా కొండపి మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, రూపాయి అవినీతి లేకుండా, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ నేరుగా వారి ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,17,573 మందికి 94 కోట్ల 82 లక్షల 77 వేల రూపాయలు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కొండపి మండలంలో మొత్తం 6,063 మందికి రెండు కోట్ల అరవైదు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల పింఛన్ల పంపిణీ కోసం ప్రభుత్వం సుమారు రూ.2,711.79 కోట్లు విడుదల చేస్తోందన్నారు. రాష్ట్రంలో దాదాపు 62.19 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర వర్గాల వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు.


### ప్రతి ఇంటికీ అందుతున్న పథకాల ఫలాలు

కట్టుబడిపాలెం సభలో మంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా, వాటిని నూటికి నూరు శాతం అమలు చేస్తూ ప్రజా సంక్షేమ రాజ్య స్థాపనకు కట్టుబడి ఉందన్నారు. వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ.4,000లు, అలాగే దివ్యాంగులకు నెలకు రూ.6,000 చొప్పున పింఛన్ అందిస్తూ వారి జీవితాల్లో ప్రభుత్వం కొండంత భరోసానిచ్చింది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.15,000 వరకు పింఛన్ అందజేస్తోందన్నారు. అన్నదాతకు అండగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుబడుల మద్దతు, ఉచిత పంటల భీమా, సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీలను అందిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిందన్నారు. మహిళా సాధికారతకు పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ, వారిని స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా ప్రత్యేక పథకాలను ప్రభుత్వం రూపొందించిందని ఆయన చెప్పారు. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచి, ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 13 వేల రూపాయల చొప్పున అందజేస్తున్నామన్నారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి పథకం ద్వారా మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5లకే కడుపునిండా అన్నం పెట్టి పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. "మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని చెప్పారు. సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనేదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ గ్రామానికి గతంలో రోడ్డు లేదని, రోడ్డు వేశాకే ఈ గ్రామానికి వస్తానని చెప్పి, రోడ్డు వేసిన తర్వాతే ఈ గ్రామానికి వచ్చానని మంత్రి చెప్పారు.

అదే విధంగా ఈ గ్రామానికి వారం రోజుల్లో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని చెప్పారు. ఎస్సీ కాలనీలో రోడ్లు, కాలువలు కూడా మార్చిలోపు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ అంకమ్మ తల్లి గుడికి కూడా ప్రభుత్వం ద్వారా నిధులు ఇప్పిస్తానన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకు గ్రూప్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అంతకు ముందు కట్టుబడిపాలెం గ్రామంలో రూ.42 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, సైడు కాల్వలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు.

# పది జన్మలెత్తినా అమరావతిని అడ్డుకోలేవ్!

- సీఎం సారథ్యంలో సీమాంధ్రుల కలల రాజధాని ఖాయం
- ఒక్కో ఎన్నికలో జగన్‌ది ఒక్కో స్టాండ్
- 2019లో అమరావతి, 2024లో 3 రాజధానులు, ఇప్పుడు మావిగన్
- లండన్ మందులు పనిచేయక జగన్ బుర్ర పాడైనట్లుంది
- వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీకి సమాధి ఖాయం
- ప్రస్తుతం ఉన్న 11 సీట్లూ గల్లంతే: మంత్రి సవిత ధ్వజం



పెనుకొండ/ శ్రీసత్యసాయి (చైతన్య రథం): జగన్ పది జన్మలెత్తినా అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోలేదని, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సీమాంధ్రుల కలల రాజధానిని నిర్మించి తీరుతామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. లండన్ మందులు పని చేయకపోవడంతో జగన్ బుర్ర పనిచేయడం లేదని, ప్రతి ఎన్నికల ముందు రాజధానిపై ఆయన తన స్టాండ్ మారుస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లికి గౌరవమివ్వమని జగన్... రాష్ట్రంలోని మిగిలిన మహిళలపట్ల చులనకభావంతో చూస్తూ, అవమానిస్తున్నారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. హోంమంత్రి అనిత కట్టుబొట్టు కోసం మాట్లాడిన వైసీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ తల్లి పెంపకం ఇదేనా..? అని ఘాటుగా విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు హయాంలోనే రైతులకు మేలు జరిగిందని, ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవసాయరంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. జగన్‌రెడ్డి మానసిక పరిస్థితి బాగోలేదని, ఆయనకు లండన్ మందులు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి ఎన్నికల ముందు రాజధాని అంశంపై స్టాండ్ మారుస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో అమరావతికి జైకొట్టి, ప్రజలను వంచించి జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. సీఎం కుర్చీ ఎక్కగానే మాట మార్చి, మూడు రాజధానులు అంటూ కొత్త డ్రామాకు తెరతీశారన్నారు. అయిదేళ్ల పాటు మూడు రాజధానుల పై మాట్లాడడమే తప్ప, ఏ ప్రాంతంలోనూ బస్తా సిమ్మెంట్ కూడా వేయలేదన్నారు. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులు అంటూ హడావుడి చేసిన జగన్‌కు రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. బుద్ధి మారని జగన్... ఇపుడు మావిగన్ అంటూ మరో డ్రామాకు తెరతీశారన్నారు. రాజధాని అంశంపై రోజుకో పిల్లిమొగ్గ వేస్తున్న జగన్‌ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఆయన పది జన్మలెత్తినా అమరావతి రాజధానిని అడ్డుకోలేరన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని సీమాంధ్రుల కలల రాజధానిని ప్రపంచం మెచ్చేలా నిర్మిస్తామని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రజలపైనా, అభివృద్ధిపైనా ఎందుకింత కక్ష అని జగన్‌ను మంత్రి సవిత ప్రశ్నించారు.

### వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీకి సమాధి ఖాయం

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. జగన్ నోట శాంతిభద్రతలు మాట రావడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో ప్రతిపక్షాలపైనా, ప్రజలపైనా అక్రమ కేసులు బనాయించి నిర్బంధించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాతే ప్రజలు ఊపిరిపీల్చుకున్నారన్నారు. తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే, ఒక్క వైసీపీ నాయకుడు కూడా బయటతిరగలేరన్నారు. తమ నాయకుడు, సీఎం చంద్రబాబు ప్రజాస్వామ్యవాది అని, అందుకు తామంతా రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతుల గురించి జగన్ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్.. ఏరోజు కూడా రైతులను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న సమయాల్లోనే రైతులకు మేలు జరిగేదాని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపైనా, సంక్షేమ కార్యక్రమాల అమలుపైనా చర్చకు రమ్మంటే జగన్ రెడ్డి ముఖం చాటేస్తున్నారని, కూటమి ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారని, ఇలాగే వ్యవహరిస్తే... రాబోయే ఎన్నికల్లో ఒక్క సీటులో ప్రజలు గెలవనివ్వరని మంత్రి సవిత హెచ్చరించారు.

### మహిళలను అవమానిస్తే భూస్థాపితమే..

జగన్ ఒడ్డికి మహిళలంటే చిన్నచూపు అని, అందుకే వారిని అవమానిస్తుంటారని మంత్రి సవిత మండిపడ్డారు. ఇంట్లో తల్లిని, చెల్లిని గౌరవమివ్వని జగన్... రాష్ట్రంలో ఉన్న మిగిలిన మహిళల పట్ల అలాగే ప్రవర్తిస్తున్నాడని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని అవమానించినప్పుడు జగన్ పైశాచిక ఆనందాన్ని పొందారన్నారు. అమరావతి ప్రాంత మహిళలను, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని తీవ్రంగా అవమానించారన్నారు. హోంమంత్రి అనితపై వైసీపీ నాయకుడు అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. హోంమంత్రి కట్టుబొట్టునుద్దేశించి అమర్నాథ్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇదేనా ఆయన తల్లి పెంపకమని ప్రశ్నించారు. మహిళలను అవమానపరిచిన ఎంతటివారైనా భూస్థాపితం కావాల్సిందేనని, ఇదే చరిత్ర చెబుతోందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## జగన్‌ది పూటకో మాట

**విద్యుత్ మంత్రి గొట్టిపాటి ఎద్దేవా**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత జగన్‌రెడ్డి పూటకోమాట మాట్లాడ టం రాష్ట్ర ప్రజలకు తెలిసింది కాదని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు. జగన్ మావిగన్ సవాల్‌కు మంత్రి గొట్టిపాటి కౌంటరి స్తూ.."రాష్ట్రం మీద, ప్రజలమీద ద్వేషం పెంచుకున్నందుకే జగన్ పూటకో మాట మాట్లాడుతున్నాడు. రాష్ట్రమంటే సవాళ్లు కాదు, అభివృద్ధి అని తెలుసు కోవాలి. మూడు రాజధానుల మాటే మైందని మీడియా అడిగితే సమాధా నం చెప్పలేక పారిపోయాడు. మావిగన్ పాట ముమ్మాటికీ రాష్ట్రంపై తన కక్ష సాధింపు కోసమే. రాష్ట్రానికి పరిశ్రమలు రాకూడదనే క్రిమినల్ అజెండాతో జగన్ పని చేస్తున్నాడు. మూడు రాజధానుల పిచ్చి సిద్ధాంతమే గొడ్డలి పార్టీకి 11 సీట్లిచ్చింది. మావిగన్ సిద్ధాంతంతో ఇక సింగిల్ డిజిట్ ఖాయం. రాజధాని విషయంలో జగన్ రోజుకో మాట మాట్లాడటం చూస్తూనే ఉన్నాం. 30వేల ఎకరాలకు తగ్గకుండా చూడండని నాడు అసెంబ్లీలో జగన్ చెప్పావా? లేదా? అమరావతిలో ఇల్లు కట్టుకున్నా ఇక్కడే ఉంటానని చెప్పావా? లేదా? సీఎం అయ్యాక ఆ మాటలన్నీ మరిచి మూడు రాజధానులు అన్నావా? లేదా? విశ్వనగరమైన హైదరాబాద్ ఎన్నో లక్షలమందికి ఉపాధి ఇస్తోంది. అమరావతి కూడా అలా అభివృద్ధి చెందకూడదనేదే జగన్ దుర్బుద్ధి.. పూటకో మాటతో జనాన్ని కన్ఫ్యూజ్ చేస్తుంది. ప్రజా రాజధాని అమరావతిపై అక్కసు.. అతని కుట్ర ఆలోచనల్లో భాగమే" అని మంత్రి గొట్టిపాటి ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# పెన్షనర్ల కళ్లలో ఆనందం

- పింఛన్ల కోసం రూ.2,711 కోట్లు విడుదల
- పాచలవలసలో పింఛన్లు పంపిణీ చేసిన కొండపల్లి



విజయనగరం (చైతన్య రథం): ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పెన్షనర్ల కళ్లల్లో ఆనందం చూడగలుగుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి నెలా ఒకటినే పింఛన్ల పంపిణీ చేయటం జరుగుతుందని, పింఛన్ల పంపిణీ విధానంలో దేశానికే ఏపీ ఆదర్శం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో జూలై నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.2,711.79 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై నెలకు గాను మొత్తం 62,19,648 మందికి, ఇందులో కొత్తగా మంజూరైన 7,792 మంది వితంతు లబ్ధిదారులకు జూలై 1న పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. కొత్త వితంతు పింఛన్ల కోసం రూ.3.12 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పింఛన్ల కోసం రూ.68,598.44 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పరిధిలోని పున్నపువారిపాళెం గ్రామంలో స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంక్షేమానికి పునాదిగా ఎన్టీఆర్ నిలిచారు. 1983లో ఎన్టీఆర్ పింఛన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2014-19లో పింఛన్ రూ.2 వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, నేడు రాష్ట్రంలో సామాజిక పింఛన్ ద్వారా లబ్ధిదారులకు రూ.4 వేల పింఛన్‌ను అందిస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో రూ.66 వేల కోట్లు పింఛన్ పంపిణీ కోసం ఖర్చు చేయటం జరిగిందని, తాను అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.3 వేలు చేస్తానని చెప్పి, జగన్ రెడ్డి యూటర్న్ తీసుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పింఛన్లు పంపిణీ చేసి పేదలు మరింత గౌరవంగా జీవించేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు, దత్తిరాజేరు పార్టీ మండల అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలను ఆవిష్కరిస్తున్నాం



- పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి ఆనం
- మంత్రి రాకతో శ్రీకొలనులో పండుగ వాతావరణం
- రూ.1.31 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

ఆత్మకూరు (చైతన్య రథం): రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బుధవారం ఏఎస్ పేట మండలం శ్రీకొలనులో పర్యటించి రూ.1.31 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి రాక సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పూలబాటతో మంత్రిని కార్యక్రమ ప్రాంగణానికి ఆహ్వానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి రూ.31.50 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. అలాగే రూ.31 లక్షలతో నిర్మించిన ఐదు సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.29 లక్షలతో చేపట్టనున్న సాగునీటి చెరువు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. శ్రీకొలను గ్రామంలో సాగునీరు, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వేగంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. శ్రీకొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానం అభివృద్ధితోపాటు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన హాకీ క్రీడాకారిణి విద్యార్థినులను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడలు, యోగా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని, భారతదేశం ప్రపంచానికి స్ఫూర్తిదాయక దేశంగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావిగన్ దెబ్బకు..

# ఉన్న సీట్లూ హుళక్కే!

### -జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజం



అమరావతి (చైతన్య రథం): వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి మావిగన్ అజెండాతో 2029 ఎన్నికలకు వెళతామని చేసిన ప్రకటనతో ఈ రాష్ట్రానికి పట్టిన 11వ నెంబర్ దరిద్రం పోవడం ఖాయమని గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. 2019-24 మధ్య 3 రాజధానులంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి.. 151 నుండి 11 సీట్లకు చతికిలపడినా తత్వం బోధపడలేదన్నారు. 2029లో తనకు అధికారం వస్తే మరోసారి రాష్ట్ర రాజధాని భవిష్యత్తుతో చెలగాటమాడతానని, రైతుల త్యాగాలను అపహాస్యం చేస్తానని, ఇప్పటి వరకు రాజధానిలో జరిగిన పనులన్నింటినీ జేసీబీతో కుప్పకూల్చడం ఖాయమని జగన్ చెప్పకనే చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పవిత్రస్థలాల నుండి పవిత్ర జలాలు, మట్టితో శంకుస్థాపన చేసిన ఐదుకోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతితో చెలగాటమాడిన జగన్‌కు బుద్ధిచెప్పిన రాష్ట్ర ప్రజలు, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే 11 నుండి ఒకటికి పరిమితం చేయడం తథ్యమన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో రాజధాని అంటున్న జగన్మోహన్ రెడ్డికి.. అసలు రాజధాని పరిధి ఎక్కడివరకు విస్తరించి ఉందో కనీస అవగాహన లేదన్న విషయాన్ని తాజా ప్రకటనతో బయటపెట్టుకున్నాడని అన్నారు. ప్రస్తుతం రాజధాని పరిధి మచిలీపట్నం పార్లమెంటు, విజయవాడ పార్లమెంటు, గుంటూరు పార్లమెంటుల మధ్య కేంద్రీకృతమైంది. కనీసం ఈ విషయంపై జగన్‌కి అవగాహన లేకుండా మావిగన్ అని చెప్పడమంటే పూర్తిగా అవివేకంకాక మరొకటి కాదన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించినా, గెజిట్ విడుదలైనప్పటికీ జగన్ అమరావతిని నాశనం చేయడమే పంతంగా పెట్టుకున్నాడని తేటతెల్లమైందని కొలుసు వ్యాఖ్యానించారు. "మావిగన్ 2029 సార్వత్రిక ఎన్నికల వరకు కాదు, త్వరలోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దెబ్బకే తుప్పుపట్టి విరిగిపోవడం ఖాయం. మాటతప్పడం, మడమను 360 డిగ్రీల కోణంలో తిప్పడం జగన్మోహన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. 2029 ఎన్నికలు వచ్చేనాటికి జగన్ మావిగన్ ప్రతిపాదనను మార్చేసి మరో ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజలను పూర్తిగా పక్కదోవ పట్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. మొదట అమరావతే రాజధాని అన్నాడు. తర్వాత మూడు రాజధానులు అన్నాడు. నేడు మావిగన్ అంటున్నాడు. ఆ తర్వాత ఏ గన్ తెస్తారోనని రాష్ట్ర ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఐదుకోట్ల ఆంధ్రుల కలల రాజధానికి కులాలను అంటగట్టి కుప్పకూల్చే కుతంత్రాలు చేయడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. దేవతల రాజధాని అమరావతి జోలికి ఎవరు వచ్చినా, చెడగొట్టాలని చూసినా ఫలితం అనుభవించక తప్పదు. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరగడం చూసి జగన్‌కి నిద్రపట్టడం లేదు. 2029లో అధికారంలోకి వస్తామని, మావిగన్‌తో అమరావతిని కూల్చేస్తామని ఉత్తరకుమార ప్రగల్భాలు పలకడం శోచనీయం. జగన్ అధికారంలోకి రావడం కాదు, ప్రస్తుతం ఉన్న 11 సీట్లు కుప్పకూలకుండా నిలబెట్టుకుంటే గొప్పే. జగన్మోహన్‌రెడ్డి పరిపాలన విధ్వంసపూరితమని, కూటమి ప్రభుత్వ పాలన వికాసంవైపు దూసుకెళుతోందని రాష్ట్ర ప్రజలు గ్రహించారు, నమ్ముతున్నారు. ఈ నమ్మకాన్ని జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా దెబ్బతీయలేడు" అని మంత్రి పార్థసారథి హెచ్చరించారు.

# టూరిజం హబ్‌గా పోలవరం

- తెలుగుదనంతోపాటు, రాష్ట్ర ఔన్నత్యం ఉట్టిపడేలా డిజైన్
- జపాన్ నిప్పాన్ కోయి సంస్థతో డిజైన్స్‌పై చర్చలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు నిర్దేశిని, రాష్ట్ర ప్రజల జీవనాడి ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుని టూరిజం హబ్‌గా మార్చబోతున్నట్టు జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోలవరం బ్యూటిఫికేషన్‌కు సంబంధించి బుధవారం అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, ఏజెన్సీ ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలుగుదనంతోపాటు, రాష్ట్ర ఔన్నత్యం ఉట్టిపడేలా పోలవరం స్పిల్ వే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలో 10 వేల ఎకరాలను లైడార్ సర్వే ద్వారా గుర్తించి, పోలవరాన్ని టూరిజం హబ్‌గా డిజైన్ చేయబోతున్నామన్నారు. పోలవరం రైట్, లెఫ్ట్ బ్యాంక్‌ను కలుపుతూ, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు వివరించారు. ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రిలను జాతీయ రహదారులతో పోలవరం ప్రాజెక్టుని అనుసంధానించేలా ప్రతిపాదనను పరిశీలిస్తున్నాన్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు నుండి పాపికొండలు మీదుగా భద్రాచలం వరకు టూరిజం హబ్‌గా మార్చేలా జపాన్‌కు చెందిన నిప్పాన్ కోయి ఏజెన్సీ ఇచ్చిన పలు డిజైన్స్ పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు ఏరియాలో గోదావరి ఔన్నత్యాన్ని, పరీవాహక ప్రాంత సంస్కృతి చాటేలా మ్యూజియం, వాటర్ స్పోర్ట్స్, టెంపుల్ టూరిజం, రిసార్ట్స్, హట్స్, ఎమ్యూజ్మెంట్ పార్క్‌లు అభివృద్ధి చేసేలా ప్రణాళికలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. త్వరలో సీఎం చంద్రబాబు పరిశీలన చేసి డిజైన్స్ ఫైనల్ చేస్తారన్నారు. సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి నరసింహమూర్తి, జపాన్‌కు చెందిన నిప్పాన్ కోయి ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యం

- సీమ ప్రగతికి సీఎం చంద్రబాబు కృషి
- జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని, మంత్రి సవిత
- 2049లోనూ గొడ్డలి పార్టీ అధికారంలోకి రాలేదని వ్యాఖ్య
- మంత్రి సవిత పనితీరుపై ఇన్‌ఛార్జి మంత్రి ప్రశంసలు
- పెన్షన్ల పంపిణీ చేసిన మంత్రులు అనగాని, సవిత
- రూ.100.60 కోట్లతో అమృత్ 2.0 పథకానికి శ్రీకారం
- లబ్ధిదారులుకు పట్టాల పంపిణీ




పెనుకొండ/ శ్రీసత్యసాయి :'అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ లక్ష్యం... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు స్థాపిస్తూ ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం... 2029లోనే కాదు 2049లో కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి రాలేదు... రాజధాని అమరావతి పనులను అడ్డుకుంటున్న నేపథ్యంలో ఆ ప్రాంత రైతులు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించడం ఖాయం... అమృత్ పథకం అమలు చేయడం కూడా జగన్ ప్రభుత్వానికి చేతకాలేదు... కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.14,500 కోట్లతో ఇంటింటికీ తాగునీటి అందిస్తున్నాం... పెనుకొండ పట్టణంలో రూ.100 కోట్లతో కృష్ణా జలాలను తీసుకొచ్చి తాగునీరు అందిస్తాం' అని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని ఒకటో వార్డు ఇస్లాంపురంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి సవిత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని రైల్వే బ్రిడ్జినుంచి ఇస్లాంపురం వరకూ రూ.55 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. తిమ్మపురంలో పట్టణంలో ఇంటింటికీ తాగునీటి పంపిణీలో భాగంగా రూ.100.60 కోట్లతో అమృత్ 2.0 పథకానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 2,711 కోట్లతో 63 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించి పెనుకొండ సహా చుట్టు పక్కల ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. గతంలో రోడ్డుపై తిరిగే కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు ఇప్పుడు దేశ రక్షణకు ఎంతో కీలకమైన యుద్ధ విమానాల పరిశ్రమను పుట్టపర్తిలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ గురుకులాలను ప్రారంభిస్తున్నామని,త్వరలో మరో పది గురుకులాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ గురుకులాల మంజూరులో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కీలక పాత్ర పోషించారని మంత్రి సవిత కొనియాడారు. పెనుకొండలో నెలకొల్పిన ప్రభుత్వ ఐటీఐకి స్థలం మంజూరు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రికి మంత్రి సవిత విన్నవించారు.

## జగన్ రాజా... అభివృద్ధి కనిపిస్తోందా..?

గతంలో అమృత్ పథకాన్ని వినియోగించుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని మంత్రి సవిత మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, అమృత్ 2.0 పథకం ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని నిర్ణయించిందన్నారు. ఇందుకోసం రూ.14,500 కోట్లు వెచ్చిస్తోందని, అందులో రూ.100.60 కోట్లతో పెనుకొండలో ఇంటింటికీ కృష్ణా జలాలను తాగునీరుగా అందించనున్నామన్నారు. రాష్ట్రంలో, పెనుకొండలో జరుగుతున్న అభివృద్ధిపై కొందరు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడి నుంచో వచ్చిన వారు ఇక్కడ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాజా... రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపిస్తోందా..? అంటూ జగన్ రెడ్డిని ఉద్దేశించి మంత్రి సవిత వ్యాఖ్యానించారు.

## నీ ప్యాలెస్‌ను ముట్టడించడం ఖాయం...

కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి జగన్, వైసీపీ కుట్ర పన్నుతోందని మంత్రి సవిత మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతి పనులను పరుగులు పెట్టిస్తోందన్నారు. అభివృద్ధిని చూసిని ఓర్వలేకపోతున్న జగన్ కుట్ర పన్నుతున్నారన్నారు. రైతుల ముసుగులో అమరావతి పనులను అడ్డుకోడానికి చూస్తున్నారన్నారు. జగన్ కుట్రలను రైతులు గమనిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే...వారంతా తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడించడం ఖాయమని మంత్రి సవిత హెచ్చరించారు.

## అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యం: అనగాని

రాష్ట్రమంతటా అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి లక్ష్యమని, అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు నెలకొల్పి, ఆయా ప్రాంతాల్లోని యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జగన్ మెప్పుకోసం దళిత సామాజిక వర్గానికి చెందిన హోంమంత్రిపైనా వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. 2029లోనే కాదు 2049లోనూ వైసీపీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ప్రస్తుతం ఉన్న 11 సీట్లలో ఒక్క సీటు కూడా రావడం కష్టమేనని అన్నారు. ముస్లిములకు సహా అన్ని వర్గాలకు మేలు కలుగజేసేలా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

## మంత్రి సవిత పనితీరు భేష్

మంత్రి సవిత పనితీరు భేష్ అంటూ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసలు కురిపించారు. పెనుకొండ నియోజక వర్గంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కేవలం రెండేళ్ల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలో రూ.2,400 కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. తన నియోజక వర్గంలోనూ ఈ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. మంత్రి సవిత పని రాక్షసి అని, ఆమెకు పెనుకొండ వాసులు అండగా ఉండాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని ఇస్లాపురం గ్రామంలో జిల్లా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రనిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాజీలకు రూ.3.31 కోట్లు చెల్లింపు

- విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లిన యాత్రికుల అకౌంట్లకు జమ
- మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లి విజయవంతంగా యాత్ర పూర్తి చేసిన హాజీలకు రూ.3.31 కోట్లు మొత్తాన్ని బ్యాంక్ అకౌంట్లకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) విధానంలో జమ చేసినట్లు మైనారిటీ, న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి రెండుదశల్లో వెళ్లిన 331మంది హాజీలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హజ్ యాత్ర -2026 కోసం ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 2000 మంది యాత్రికులు బయలుదేరి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను ఆప్షన్‌గా ఎంచుకొని వెళ్లిన వారందరికీ ఒక్కొకరికి రూ.లక్ష ఆర్థిక సాయంను అందించడం జరుగుతుందని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే నని పేర్కొన్నారు. హజ్ యాత్ర విజయవంతంగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కార్యాచరణబద్ధంగా యాత్ర ముగించుకొని అక్కడినుండి ఇక్కడికి చేరేంతవరకు మైనారిటీ సంక్షేమ శాఖ, అనుబంధ శాఖలు సమిష్టిగా పర్యవేక్షించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.హజ్

## హజ్-2027కు దరఖాస్తు చేసుకోండి

పవిత్ర హజ్ యాత్ర-2027కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20 వరకు గడువుందని, గడువుకు ముందే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. భారత ప్రభుత్వం, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై, హజ్-2027 యాత్రకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటికే విడుదల చేసిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ 22నుండి ప్రారంభమైందన్నారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ జూలై 20అయినందున యాత్రకు వెళ్లాలనుకునే వారు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు తెల్లని బ్యాక్‌గ్రౌండ్ తో తీసిన పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువు జిరాక్స్ కాపీ, హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకునే యాత్రికుల పాస్‌పోర్ట్ కనీసం 31 డిసెంబర్ 2027 వరకు చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, సంబంధిత వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. హజ్-2027 యాత్ర చేయాలనుకునే రాష్ట్రంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు అందరూ విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ ఎన్నుకుని ప్రభుత్వమిచ్చే ఆర్థిక సహాయం లక్ష రూపాయలను వినియోగించుకోవాలని కోరారు.చివరి తేదీకి



ముందుగానే తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా తమ హజ్ యాత్రను సురక్షితంగా, సక్రమంగా నిర్వహించుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# ఐదేళ్లు జగన్ నిద్రపోయి... ఇప్పుడు రైతుల కోసం కన్నీటి కుట్ర?

- నాడు చేయని పనులకు క్రెడిట్... నేడు కూటమి అభివృద్ధిపై విమర్శ
- ప్రజా తీర్పు విస్మరించి.. మళ్లీ అదే పాత కథ
- నిజాలు పక్కన పెట్టి... ఆరోపణలే అతని అజెండా
- పాతాలు కాదు, ముందు మీ ఐదేళ్ల పాలన లెక్క చెప్పండి...
- జగన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు
- దమ్ముంటే సేద్యరంగంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్



అమరావతి (చైతన్య రథం): వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే, రైతులపై నిజమైన చిత్తశుద్ధి కంటే రాజకీయ లబ్ధిపైనే ఎక్కువ దృష్టి ఉన్నట్లు కనిపిస్తోందని, గత ఐదేళ్ల అధికారంలో ఉండి రైతులకు చేసిందేమీ లేదని, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీళ్లు కార్చడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల గోడు వినిపించలేదని, ఇప్పుడు మాత్రం ప్రెస్‌మీట్లు పెట్టి రైతుల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్ల పాలనలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, వ్యవసాయం, సాగునీటి రంగాలను సంక్షోభంలోకి నెట్టిన వారే ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతోందని, కానీ ఈ వాస్తవాలను ప్రజల దృష్టికి రానివ్వకుండా తప్పుడు ప్రచారం చేయడం, నిరాధార ఆరోపణలు చేయడం జగన్‌కు అలవాటుగా మారిందని అన్నారు. అబద్ధాలను పదేపదే చెబితే నిజాలుగా మారవని, ప్రజలు ఇప్పటికే తన పాలనకు తీర్పు ఇచ్చారని ఆయన గుర్తుంచుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**పొగాకు:** పొగాకు ధరలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందనడం మాజీ ముఖ్యమంత్రి జగన్‌కున్న అవగాహనను తేటతెల్లం చేస్తుంది. పొగాకు ధరలు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డిమాండ్-సప్లై, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పొగాకు బోర్డు విధానాల ఆధారంగానే నిర్ణయించబడతాయి. వైసీపీ హయాంలో 2020లో మాత్రమే ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 12,931 మెట్రిక్ టన్నుల పొగాకును రూ.108 కోట్లతో కొనుగోలు చేసి, తర్వాత నాలుగేళ్లు రైతులను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం మాత్రం హెచ్‌డీ బర్లీ మార్కెట్ సంక్షోభ సమయంలో రూ.273 కోట్లకు పైగా వెచ్చించి రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసి అండగా నిలిచింది. హెచ్‌డీ బర్లీ, వర్జీనియా పొగాకు మధ్య తేడా కూడా తెలియకుండా జగన్ వ్యాఖ్యలు చేయడం విచారకరం. హెచ్‌డీ బర్లీ పొగాకు కేంద్రంలోని పొగాకు బోర్డు పరిధిలో ఉండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో కేంద్రం, పొగాకు బోర్డు, కొనుగోలు సంస్థలతో సమన్వయం చేసి కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

**ఈ-పంట నమోదు:** ఈ-పంట నమోదుపై జగన్ చేస్తున్న ఆరోపణలను గణాంకాలే ఖండిస్తున్నాయి. వైసీపీ హయాంలో ఖరీఫ్-2024లో 41.87 లక్షల మంది రైతుల 96.78 లక్షల ఎకరాలు మాత్రమే నమోదు కాగా, కూటమి ప్రభుత్వం ఖరీఫ్-2025లో 53.32 లక్షల మంది రైతుల 117.39 లక్షల ఎకరాలు నమోదు చేసి గణనీయమైన పురోగతి సాధించింది. ల్యాండ్ పార్సిల్స్ నమోదు 106.38 లక్షల నుంచి 198.93 లక్షలకు పెరిగింది. అలాగే రబీ 2025-26లో 99.7% ఈ-పంట నమోదు పూర్తి చేసి, సాంకేతికతతో రైతులకు సబ్సిడీలు, బీమా, పెట్టుబడి సాయం తదితర పథకాలు పారదర్శకంగా, వేగంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వ పనితీరు గణాంకాల్లోనే స్పష్టంగా కనిపిస్తున్నా, జగన్ అసత్య ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి.

**ఇన్‌పుట్ సబ్సిడీ:** ఐదేళ్ల పాలనలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని సకాలంలో అందించడంలో విఫలమైన జగన్, ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్న ప్రచారం పూర్తిగా నిరాధారం. 2024-25 పంట నష్టాలకు సంబంధించి రూ.580.76 కోట్లలో ఇప్పటికే రూ.324.22 కోట్లు విడుదల చేసి, మిగిలిన మొత్తాన్ని దశలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. 2025-26 పంట నష్టాలకు రూ.266.414 కోట్లు, 2023 తుఫాన్ ప్రభావిత రైతులకు అదనంగా రూ.48 కోట్లు మంజూరు చేశాం. వైసీపీ హయాంలో జరిగిన లోటును భర్తీ చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేసే ముందు, తన ఐదేళ్ల పాలనలో రైతులకు చేసిన అన్యాయంపై జగన్ సమాధానం చెప్పాలి.

**అన్నదాత సుఖీభవ:** కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14,000, కేంద్ర సాయం రూ.6,000తో కలిపి ప్రతి రైతుకు రూ.20,000 అందిస్తోంది. కానీ జగన్ రైతు భరోసా పేరుతో 2019 ఎన్నికల్లో కేంద్ర సాయం లేకుండానే రూ.13,500 ఇస్తామని హామీ ఇచ్చి, చివరకు కేంద్రం ఇచ్చిన రూ.6,000 కలిపి మాత్రమే రూ.13,500 చెల్లించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిన చరిత్ర జగన్‌దే.

**వ్యవసాయ బడ్జెట్:** 2019-24 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి రూ.3,000 కోట్లు ఖర్చు చేశామన్న వైసీపీ ప్రచారం వాస్తవానికి విరుద్ధం. ఆ కాలంలో వాస్తవంగా రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు గణాంకాలు చూపించారని ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025-26 బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించినప్పటికీ రైతుల అవసరాల మేరకు సుమారు రూ.588 కోట్లు ఖర్చు చేసింది. అదేవిధంగా ప్రస్తుత సంవత్సర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించడంతో పాటు అవసరాన్ని బట్టి ఎంత ఖర్చు అయినా వెనుకాడబోమని స్పష్టం చేశారు.

**ఆక్వా రంగం:** అప్పడా చట్టంపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ విరుద్ధం. ఆ చట్టాన్ని ప్రకటించడమే కాకుండా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానికి కార్యరూపం తీసుకొచ్చి చట్టబద్ధత కల్పించింది. వైసీపీ హయాంలో ఆక్వా రైతులకు ఆశించిన ప్రయోజనం చట్టం ద్వారా అందలేదని విమర్శలు ఉన్నాయి. అదే సమయంలో 2020లో ఫీడ్ ధర రూ.90 నుంచి 2022 నాటికి రూ.110.60కి పెరగడం రైతులపై భారం పెంచిందని పేర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్ ధరలను నియంత్రించి తగ్గించే చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యుద్ధ ప్రభావం, ముడి పదార్థాల ధరలు 30-40% పెరుగుదల నేపథ్యంలో తయారీదారులు, రైతులతో సమావేశాలు నిర్వహించి ఆమోదయోగ్య స్థాయిలో ధరలు నిర్ణయిస్తోంది. ప్రస్తుతం ఫీడ్ ధరలు 2022 స్థాయికి సమానంగా మాత్రమే ఉన్నాయని, అదనంగా పెరగలేదని స్పష్టం చేశారు.

**పంట బీమా:** వైసీపీ హయాంలో రూ.1,990 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో బీమా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ఆ కారణంగా వెబ్‌సైట్ సైతం నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది. అలాగే ఆ కాలంలో రెండేళ్లు మాత్రమే పథకం అమలు చేసి మూడేళ్లు నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.260 కోట్ల బకాయిలను గుర్తించి చెల్లింపులకు చర్యలు చేపట్టింది. ముగ్గురు మంత్రుల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ రైతులకు ఇబ్బంది లేకుండా బీమా క్లెయిమ్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటోంది.

**తోతాపురి మామిడి:** తోతాపురి మామిడి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. 2025లో కేంద్రం 1,62,500 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు అనుమతి ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా చర్యలు తీసుకుని 4.70 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.190 కోట్లు జమ చేసింది. ఈ ఏడాది కూడా రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కేజీకి రూ.4 ప్రభుత్వం అందచేసేందుకు సిద్ధమైంది. రైతులకు ఎకరాలు లేదా పరిమాణ పరిమితులు విధించకుండా అన్ని అర్హులకు ప్రయోజనం అందించింది. 2026 కోసం కేంద్రం నుంచి 2,16,250 మెట్రిక్ టన్నుల అనుమతి పొందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 7.03 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు ప్రతిపాదనలు పంపింది. కర్ణాటకలో రైతుకు 5 ఎకరాలు, 4 మెట్రిక్ టన్నుల పరిమితి ఉండగా, అక్కడ 80 వేల మెట్రిక్ టన్నులకే రూ.38 కోట్లు ఖర్చు చేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో 4.7 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రైతులకు పెద్ద ఎత్తున మద్దతు అందించడం ద్వారా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టమవుతోంది.

**రైతు ఎక్స్‌గ్రేషియా:** వ్యవసాయ కారణాలతో బలవన్మరణం చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తోంది. 2019-24 వైసీపీ హయాంలో 1,496 రైతు ఆత్మహత్యలు నమోదవగా, అందులో 1,400 కుటుంబాలకు మాత్రమే ఎక్స్‌గ్రేషియా చెల్లించి, 96 కుటుంబాలకు సాయం పెండింగ్‌లో ఉంచినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో బకాయి ఉన్న కుటుంబాలకు రూ.5.67 కోట్లు విడుదల చేసింది. గత రెండేళ్లలో 540 రైతు ఆత్మహత్యలు అన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండిస్తూ, ఇప్పటివరకు 148 కేసులే రైతు ఆత్మహత్యలుగా నిర్ధారణ అయ్యాయని పేర్కొంది. వీటిలో 112 కుటుంబాలకు బిల్లులు సమర్పించగా, పాత బకాయిలతో కలిపి మొత్తం 208 కుటుంబాలకు రూ.14.56 కోట్ల ఎక్స్‌గ్రేషియా విడుదలకు బిల్లులు సిద్ధం చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఎరువుల విషయంలో మొసలి కన్నీరు కార్చొద్దు జగన్, రైతులకు ఇబ్బందులు రాకూడదనే యాప్ తెచ్చాం. కౌలు రైతులకి ఎరువులు అందటం లేదని అంటున్నావు. గతంలో యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకునేందుకు మీ కార్యకర్తలకు, నీ అనుకూల వ్యక్తులకు లాభం చేకూరడం లేదని బాధ పడుతున్నావా. అక్రమాలను ఆపేందుకు యాప్‌ను తీసుకొచ్చాం. అసలు నీకు యాప్ ఉపయోగాలు తెలుసా, ఎరువులు అందకపోతే ఇన్ని బస్తాలు రైతులకు ఎలా చేరాయి. రైతు సేవా కేంద్రానికి వెళ్లి కౌలు రైతులు తన భూమిని నమోదు చేయాలని వీఏఏను అడగగానే ఎలాంటి ఆధారాలు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేస్తున్నారని తెలుసుకో జగన్. జూన్ 8-30 మధ్య 26 జిల్లాల్లో 3,88,195 మంది రైతులకు 17,25,467 ఎరువుల బస్తాలు పంపిణీ చేశారు. ఇందులో 14,12,093 యూరియా బస్తాలు, 3,13,374 డీఏపీ బస్తాలు ఉన్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ పైలట్ ప్రాజెక్ట్ కింద కాకినాడ, కృష్ణా జిల్లాల్లో జూన్ 12-జూలై 1 మధ్య 2,45,562 బస్తాలు పంపిణీ చేశారు. మొత్తం 28 జిల్లాల్లో సుమారు 75,000 కౌలు రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు పొందారు. ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

నేచురల్ ఫార్మింగ్‌ను బలహీనపరచి, రైతులకు నష్టం కలిగించే విధానాలు వైసీపీ హయాంలో అమలయ్యాయని విమర్శలు చేశారు. అదే సమయంలో డ్రిప్ ఇరిగేషన్ పథకంలో సుమారు రూ.1,100 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంచిన కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను చెల్లించి వ్యవస్థను బలోపేతం చేశాం, ఫలితంగా డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రం వరుసగా రెండు సంవత్సరాలు దేశంలోనే ప్రథమ స్థానం సాధించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించి, ఇది సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేసి రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. వ్యవసాయం, సాగునీరు, పంటల మద్దతు ధరలు, బీమా, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి కీలక రంగాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ అన్ని వ్యవస్థలను పునరుద్ధరించిందని, అన్ని రంగాల్లో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రైతుల సమస్యలను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం మానుకుని, తన పాలనలో జరిగిన వైఫల్యాలకు జగన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఇకపై పనిచేయవని, రైతులు ఇప్పటికే వాస్తవాలను గుర్తించారని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా కొనసాగుతుందని ఆయన తేల్చిచెప్పారు.

# వాక్ స్వాతంత్ర్యం.. అపరిమితమైన హక్కు కాదు!

- దానికి కొన్ని పరిమితులున్నాయి
- భావ ప్రకటన స్వేచ్ఛ పేరిట ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు
- సద్విమర్శలను స్వాగతిస్తాం... హత్యా బెదిరింపులను సహించబోము
- సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ సందేశం



అమరావతి (చైతన్య రథం): ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మాత్రం ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. వాక్ స్వాతంత్ర్యం అనేది అపరిమితమైన హక్కు కాదని, దానికీ కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ఇతరుల హక్కులను కాలరాసే హక్కు దానికి లేదన్నారు. సోషల్ మీడియాలో మత విశ్వాసాలను గాయపరచడం, వ్యక్తిగత దూషణలకు దిగడం, హత్యా బెదిరింపులకు పాల్పడడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం అవసరమైతే కొత్త చట్టాలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. వాక్ స్వాతంత్ర్యం... సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం సోషల్ మీడియాలో సందేశమిచ్చారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "సోషల్ మీడియా ఇప్పుడు మన రోజువారీ జీవితంలో భాగమై పోయింది. మన అభిప్రాయాలను చెప్పడానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి, ఒకరితో ఒకరు అనుసంధానమవ్వడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఇది ఒక శక్తివంతమైన వేదిక. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది మన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కును నేను గౌరవిస్తాను... మా ప్రభుత్వం గౌరవిస్తుంది. కానీ వాక్ స్వాతంత్ర్యం ముసుగులో ఇతరుల హక్కులకు భంగం వాటిల్లితే చట్టపరమైనపరిణామాలుతప్పవు అని హెచ్చరించారు.

### ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడమ్ టు అబ్యూజ్ కాదు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) ప్రకారం దేశ సమగ్రత, జాతీయ భద్రత, ప్రజా శాంతి, మర్యాద, నైతిక విలువలు, పరువు నష్టం, నేరాలకు ప్రేరేపించడం వంటి అంశాల్లో చట్టపరమైన పరిమితులు ఉన్నాయి. సింపుల్‌గా చెప్పాలంటే ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడమ్ టు అబ్యూజ్ కాదు. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మీకుంది. మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకుంది. మా నిర్ణయాలతో విభేదించే హక్కు మీకుంది. అదే ప్రజాస్వామ్యం... దాన్ని మేము స్వాగతిస్తాము. కానీ ఒకరిని తిట్టడం, హత్యా బెదిరింపులకు పాల్పడడం, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, మహిళలను టార్గెట్ చేయడం, మత విశ్వాసాలను అవమానించడం, ఒక వ్యక్తి గౌరవాన్ని దెబ్బతీయడం, హింసకు ప్రేరేపించడం... ఇవన్నీ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛలోకి రావు. ఇవి చట్టపరంగా నేరాలు" అన్నారు.

### ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అరాచకాలా?

గత కొన్ని ఏళ్లుగా సోషల్ మీడియాను కొందరు తప్పుడు పనులకు వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అసభ్యంగా మాట్లాడడం, వ్యక్తిగతంగా తిట్టడం, పరువు తీయడం, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ఎక్కువైపోయింది. అబద్ధపు ప్రచారాలు చేయడం, ఫోటోలను అసభ్యంగా మార్ఫింగ్ చేయడం, భయపెట్టడం వంటి పనులకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా మహిళలను టార్గెట్ చేస్తూ చండాలమైన పోస్టులు పెడుతున్నారు. దేవుళ్లు, దేవతలపై కావాలనే అవమానకరమైన కామెంట్లు చేస్తున్నారు. ఇలాంటి పనులను భావ ప్రకటన స్వేచ్ఛ అనరు. ఇది మంచి విమర్శ కాదు, ప్రజాస్వామ్యం అసలే కాదు. తప్పులను ఎత్తిచూపడం, సరదాగా సెటైర్లు వేయడం, సొంత అభిప్రాయాలను చెప్పే హక్కును మేము పూర్తిగా గౌరవిస్తాము. కానీ కావాలనే అబద్ధాలు ప్రచారం చేయడం, విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రాణాలతో చెలగాటం ఆడుతామని బెదిరించడం, ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడడం, ఒకరి పరువు తీయాలని చూడడం... ఇవన్నీ భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు రావు. వీటిని ఏమాత్రం సమర్థించలేమూ అని డిప్యూటీ సీఎం హెచ్చరించారు.

### నేరానికి కులం, మతం, ప్రాంతం, పార్టీ లేదు

నేరానికి కులం, మతం, లేదా రాజకీయ పార్టీ అనే తేడాలు ఉండవు. తప్పు చేసిన తర్వాత కులం వెనుకో, మతం వెనుకో, ప్రాంతం లేదా రాజకీయ పార్టీల వెనుకో దాక్కోవాలని ఎవరూ ప్రయత్నించవద్దు. చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమే. తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు. సోషల్ మీడియాలో వేధింపులు, దూషణల వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులందరికీ నేను ఒకే మాట చెబుతున్నాను... మీరు అస్సలు ఒంటరివారు కాదు. ఈ ప్రభుత్వం మీకు పూర్తి అండగా ఉంటుంది. మీ సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడానికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాము. వేధింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, లింకులు, వీడియోలు వంటి డిజిటల్ ఆధారాలతో మీరు ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి నిజమైన ఫిర్యాదును మేమే స్వయంగా పరిశీలించి, అధికారుల ద్వారా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తాము. అలాగే, పదేపదే ఫేక్ అకౌంట్ల ద్వారా సోషల్ మీడియాను పాడుచేస్తున్న వారిని గుర్తించి, వారి వివరాలను ప్రభుత్వానికి అందించాలని బాధ్యతగల పౌరులందరినీ కోరుతున్నాను. సమాజాన్ని పాడుచేసే ఇలాంటి వారిని అడ్డుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు... మనందరి ఉమ్మడి బాధ్యత అని పవన్ పేర్కొన్నారు.

### అవసరమైతే కొత్త చట్టాలు తీసుకొస్తాం

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడ్డవారిపై భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, సమాచార సాంకేతిక చట్టం - 2000తోపాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. అవసరమైతే సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అడ్డుకోవడానికి కొత్త చట్టాన్ని తీసుకురావడానికీ మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాము. సైబర్ క్రైమ్ పోలీసులు, న్యాయ రక్షణ సంస్థలతో కలిసి పనిచేస్తూ... సోషల్ మీడియా నేరాలపై చాలా వేగంగా యాక్షన్ తీసుకుంటామని పవన్ పేర్కొన్నారు.

### తప్పుడు పోస్టులను ఫార్వార్డ్ చేయకండి

ప్రతి పౌరుడికి నేను ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఫేక్ అకౌంట్లు, చంపేస్తామనే బెదిరింపులు, మహిళలపై అసభ్యకరమైన పోస్టులు, మతాలను అవమానించే తప్పుడు సమాచారం లాంటి చట్టవిరుద్ధమైన కంటెంట్ మీకు కనిపిస్తే.. వాటిని ఇతరులకు ఫార్వార్డ్ చేయకండి, లైకులు-షేర్లతో ప్రమోట్ చేయకండి. అదే సమయంలో, రాజ్యాంగం మనకు కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను మేము పూర్తిగా కాపాడతాము. అయితే మన మాటల్లో బాధ్యత, మన భాషలో గౌరవం, మన స్వేచ్ఛకు జవాబుదారీతనం ఉండాలి. సోషల్ మీడియా అనేది మనుషులను కలిపే వేదిక కావాలి కానీ, విడదీసేది కాకూడదు. మమ్మల్ని నిర్భయంతరంగా ప్రశ్నించండి, విమర్శించండి, మీ అభిప్రాయాలను చెప్పండి. కానీ ఎదుటివారికి గౌరవం ఇస్తూ, బాధ్యతతో, చట్టాన్ని గౌరవిస్తూ చెప్పండి. అప్పుడే మన ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది" అని పవన్ కళ్యాణ్ హితవు పలికారు.

# ప్రాజెక్టులు గడువులోగా పూర్తి చేయాలి: మంత్రి గొట్టిపాటి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల నివారణ దిశగా అధికారులు పని చేయాలని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌కో పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం నాడు రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, బీఈఎస్ఎస్ ప్రాజెక్టులు, భవిష్యత్తు విద్యుత్ అవసరాలపై సమీక్షించారు. ట్రాన్స్‌కో పరిధిలో జరుగుతున్న ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి తావులేకుండా కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి, గడువులోపు ప్రాజెక్టులను పూర్తి చేయించే బాధ్యత అధికారులు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల పనితీరు గణనీయంగా మెరుగుపడిందని అధికారులు సమావేశంలో మంత్రి గొట్టిపాటికి వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) 80 శాతానికి పైగా నమోదైందని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇది 45 నుంచి 50 శాతం మధ్యే ఉండేదని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 15 రోజుల విద్యుత్ ఉత్పత్తికి సరిపడా నాణ్యమైన బొగ్గు నిల్వలు ఎల్లప్పుడూ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఏపీ జెన్‌కోను మరింత బలోపేతం చేసి, రాష్ట్ర అవసరాలకు స్వీయ విద్యుత్ ఉత్పత్తిని పెంచడం ద్వారా విద్యుత్ కొనుగోళ్లను తగ్గించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యుత్ రంగ సేవలపై ప్రజల్లో మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సమీక్షకు జెన్‌కో, ట్రాన్స్‌కో జేఎండీలు పుల్లారెడ్డి, ప్రవీణ్ చంద్, డైరెక్టర్లు హాజరయ్యారు.

# ఎస్‌హెచ్‌జీలకు శుభవార్త

- మహిళా సంఘాల రుణాలపై ప్రాసెస్, ఇన్‌స్పెక్షన్ చార్జీలు రద్దు
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం
- ప్రతి సంఘానికీ మూడేళ్లలో రు.93,500మేర లబ్ధి
- 1.75 లక్షల సంఘాలకు ఏడాదికి 586.25 కోట్ల ఆదా
- చిన్న పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాలకు శుభవార్త. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత దిశగా మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ అధికారుల సమన్వయంతో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశాల్లో చేసిన విజ్ఞప్తుల ఫలితంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసే రుణాలపై విధించే ప్రాసెసింగ్ చార్జీలు, ఇన్‌స్పెక్షన్ చార్జీలను పూర్తిగా మినహాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు రూ.10 లక్షలకు పైబడిన క్యాష్ క్రెడిట్ రుణాలపై ప్రతి లక్షకు రూ.350 చొప్పున ప్రాసెసింగ్ చార్జీ, రూ.5 లక్షలకు పైబడిన టర్మ్‌లోన్‌పై 1.30 శాతం ప్రాసెసింగ్ చార్జీ విధించేవారు. అదనంగా రూ.5 లక్షలకు పైబడిన ప్రతి రుణ ఖాతాపై త్రైమాసికానికి (ప్రతి మూడు నెలలకు) రూ.500తో పాటు జీఎస్టీని ఇన్‌స్పెక్షన్ చార్జీగా విధించేవారు. ఈ చార్జీల కారణంగా స్వయం సహాయక సంఘాలపై సుమారు ఒక శాతం వరకు అదనపు ఆర్థిక భారం పడుతూ, మహిళలకు తక్కువ వ్యయంతో రుణాలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ప్రతికూలంగా ఉండేది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి, మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ చార్జీలను పూర్తిగా మినహాయించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యానికి మహిళా సంఘాల తరపున మంత్రి కొండపల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో 2,50,255 స్వయం సహాయక సంఘాలకు రూ.20,359 కోట్లకు పైగా రుణాలు అందిస్తూ, ఎస్‌హెచ్‌జీ రుణాల పంపిణీలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ చార్జీల మినహాయింపువల్ల రూ.20 లక్షల క్యాష్ క్రెడిట్ లోన్ తీసుకున్న ప్రతి సంఘానికి మూడేళ్లలో రు.93,500 వరకూ ఆర్థిక లబ్ధి కలుగుతుందని... యూనియన్ బ్యాంక్‌నుంచి లోను తీసుకున్న 1.75 లక్షల



సంఘాలకు ఏడాదికి 586.25 కోట్ల లబ్ధి కలుగుతుందని మంత్రి కొండపల్లి వెల్లడించారు. గత ప్రభుత్వం ఈ చార్జీల రద్దుపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని మంత్రి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఒక్కో కుటుంబం – ఒక్కో పారిశ్రామికవేత్త" లక్ష్య సాధనకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు.

# పాముకి రెండే నాల్కలు.. జగన్‌కి లెక్కలేనన్ని నాల్కలు!

- అరాచకానికి.. ఐదేళ్ల వైసీపీ పాలన నిలువుటద్దం
- జగన్‌ది 'రూల్ ఆఫ్ ఫియర్'.. కూటమిది 'రూల్ ఆఫ్ లా'
- రాజధాని విషయంలో జగన్ ఊసరవెల్లి
- ఇప్పుడు 'మావిగన్' పేరిట కొత్త డ్రామా
- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ధ్వజం

మంగళగిరి (చైతన్య రథం): వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాజా ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2019–24 మధ్య ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకాలకు, దోపిడీకి, అక్రమాలకు, దౌర్జన్యాలకు ఆ పార్టీ పేటెంట్ హక్కులు పొందిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే రాజకీయ ప్రేరేపిత ఉగ్రవాదానికి జగన్ తెరలేపారని బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరోపించారు. నాణ్యత లేని మద్యంపై ప్రశ్నించినందుకు ఓం ప్రకాష్ అనే వ్యక్తిని దారుణంగా పొట్టనబెట్టుకున్నారని, కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో 16మంది ప్రాణాలు కోల్పోతే నాటి ముఖ్యమంత్రి జగన్ కనీసం స్పందించలేదని, బాధితులను పరామర్శించలేదని గుర్తు చేశారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు విద్యార్థి అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి తగులబెడితే, దాన్ని సూసైడ్‌గా చిత్రీకరించేందుకు స్థానిక వైసీపీ నాయకత్వం ప్రయత్నించిందని, ప్రజలు తిరగబడితేనే అది హత్యగా తేలిందని, అయినా ఏ ఒక్క అధికారిపైనా చర్యలు తీసుకోలేదని నిలదీశారు. మాస్క్ పెట్టుకోలేదన్న నెపంతో పోలీసులు హింసించడంతో చీరాలలో కిరణ్ కుమార్ అనే యువకుడు చనిపోయాడని, మాస్కులు ఇవ్వమని అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను సస్పెండ్ చేయడమే కాకుండా పిచ్చోడి ముద్ర వేసి వైజాగ్ నడిరోడ్డుపై చేతులు కట్టేసి హింసించారని గుర్తు చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన దళిత డ్రైవర్‌ను హత్య చేసి శవాన్ని ఇంటికే డోర్ డెలివరీ చేస్తే, జగన్ ఆయనను బహిరంగ సభల్లో పక్కన పెట్టుకుని తిరిగారని, "అధికార పక్షం, పోలీసుల కుమ్మక్కు వల్లే అనంతబాబుకు డిఫాల్ట్ బెయిల్ వచ్చింది" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని జగన్ మర్చిపోయారా? అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో అబ్దుల్ రసూల్ కుటుంబం వైసీపీ నేతల ఒత్తిడి, పోలీసుల వేధింపులు తట్టుకోలేక రైలు కింద పడి చనిపోయినా స్పందించని జగన్‌కు, ఇవాళ శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. చట్టాలను చుట్టాలుగా మార్చుకుని దౌర్జన్యకాండ సాగించిన వైసీపీ నాయకులను కాపాడిన చరిత్ర జగన్‌దని, ఐదేళ్లపాటు రక్తం ఏరులై పారించిన వారు ఇవాళ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని మండిపడ్డారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో "రాజకీయ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని" నడిపిన జగన్, ఈ రోజు రాష్ట్రంలో భయాందోళనలు (రూల్ ఆఫ్ ఫియర్) ఉన్నాయంటూ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. నాడు విపక్షాల గొంతు నొక్కిన జగన్, నేడు హెలికాప్టర్లలో పర్యటనలు చేస్తూ సభలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం ఎక్కడైనా అడ్డుకుందా? అని ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి తెలుగుదేశం నాయకులను అక్రమ కేసులతో వేధించి జైళ్లకు పంపిన చరిత్ర జగన్‌దని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు పర్యటనలకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారని, పల్నాడు వెళ్లకుండా ఆయన ఇంటి గేట్లకు పోలీసులు తాళ్లు కట్టారని ఆరోపించారు. అప్పటి మంత్రి జోగి రమేష్ వందల మంది రౌడీ షీటర్లతో చంద్రబాబు నివాసంపైకి దాడికి వస్తే జగన్ వారించకపోగా వెనుక ఉండి ప్రోత్సహించారని, తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై వైసీపీ రౌడీ మూకలు మూడు గంటల పాటు విధ్వంసం సృష్టిస్తే పోలీస్ యంత్రాంగం కళ్లకు గంతలు కట్టుకుందని, ఆ దాడిని సమర్థిస్తూ జగన్ ప్రెస్ మీట్ పెట్టడం అరాచకత్వానికి పరాకాష్ట అని అన్నారు. తమ పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజును అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ఉపయోగించి కొట్టారని, ఐదేళ్ల పాటు ఆయన సొంత రాష్ట్రంలో అడుగు పెట్టలేనంత భీకరమైన పాలన సాగించారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను బట్టబయలు చేస్తున్నారనే కక్షతో మీడియా సంస్థల యాజమాన్యాలపై రాజద్రోహం కేసులు పెట్టి వేధించారని, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి రథాన్ని తగులబెడితే "పోతే పోయింది, కొత్త రథం చేయిస్తాం" అంటూ జగన్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని, శ్రీరామచంద్రుడి విగ్రహం తల నరికిన దుర్మార్గమైన సంఘటన కూడా జగన్ పాలనలోనే జరిగిందని, ఇది రాష్ట్ర చరిత్రకే సిగ్గుచేటని అన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులపై దాడులు జరిగినా నాటి ప్రభుత్వం ఒక్కరినైనా అరెస్ట్ చేయలేదని, చట్టాన్ని చుట్టాలుగా మార్చుకుని రాజ్యాంగాన్ని అవహేళన చేసిన వైసీపీకి భిన్నంగా నేడు రాష్ట్రంలో చట్టబద్ధమైన



పాలన సాగుతోందని, అందుకే ఓడిపోయినా జగన్ స్వేచ్ఛగా పర్యటనలు చేయగలుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్ తన గత పాపాలను గుర్తు తెచ్చుకుని మాట్లాడాలని హితవు పలికారు.

రాష్ట్ర ప్రజలు అపారమైన మెజారిటీతో కూటమి ప్రభుత్వానికి విజయాన్ని అందించింది పేదవాడి కన్నీళ్లు తుడిచి భరోసా ఇచ్చేందుకేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నేడు రాష్ట్రంలో 'రూల్ ఆఫ్ ఫియర్' లేదని, కేవలం 'రూల్ ఆఫ్ లా' మాత్రమే నడుస్తోందని, ఆ భయం జగన్‌కు, వైసీపీ నేతలకు మాత్రమే పట్టుకుందని ఎద్దేవా చేశారు. విజయవాడలో సాయికృష్ణకు సంబంధించిన అంశం చంద్రబాబు దృష్టికి రాగానే తక్షణమే స్పందించి బాధితులను పిలిపించి, ప్రత్యేక దర్యాప్తు బృందంతో కేసును వేగవంతంగా ఛేదించారని అన్నారు. సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయడానికి వస్తే జగన్ తన అధికార బలంతో 200 మంది పోలీసులను కర్నూలు నడిబొడ్డున కాపలా పెట్టి, వైసీపీ కార్యకర్తలను పోగుచేసి రెండు రోజుల పాటు సీబీఐని అడ్డుకున్న చరిత్ర గుర్తు చేశారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారాలను, ప్రజల ఆస్తులను లాక్కున్నారని, ప్రజాప్రతినిధులు కమిషన్లు, లంచాలు అడగడం వల్లే 'జాకీ' లాంటి ప్రతిష్ఠాత్మక పరిశ్రమలు రాష్ట్రం వదిలి పారిపోయాయని, జగన్ తరిమేసిన పరిశ్రమలను చంద్రబాబు మళ్లీ రప్పిస్తున్నారని, దానికి నిదర్శనం 'హీరో' పరిశ్రమ తిరిగి రావడమని పేర్కొన్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 'విజిటింగ్ రెసిడెంట్' మాత్రమేనని, అత్యధిక కాలం కర్ణాటకలోనే నివాసం ఉంటారని, ప్రజలు మర్చిపోతారనే భయంతో వచ్చినప్పుడల్లా కులం, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.

రాజధాని అమరావతి గురించి జగన్ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని దుయ్యబట్టారు. 2014లో అమరావతికి అనుకూలమన్న జగన్, 2019 ఎన్నికల ముందు బొత్సా, ఉమ్మారెడ్డి, రోజా, వెల్లంపల్లితో ఇక్కడే రాజధాని ఉంటుందని చెప్పించి ఓట్లు వేయించుకుని, ఆ తర్వాత వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. అమరావతిని మార్చొద్దని పోరాడిన 3000 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని, వేడుకున్న మహిళలను పోలీసులు బూటుకాళ్లతో తన్నించిన అమానుషాన్ని ప్రజలు మర్చిపోలేరని, జగన్ ముఖ్యమంత్రిగా వందల మంది పోలీసుల పహారాతో, పరదాలు కట్టుకుని అసెంబ్లీకి వెళ్లిన భయస్తుడని ఎద్దేవా చేశారు. వైసీపీ తప్ప కూటమి పార్టీలతో పాటు సీపీఐ, సీపీఎం కూడా మొదటి నుంచి అమరావతికే అనుకూలమని, ఎన్నికల్లో కూటమికి 164 సీట్లు ఇచ్చి జగన్ పార్టీని 11 సీట్లకు పరిమితం చేయడమే ప్రజా తీర్పు అని అన్నారు. 2019–24లో మూడు రాజధానులంటూ, విశాఖే రాజధాని అంటూ ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు విశాఖను వదిలేసి ఉత్తరాంధ్ర వాసులకూ వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. అమరావతికి, సొంత తల్లికి వెన్నుపోటు పొడవడం, బాబాయ్‌ని చంపిన వారికి రక్షణ కల్పించడం జగన్ రక్తంలోనే ఉందని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం చేసి అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై స్పందిస్తే తప్పులేదని, కానీ విధ్వంసం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ చూస్తే ఆ కుట్రలను కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందని స్పష్టం చేశారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు కుటుంబం ప్రజలకు దానం చేసిన స్థలాన్ని కూడా వదలకుండా వైసీపీ నేతలు కబ్జా చేసి పార్టీ ఆఫీస్ కట్టారని, కబ్జాకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుని ఆ భూమిని తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. రూ.3,470 కోట్ల లిక్కర్ కుంభకోణంపై విచారణ వేగంగా జరుగుతుండటంతో, కారుమూరి నాగేశ్వరరావు, రాజ్ కసిరెడ్డి వంటి వారి పాత్రలు బయటపడటంతో వైసీపీ నాయకత్వం పోలీసు అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తోందని ధ్వజమెత్తారు. సాయికృష్ణ కేసులో ప్రభుత్వం వేగంగా స్పందిస్తే అభినందించాల్సింది పోయి అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం తల నరికినప్పుడు స్పందించని జగన్, ఇవాళ 'హే రామ' అంటూ నీతులు పలుకుతున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో వ్యాపారాలను బెదిరించి లాక్కున్న చరిత్ర వైసీపీదని, కూటమి ప్రభుత్వంలో అవినీతిపరులు, కబ్జాదారుల ఆటలు సాగవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

# హిందూమతంపై జగన్ కుట్ర

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు భారత రాజ్యాంగం అనుమతించదు
- జగన్ ప్రెస్ మీట్ -పాత సినిమా కొత్త రిలీజ్..
- దళిత డ్రైవర్ శవాన్ని డోర్ డెలివరీ చేయించి సాయికృష్ణ మృతిపై మొసలి కన్నీరు
- అవును జగన్... జనం పిచ్చోళ్లు కాదు..
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో హిందూమతాన్ని బలహీనపరచే కుట్రకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాన పెడుతున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం తాడేపల్లి ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జగన్‌రెడ్డి చేసిన డిమాండ్‌పై మంత్రి ఆక్షేపణ తెలిపారు. హిందూమతం నుంచి వలసలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తూ జగన్‌రెడ్డి తనదైన హైందవ వ్యతిరేకతను స్పష్టంగా వెల్లడించుకున్నారని మంత్రి స్పష్టం చేశారు. హిందూమతాన్ని వీడిన వారికి రిజర్వేషన్లు కల్పిస్తే ఉత్పన్నమయ్యే పరిణామాలు ఆందోళనకరంగా ఉంటాయని, క్రమేణా హైందవ మతం బలహీన పడుతుందనే వాస్తవాన్ని ప్రజలు గమనించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ ఇందుకు వ్యతిరేకమని మంత్రి స్పష్టం చేశారు.

### జగన్ డిమాండ్- రాజ్యాంగ విరుద్ధం

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ కల్పించాలన్న జగన్‌రెడ్డి డిమాండ్ అంబేద్కర్ విరచిత భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. క్రైస్తవ మతంలోకి మారిన ఒక పాస్టరు తన ఎస్సీ గుర్తింపును కోల్పోయినట్లు ఇటీవల రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు కల్పించడం హిందూమతం నుంచి ఇతర మతాల్లోకి వలసలను ప్రోత్సహించినట్లవుతుందని, ఇది అవాంఛనీయమని మంత్రి అన్నారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు డిమాండ్ చేయడం జగన్ రాజకీయ కుట్రకు అద్దంపడుతోందని మంత్రి వ్యాఖ్యానించారు.

### పాత సినిమా- కొత్త రిలీజ్

బుధవారం జగన్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్ 'పాత సినిమా– కొత్త రిలీజ్.. ఆదని బొమ్మ' అన్న చందంగా ఉందని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో 11 సీట్లకు పతనమైనా జ్ఞానోదయం కలగని జగన్‌రెడ్డి ప్రతిసారీ చెప్పిందే చెప్తూ పాత్రికేయులకు, ప్రజలకు విసుగు పుట్టిస్తున్నారని, కొత్తగా చెప్పే సంగతులు లేకపోవడంతో దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్ అంశాన్ని రాజకీయ కుట్రతో తెరపైకి తెచ్చారని మంత్రి వ్యాఖ్యానించారు.



### దెయ్యాలు కూడా సిగ్గుపడతాయి

రాష్ట్రంలో 'రూల్ ఆఫ్ ఫియర్' నెలకొన్నదంటూ 'న్యాయం, ధర్మం' గురించి జగన్‌రెడ్డి మాట్లాడడం చూసి దెయ్యాలు కూడా సిగ్గుతో తల దించుకుంటాయని మంత్రి అన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును నిస్సిగ్గుగా పక్కన కూర్చోబెట్టుకొని ఊరేగిన మాజీ సీఎం జగన్‌రెడ్డి.. సాయికృష్ణ మృతిపట్ల మొసలి కన్నీరు కారుస్తుంటే రాజకీయ మురికి వాసన వస్తోందన్న మంత్రి సత్యకుమార్.. జగన్ కుట్రలను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌మీట్‌లో జగన్ చెప్పినట్లు జనం పిచ్చోళ్లు కాదని, రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలనూ, వాటినుంచి లబ్ది పొందడానికి జగన్‌లాంటి వారు చేస్తున్న కుటిల ప్రయత్నాలను అర్థం చేసుకుంటారని మంత్రి అన్నారు.

### మూర్ఖుల మనసు రంజింప లేము

విశాఖపట్నం, అమరావతి, కర్నూలులలో మూడు రాజధానులంటూ గత ఎన్నికల్లో ఆర్భాటం చేసిన జగన్‌రెడ్డికి ప్రజలు మాడు పగులగొట్టి 11 సీట్లతో రాజకీయ సమాధి కట్టినా ఆయనకు జ్ఞానోదయం కలగలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో మావిగన్ పేరుతో మళ్లీ మూడు రాజధానుల నినాదంతో బరిలోకి దిగుతానంటే కాస్తో కూస్తో మిగిలిన రాజకీయ అస్థిత్వానికి తానే సమాధి కట్టుకుంటారని మంత్రి స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యతో అమరావతిపట్ల తన వ్యతిరేకతను బహిరంగం చేసుకున్నారని మంత్రి ధ్వజమెత్తారు. మూర్ఖుల వైఖరిని మార్చలేమని మంత్రి అన్నారు. 'రూల్ ఆఫ్ లా' ఉన్నప్పుడు అరాచకాలు చేసేవారిలో మాత్రమే 'రూల్ ఆఫ్ ఫియర్' ఏర్పడుతుందని, రోజులు గడిచేకొద్దీ పలువురు వైసీపీ నాయకుల్లో భయంతో కూడిన వణుకు ఏర్పడుతోందని, జగన్ వ్యాఖ్యల్లో ఇది బయటపడిందని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. జగన్ ఐదేళ్ల పాలనలో పలు అక్రమాలకు పాల్పడినవారంతా 'రూల్ ఆఫ్ లా' ప్రకారం మూల్యం చెల్లించుకోక తప్పదని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు.

# విజయ్ కష్టానికి తగ్గ ప్రతిఫలం!



- వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టడంలో విజయ్ పాత్ర కీలకం
- అయ్యన్న వారసుడిగా కాకుండా ఐటీడీపీ ప్రతినిధిగా గుర్తింపు
- చిన్న వయసులో పెద్దల సభకు పంపడం పెద్ద బాధ్యతే..
- చింతకాయల విజయ్ సన్మాన సభలో మంత్రి కొల్లు రవీంద్ర

నర్సీపట్నం (చైతన్య రథం): అసెంబ్లీ స్పీకర్, పార్టీలో అపారమైన సీనియర్ అయ్యన్న పాత్రుడి వలన విజయ్‌కి రాజ్యసభ వచ్చిందంటే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించనని, గత ఐదేళ్ళ ఐటీడీపీ ద్వారా చేసిన పోరాటానికి గుర్తింపే ప్రస్తుత గొప్ప అవకాశమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నర్సీపట్నంలో నిర్వహించిన చింతకాయల విజయ్ సన్మాన సభలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అతి చిన్న వయసులోనే పెద్దల సభకు వెళ్లిన వ్యక్తిగా చింతకాయల విజయ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. అదే సమయంలో అతి పెద్ద బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ.. "అయ్యన్న పాత్రుడు నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీ జెండాను జిల్లాలో ఎగరేశారు. ఏడుసార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా, స్పీకర్‌గా వ్యవహరించారు. అలాంటి కుటుంబం నుండి వచ్చినప్పటికీ.. ఒక సామాన్య కార్యకర్తగా విజయ్ కష్టపడ్డారు. తన కష్టాన్ని గుర్తించి, తన శ్రమను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈస్థాయి పదవి ఇచ్చారు. నిబద్ధతతో పని చేసినవారికి, పార్టీని నమ్ముకున్నవారికి ఎంతటి గౌరవమిస్తారో అయ్యన్న పాత్రుడి కుటుంబం ప్రత్యక్ష ఉదాహరణ. అయ్యన్న పాత్రుడికి అతి చిన్న వయసులోనే సీటు ఇచ్చి గెలిపించి మంత్రిగా అవకాశం కల్పించారు. రాష్ట్రంలో ఎవరు కష్టంలో ఉన్నా నేనున్నానంటూ ముందుండే మనిషి.. అయ్యన్న పాత్రుడు. నన్ను అరెస్టు చేసినప్పుడు ధైర్యం నింపారు. తెలుగుదేశం పార్టీలో ఉండే సీనియర్ నాయకునిగా పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న ఘనత అయ్యన్న పాత్రుడికే సాధ్యం. తెలుగుదేశం పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరిపైనా ఎన్నో బాధ్యతలున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ చరిత్రను మార్చేలా ఉన్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లులో విజయ్ భాగస్వామి కావడం అభినందనీయం. అత్యంత కీలకమైన సమయంలో రాజకీయ అరంగేట్రం చేసిన విజయ్.. భవిష్యత్తులో మరింతగా రాణిస్తారని భావిస్తున్నా" అన్నారు.


"2014–19 మధ్య జరిగినంత అభివృద్ధి గతంలో ఎప్పుడూ జరగలేదు. కానీ జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేసి, ప్రజల్లో కులం, మతం, ప్రాంతం పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చాడు. అధికారంలోకి వచ్చాక చేయాల్సిన కుట్రలు ఎన్నో చేశాడు. అలాంటి సమయంలో జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ సోషల్ మీడియా ద్వారా పార్టీ కూటమి అధికారంలోకి రావడంలో ఐటీడీపీ పాత్ర అత్యంత కీలకమైనది. అలాంటి ఐటీడీపీని ముందుండి నడిపించిన వ్యక్తి చింతకాయల విజయ్. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. అలాంటి సమయంలో ఒకవైపు అయ్యన్న పాత్రుడు, మరోవైపు విజయ్ జగన్‌రెడ్డికి చెమటలు పట్టించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఎన్నో కేసులు పెట్టి వేధించినా.. ఏమాత్రం వెనక్కి తగ్గకుండా జగన్ రెడ్డి కుట్రలన్నీ బయటపెట్టారు" అని గతాన్ని గుర్తు చేశారు.

"ఇప్పుడు కూడా జగన్‌రెడ్డి అవే కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రల విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. కులం, మతం, ప్రాంతం పేరుతో రాద్ధాంతం చేస్తున్నారు. గత ఐదేళ్ళ అమరావతి రైతుల్ని ముప్పు తిప్పలు పెట్టారు. రక్తాలు వచ్చినట్లు కొట్టారు. ఇప్పుడు మళ్లీ అమరావతిని ఉద్ధరిస్తామంటూ వెళ్లిన వైసీపీ నేతల్ని రైతులు తరిమితరిమి కొట్టారు. ఇప్పుడు మళ్లీ మావిగన్ అంటూ డ్రామాలాడుతున్నాడు. మూడు రాజధానులు అన్నందుకు 11 సీట్లకు పరిమితం చేశారు. మీ మావిగన్ ప్రతిపాదనతో ప్రజల్లోకి వెళ్లే వైసీపీ సున్నా కావడం తథ్యం" అని జోస్యం చెప్పారు.

"కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రమంతా అభివృద్ధి చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కాపాడుకున్నాం. భోగాపురం విమానాశ్రయం త్వరలో ప్రారంభించుకోబోతున్నాం. అనకాపల్లి జిల్లాకు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వచ్చింది. గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. రైల్వే జోన్ సాకారం చేశాం. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు ఇవ్వబోతున్నాం. మనం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే.. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుల చేతుల్లో పడి నాశనమవుతోంది. మళ్లీ అభివృద్ధి చేసుకోవడానికి సమయం పడుతోంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను గమనించండి.. ప్రభుత్వాలు కొనసాగితేనే స్థిరమైన అభివృద్ధి సాకారమవుతుంది. అందుకే వచ్చే రెండు మూడు పర్యాయాలు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలి. గతంలో ఏపీలో పెట్టుబడి అంటేనే భయపడే పరిస్థితి నుండి.. నేడు పరిశ్రమలు వెతుక్కుంటూ ఏపీకి వస్తున్నాయి. సుమారు 26 పాలసీలు తీసుకొచ్చాం. ఫలితంగా రెండేళ్లలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి. రాష్ట్రాన్ని బాగుచేసేది ఎవరో.. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నదెవరో ప్రజలు గుర్తించాలి" అని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు
## తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
### మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రకాశం /తూర్పునాయుడుపాలెం (చైతన్య రథం): రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై సంబంధిత అధికారులతో బుధవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరిగే బ్లాక్స్ స్పాట్ ప్రాంతాల్లో సూచిక బోర్డులు, భారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రైజ్ కాలేజీ, బాపూజీ కాలనీ, జరుగుమల్లి అడ్డ రోడ్డు, శానంపూడి వద్ద తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.



ఒక రాష్ట్ర భవిష్యత్తును అంచనా వేయాలంటే కేవలం మాటలను కాదు... నేలపై కనిపించే మార్పులను చూడాలి. ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పు, రోడ్లపై కనిపించే అభివృద్ధి, పరిశ్రమల రాక, యువతకు పెరుగుతున్న అవకాశాలు, రైతుకు అందుతున్న భరోసా... ఇవే ఒక ప్రభుత్వ పనితీరుకు అసలైన కొలమానాలు. గతంలో ఎన్నో ఆశలతో ఎదురుచూసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇప్పుడు అభివృద్ధి, ఆత్మగౌరవం అనే రెండు అంశాలు మళ్లీ చర్చలోకి వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రజల్లో మళ్లీ ఒక నమ్మకం ఏర్పడటానికి కారణం కూడా ఇదే. ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్-2047 లక్ష్యాల స్ఫూర్తితో... ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు స్వర్ణాంధ్ర-2047 దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆర్థికంగా బలమైన, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, సాంకేతికంగా ముందున్న రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.




# రెండేళ్ల నమ్మకం...

## అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులు




### అభివృద్ధికి తొలి మెట్టు... మౌలిక వసతులు

ఒక ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలంటే ముందుగా ఆ ప్రాంతంలోని రోడ్లను చూడాలి. గతంలో రాష్ట్ర రహదారుల పరిస్థితి దారుణంగా మారి ప్రయాణాలు కూడా ప్రజలకు ఇబ్బందిగా మారాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రూ.861 కోట్లతో 20,060 కిలోమీటర్ల రోడ్లపై గుంతల పూడ్చివేత పనులు చేపట్టింది. మరోవైపు రూ.2,500 కోట్లతో కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. విజయవాడ-మచిలీపట్నం మధ్య ఆరు వరుసల రహదారి వంటి ప్రాజెక్టులు రాష్ట్ర కనెక్టివిటీని మరింత బలోపేతం చేయనున్నాయి.




### అమరావతి...
### ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

ఒక రాష్ట్రానికి రాజధాని అనేది కేవలం పరిపాలనా కేంద్రం కాదు. అది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ రాజధాని విషయంలో అనిశ్చితిని ఎదుర్కొన్నారు. కానీ ఇప్పుడు అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహకారంతో అమరావతికి సంబంధించి కేంద్ర స్థాయిలో కీలక ముందడుగులు పడటం రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త ఆశలను కలిగిస్తోంది.




### పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ

ఒకప్పుడు ఉద్యోగాల కోసం యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అదే యువతకు రాష్ట్రంలోనే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంతో భారీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండేళ్లలో సుమారు రూ.23లక్షల కోట్ల పెట్టుబడులకు రాష్ట్రం వేదికగా మారడం ఏపీపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనం. 2025-26లో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెరుగుతోందనడానికి ఉదాహరణ.




### యువతకు అవకాశాలు...
### పరిశ్రమలకు కొత్త దారులు

ప్రతి కుటుంబంలో ఒక్కరైనా పారిశ్రామికవేత్తగా ఎదగాలనే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విశాఖపట్నం ఐటీ, డేటా హబ్‌లుగా రూపుదిద్దుకుంటోంది. భారీ స్థాయిలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు కావడం రాష్ట్ర సాంకేతిక భవిష్యత్తుకు పెద్ద ముందడుగు. అమరావతి క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు పడుతున్నాయి. కాకినాడలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, రాయలసీమలో సెమీ కండక్టర్, డిఫెన్స్, ఆటోమొబైల్ రంగాల అభివృద్ధి... ఇవన్నీ ఏపీని పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా మారుస్తున్నాయి. శ్రీసిటీలో LG, క్యారియర్ వంటి అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అనకాపల్లి, సత్యసాయి జిల్లాల్లో భారీ పరిశ్రమలు రావడం ద్వారా వేలాది ఉద్యోగావకాశాలు ఏర్పడనున్నాయి.



### గ్రామీణ ఆంధ్ర అభివృద్ధికి కొత్త ఊపు

అభివృద్ధి అంటే కేవలం నగరాలకే పరిమితం కాకూడదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయి. 'పల్లె పండుగ' ద్వారా గ్రామీణ రోడ్ల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, 4జీ నెట్‌వర్క్ సౌకర్యాలు కల్పించడం వంటివి జరుగుతున్నాయి. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

### రైతుకు భరోసా... సాగుకు కొత్త ఊపిరి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రైతు పాత్ర ఎంతో కీలకం. అందుకే సాగునీటి రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. హంద్రీ-నీవా కాలువ పనులను పూర్తి చేసి కుప్పానికి కృష్ణా జలాలు అందించడం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, వెలిగొండ, నేరడి బ్యారేజీ, చింతలపూడి వంటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం ద్వారా రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై రూ.24 వేల కోట్లకు పైగా ఖర్చు చేయడం, సాగునీటి సంఘాల పునరుద్ధరణ వంటి చర్యలు రైతుల్లో కొత్త ఆశలు కలిగిస్తున్నాయి.



కుప్పంలో కృష్ణమ్మకు
సీఎం చంద్రబాబు జలహారతి

### రెండేళ్లలో మారిన దిశ...
### పెరిగిన నమ్మకం

ఒక ప్రభుత్వం విజయాన్ని కేవలం పథకాల సంఖ్యతో కొలవలేం. ప్రజల మనసుల్లో ఏర్పడిన నమ్మకంతో కొలవాలి. గతంలో అభివృద్ధి ఆగిపోయిందనే భావనలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు మళ్లీ పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతోంది. యువతకు ఉద్యోగాలు కావాలి, రైతుకు భరోసా కావాలి, మహిళలకు సాధికారత కావాలి, రాష్ట్రానికి పెట్టుబడులు కావాలి... ఈ అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ఒక యువకుడిగా నేను చూస్తున్న మార్పు ఇదే... రెండేళ్లలో కేవలం పాలన మారలేదు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై నమ్మకం కూడా తిరిగి వచ్చింది.



**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు

## విశాఖలో పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం తూర్పు (చైతన్యరథం): వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 21వ వార్డు చినవాల్తేరు చాకలిపేటలో ఉన్న లభిదారులకు ఎన్టీఆర్ భరోసా పెంక్షన్స్ పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ... ఖచ్చితంగా 1వ తేదీన పెదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం జరుగుతుందని, గత వైసీపీ ప్రభుత్వంలో వృద్దులకు రూ.3,000 మాత్రమే ఇచ్చేవారని, వికలాంగులకు రూ.4000 మాత్రమే ఇచ్చేవారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్దులకు, వితంతువులకు రూ.1000 పెంచి రూ.4,000 ఇవ్వడం జరిగిందని, ఎన్నికల ముందు మాట ఇచ్చిన మాటను 80% పూర్తి చేశామని మరో 20% చేయవలసిన సంక్షేమ అతి త్వరలో పూర్తి చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమలు శరవేగంగా జరుగుతున్నాయని ఆ ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని అని ప్రజలను ఉద్దేశించి మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీతల అమరేంద్ర, బైరెడ్డి పోతన రెడ్డి, మద్ది శివరెడ్డి, మూర్తి యాదవ్, విశాఖ తూర్పు జోన్ జీవీఎంసీ జోనల్ కమీషనర్ శివప్రసాద్ సచివాలయం సిబ్బంది మరియు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అర్హుల ఇంటికే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**●8వ డివిజన్‌లో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు పంపిణీ**




రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సామాజిక భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 8వ డివిజన్‌లో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అభివృద్ధి మరియు సంక్షేమం రెండు సమాంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమి జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి, వై. శ్రీను, కో-క్లస్టర్ వర్రే వినయ్ గాంధీ, బత్తుల కిరణ్ బాబు, అక్కిరెడ్డి ప్రసాద్, బాషా లిమ్రా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పాలనలో అర్హులందరికీ పింఛన్లు

**● ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే కూటమి లక్ష్యం**

**●లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అందజేసిన కుడుపూడి సత్తిబాబు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతినెలా ఒకటో తేదీన అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను అందజేస్తోందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. బుధవారం ఉదయం 6 గం.ల నుండి రాజమహేంద్రవరం నగరంలోని మూడవ వార్డు పరిధిలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీలో దేశానికే ఆదర్శంగా ఏపీ : మంత్రి వాసంశెట్టి



అవనిగడ్డ (చైతన్యరథం): మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్లు అవనిగడ్డ పట్టణంలోని సీతయా లంకలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జూలై నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ.2,711 కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై నెలకు గానూ 62,19,648 మందికి పింఛన్లు అందించనున్నట్లు తెలిపారు. కొత్తగా మంజూరైన 7,792 మంది వితంతు లబ్ధిదారులకు జూలై 1న పింఛన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పింఛన్ల కోసం రూ.68,598.44 కోట్లు ఖర్చు చేశామన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్లను విడుదల చేస్తున్నామని వెల్లడించారు. 2014-19లో పింఛన్ ను రూ.2 వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే అని అన్నారు. నేడు రాష్ట్రంలో సామాజిక పింఛన్ ద్వారా లబ్ధిదారులకు రూ.4 వేలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని వెల్లడించారు. తాను అధికారంలోకి వస్తే పింఛన్ను రూ.2 వేలు నుంచి రూ.3 వేలు చేస్తానని చెప్పి.. జగన్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నాడని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పింఛన్ పంపిణీ విధానంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

## పేదలందరికీ అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి అనిత



పాయకరావుపేట (చైతన్యరథం): పేదలందరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేటలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ లబ్దిదారులకు రూ.4 వేలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి సమపాళ్లలో రంగరించి పాలన సాగిస్తున్నారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాన్ని ఐటీకి చిరునామాగా మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్ల అభివృద్ధికి రూ.కోట్ల నిధులను వెచ్చిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పాయకరావుపేటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హోంమంత్రి వెంట కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ రెడ్డి చిట్టిబాబు, మండల శాఖ అధ్యక్షుడు ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్రలో భారీ పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. బుధవారం విజయనగరం నగరపాలక సంస్థలో వీఎన్ఆర్డీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. గత వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిందని అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. ప్రజలు జగన్ పాలనలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని వారు చెప్పారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎద్దేవా చేశారు. ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. బుధవారం విజయనగరం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు అసెంబ్లీ సాక్షిగా రాజధానిగా అమరావతికి మద్దతు పలికి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చి, ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత, స్థాయి జగన్కు లేదని, ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి చంద్రబాబులాంటి పెద్దల వద్ద ప్రజలకు మెరుగైన పాలన ఎలా అందించాలో తెలుసుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం చట్టాలను గౌరవిస్తుందన్నారు.

## పెన్షన్ పంపిణీ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనం

**●కృష్ణవరం, గెద్దనాపల్లి గ్రాయిన్ పునర్నిర్మాణానికి రూ.70 లక్షల ప్రతిపాదన: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ (చైతన్యరథం): పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకే ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఆధారం లేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నెలనెలా ఒకటో తేదీనే ఇంటికే పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. బుధవారం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బోదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. కొత్తగా మంజూరైన మురు దుర్గబాబు, కామన కరుణావతి తదితరులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎన్టీఆర్ హయాంలో రూ.30తో మొదలైన పెన్షన్ పథకం నేడు చంద్రబాబు నాయకత్వంలో వృద్ధులు, వితంతువులకు రూ.4000, దివ్యాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10000 నుంచి రూ.15000 వరకు అందుతోంది. ఇది కేవలం ఆర్థిక సాయం కాదు. అభాగ్యులకు జీవితంపై భరోసా. మందులకు, నిత్యావసరాలకు ఈ సొమ్మే ఆధారం అవుతోందని లబ్దిదారులు స్వయంగా చెబుతున్నారు. పెన్షన్ పంపిణీని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కారణం ఒక్కటే: ప్రజలతో సత్సంబంధాలు. ఫైళ్లలో కాదు, గడప వద్దే పాలన కనిపించాలన్నది కూటమి విధానం. పెన్షన్ పంపిణీ అనంతరం 30 ఏళ్ల నాటి శిథిలావస్థలో ఉన్న కృష్ణవరం, గెద్దనాపల్లి గ్రాయిన్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు.

## అభివృద్ధి ,సంక్షేమం కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ఓవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం సమపాళ్లలో సాగుతున్నాయని కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం ఇసుకపాళెంలో ప్రభుత్వం ప్రష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదల సేవలో కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కూటమి నాయకులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు వద్దకు శాసనసభ్యులు వెళ్లేలా ప్రజాసేవలో కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యే వారి నియోజకవర్గంలో ఓగ్రామంలో తిరిగి ఆగ్రామ సమస్యలు తెలుసుకుని ప్రజలతో మమేకం అవుతారన్నారు. తాను ప్రతి నెల ఒకటిన నియోజకవర్గంలో ఓ గ్రామంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతోందన్నారు. ఇసుకపాలెంలో ఒకే ఇంట్లో ముగ్గురు ఆడపిల్లలు ఉంటే ముగ్గురికి తల్లికి వందనం మంజూరైందన్నారు. అలాగే ఏడాదికి మూడు సిలిండర్లు కూడా అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఒకే కుటుంబంలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లతో పాటు దివ్యాంగు పెన్షన్లు కూడా గ్రామంలో అందుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వము పేదల ప్రభుత్వమన్నారు. రాబోవు రోజుల్లో కొత్త పింఛన్లు కూడా అందజేయబోతున్నామన్నారు. త్వరలో పేదలకు పక్కా ఇల్లు ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు.

## వేమూరులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తోందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. బుధవారం పెసర్లంక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ అందజేసిన ఆయన... ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జీలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. బుధవారం కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని 24వ డివిజన్ పద్మనాభనగర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అవ్వలు, తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందించడం సంప్రదాయంగా మారిందన్నారు. గతంలో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ జరిగేది, ప్రస్తుతం ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధుల వరకు అందరూ నేరుగా ప్రజల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు కూడా ఆలస్యం లేకుండా అందుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతతో వ్యవహరిస్తోందని చెప్పారు. అర్హత ఉన్నప్పటికీ ఇంకా పింఛన్లు అందని నిరుపేదల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారని, అర్హత నిర్ధారణ పూర్తయ్యాక వచ్చే విడతలో వారికి కూడా పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కుట్రలు ఫలించవు... తెలుగుజాతి గర్వపడేలా అమరావతి

● జగన్‌పై మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




మైలవరం (చైతన్యరథం): వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా తెలుగుజాతి గర్వపడేలా అమరావతి నిర్మాణం కొనసాగుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గొల్లపూడిలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిపై విషం చిమ్ముతూ జగన్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌తో గొడ్డలి పార్టీ దుకాణం పూర్తిగా బంద్ అయిందని, ఇప్పటికైనా వైసీపీ నేతలు కళ్లు తెరవాలని సూచించారు. అమరావతే రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ, అనంతరం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిందని విమర్శించారు. విధ్వంసాల పాలన, పరదాల పాలనతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. అమరావతి రైతులు, మహిళలపై వైసీపీ ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఆ పార్టీని 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రవ్యాప్తంగా సమతుల అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థలు, డేటా సెంటర్లు రావడంతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా ఎదుగుతోందని, రాయలసీమలో తయారవుతున్న వాహనాలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విధ్వంసాలు, గొడ్డలి వేట్లు, డోర్ డెలివరీల ప్రచారం, గులకరాయి నాటకాలే వైసీపీ పాలనకు గుర్తుగా మిగిలాయని ఎద్దేవా చేశారు. అమరావతిపై దాడి చేయాలనుకున్న మారీచులను ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. అసత్య ప్రచారాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రజలు వాటిని నమ్మడం లేదన్నారు. నేడు జగన్ వల్లెవేస్తున్న న్యాయం, ధర్మం అనే పదాలకు వైసీపీ డిక్షనరీలో చోటు లేదని దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : గుత్తికొండ



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, క్యాన్సర్ బాధితులు, మంచాన పడిన రోగులు తదితర బలహీన వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. బుధవారం మంగళగిరి నియోజకవర్గంలోని 10వ క్లస్టర్ పరిధిలోని 17,18,19,20,24 మరియు 8వ వార్డుల ఆంజనేయ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నేను పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో మొత్తం రూ.68,598.44 కోట్లను లబ్ధిదారులకు అందజేసింది. పేదల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ, ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమాన్ని చేర్చడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సుపరిపాలనకు నిదర్శనం.

## పేదల గడప వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

●సంక్షేమ పాలనలో కూటమి ప్రభుత్వం దేశానికే ఆదర్శం : రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కార్యక్రమం బుధవారం జి.కొండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయం నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ సొమ్మును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు స్వయంగా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలనకు ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నేరుగా అందేలా సమర్థవంతమైన పాలన అందిస్తోందని పేర్కొన్నారు.

## వైసీపీ నాయకులకు సంక్షేమానికి అర్థం తెలుసా ?

●ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): పేదలకు అందాల్సిన పథకాలకు కోతల పెట్టిన వైసీపీకి సంక్షేమం అంటే అర్థం తెలుసా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ, మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక 12, 13వ వార్డుల్లో నిలావోపేట, సంగడిగుంట ప్రాంతాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే 66 వేల కోట్ల రూపాయల విలువైన పెన్షన్లు అందించినట్లు తెలిపారు. ఈ నెలలో నూతనంగా గుంటూరు నగరంలో 47 పెన్షన్లు మంజూరు చేశామన్నారు. సూపర్ సిక్స్‌లు సూపర్ హిట్‌గా అమలు పరిచామని తెలిపారు. కనీసం ప్రజలలో అడుగుపెట్టడానికి కూడా ధైర్యం లేని వైసీపీ నేతలు మీడియా ముందు మాత్రం పిచ్చి ప్రేలాపనలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడటం కూడా చేతకాదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మేమున్నామనే భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ పాలనలో అమ్మ ఒడి పేరిట చదువుకునే పిల్లల్లో కేవలం ఇంట్లో ఒక్కరిని మాత్రమే అర్హులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చేయి చూపించారన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒకటో తేదీ వచ్చిందంటే పింఛన్ల పండుగేనని తెలిపారు. ఏపీలో మొదటి నుంచి పింఛన్ల పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచామని, ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు.

# సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● గుంటూరు పశ్చిమలో 21వేల మందికి రూ.9 కోట్లకుపై పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ గౌతమీ నగర్‌లో బుధవారం నిర్వహించిన "పేదల సేవలో" కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై స్పందనలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నెలా ఒకటో తేదీ కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమితమైన లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తారని తెలిపారు. అలాంటి వారికి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు నిజమైన ఆపన్నహస్తంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గౌతమీనగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారునికి పెన్షన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా భాగస్వాములై సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా గౌతమీ నగర్‌కు చెందిన ఇద్దరు మహిళలకు కొత్తగా వితంతు పెన్షన్లు మంజూరు చేసినట్లు గళ్ళా మాధవి వెల్లడించారు. భర్తలు మరణించిన అనంతరం వారు అందుకుంటున్న పెన్షన్లను భార్యల పేర్లపై కొనసాగిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే ఈ నెల 19 మందికి కొత్త వితంతు పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి నెలా 21 వేల మందికి పైగా లబ్ధిదారులకు రూ.9 కోట్లకు పైగా వ్యయంతో సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని 12వ వార్డు అంబేద్కర్ కాలనీలో గల హోసన్నా చర్చి వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీవీ లబ్ధిదారులను కలుసుకుని, వారికి స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తామని ఆయన పేర్కొన్నారు. తమ వద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, చీఫ్ విప్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు ఓ వరం

**● జగ్గయ్యపేటలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసాగా నిలుస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డు రంగస్వామి బజారులో ఈరోజు ఉదయం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని స్వయంగా వారి చేతికి అందజేశారు. ప్రతి లబ్ధిదారుని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసాతో ప్రతి గడపలో ఆనందం... ప్రతి కుటుంబానికీ భరోసా!

**● ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం... మాటలతో కాదు... చేతలతో నమ్మకాన్ని గెలుచుకుంటున్నాం : విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



విజయవాడ (చైతన్యరథం): పేద, బలహీనవర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ పథకం ద్వారా ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పింఛన్ అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ రాజా హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... "ఎన్టీఆర్ భరోసాతో ప్రతి గడపలో ఆనందం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నామన్నారు. సంక్షేమం అంటే ప్రచారం కాదనీ,బాధ్యత అని తెలిపారు. ప్రజల చెంతకు చేరినప్పుడే సంక్షేమానికి నిజమైన విలువ ఉంటుందని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, నమ్మకమే తమకు అతిపెద్ద బలమని పేర్కొంటూ, "ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే మా రాజకీయానికి అర్థం అని చెప్పారు. మాటలతో కాదు, చేతలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నామని పేర్కొన్నారు.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి ఇంటి ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని చిన్ని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమాభిమానాలు తమపై మరింత బాధ్యతను పెంచుతున్నాయన్నారు. "తన పై ఆశీర్వాదం ఉన్నంత వరకు ప్రజాసేవలో నా స్పీడ్ తగ్గదనీ, ప్రజల కోసం ప్రజల మధ్యే ప్రజలతోనే తన ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీ కేశినేని చిన్ని పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గడప వద్దకే చేరుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఢ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు మల్లె ఈశ్వర,రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యాదర్శి ఎండీ ఫతుల్లాఫ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుభాసీ కిరణ్, దుర్గ గుడి ధర్మకర్త మండలి సభ్యులు సుభాసీ సరిత తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డగా కష్టాల్లో సహాయంగా ఉంటా : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల

**●గుడివాడ 6వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ... ఇంటింటికీ వెళ్లి అందజేత**



గుడివాడ (చైతన్యరథం): మీ ఇంటి బిడ్డగా అందుబాటులో ఉంటూ, కష్టాల్లో సహాయంగా ఉంటానని ప్రజానీకానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. గుడివాడ పట్టణంలోని 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారుడిని 'నమస్తే, బాగున్నారా' అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేకు ఆశీస్సులు అందించారు. పలుచోట్ల ఎమ్మెల్యే సరదా మాటలతో లబ్ధిదారులు, కూటమి నేతల్లో నవ్వులు పూయించారు. పర్యటనలో భాగంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ఎన్టీఆర్ భరోసా పింఛన్ అంటే పేదలకు నెలవారీ భరోసా అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటికే అందిస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రతి పైసా అవినీతి లేకుండా లబ్ధిదారుడి చేతికి చేరడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలంతా అండగా నిలవాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, నాయకులు గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహనరావు, సయ్యద్ జబీన్, దేవరపల్లి కోటి, ఏడుకొండలు, షణ్ముఖ రెడ్డి, 6వ వార్డు నాయకులు విష్ణుమూర్తుల ద్వారక, పిచ్చేటి రాజేశ్వరరావు, విశ్వనాథ్ నాగేశ్వరరావు, పల్లారావు, విష్ణు ప్రసాద్, నీలవేణి, నారాయణ, బుల్లయ్య, గీత, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెలలో 20 ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలు ప్రారంభం

**●మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**



అమరావతి (చైతన్యరథం): ఈ నెలాఖరు లోపు రాష్ట్రంలో 20 ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలు ప్రారంభించనున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయం ఎదురుగా ఉన్న 3వ బ్లాక్ లోని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాల్టీల కమిషనర్లతో బుధవారం ఉదయం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. ప్రాసెసింగ్ కేంద్రాలకు కావలసిన స్థలాలు, వాటి నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, మిషనరీ, విద్యుత్ సదుపాయం, పవర్ లోడ్, డిపాజిట్ అమౌంట్, విద్యుత్ కనెక్షన్, అప్రోచ్ రోడ్లు, నీటి సదుపాయం... వంటి మౌలిక సదుపాయాలపై వారికి పలు సూచనలు చేశారు. వాటికి సంబంధించిన అన్ని వివరాలను రెండు, మూడు రోజుల్లో తమకు పంపమని కోరారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఏజన్సీలతో సమన్వయం చేసుకుని, పనులు త్వరితగతిన అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషనరీకి సరిపడ కాంపౌండ్ వాల్ లేకుండా పనులు ప్రారంభించలేమని, అందువల్ల ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా నిర్మించాలన్నారు. ఈ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించవలసిన బాధ్యత యూఎల్‌బీ(అర్బన్ లోకల్ బాడీ)లదేనని చెప్పారు. 70 కేంద్రాలలో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చైర్మన్ చెప్పారు. ఈ విషయంలో రీజినల్ డైరెక్టర్లు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రతి యూఎల్బీ నుంచి కొంత మంది సిబ్బందిని ఎంపిక చేస్తే, వారికి ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాల ప్రాధాన్యత గురించి తెలియజేయడంతోపాటు వెట్, డ్రైవేస్ట్, రీసైక్లింగ్... వంటి అంశాలలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ కేంద్రాలకు స్థలాల సేకరణ, ఏర్పాటు, నిర్మాణాలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, తన దృష్టికి తీసుకువస్తే, ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడి పరిష్కరిస్తానని చైర్మన్ పట్టాభిరామ్ చెప్పారు. కొన్ని మున్సిపాల్టీలలో ఈ కేంద్రాలకు స్థలాలు అందుబాటులో లేనందున, స్థలాల కోసం ప్రయత్నిస్తున్నట్లు కమిషనర్లు తెలిపారు.

# చంద్రబాబు కృషితోనే ఏపీకి దేశంలో రెండో స్థానం

● రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దూరదృష్టి నాయకుడు చంద్రబాబు : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): "పేదల సేవలో ప్రజా వేదిక" కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, దేశంలో అభివృద్ధి పరంగా ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి, దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదని, రాష్ట్ర ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆయన 24 గంటలూ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి పడుతున్న కష్టంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కనీసం 10 శాతం భాగస్వామ్యం అయినా రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గూడూరు ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గూడూరు పరిసర ప్రాంతాల్లో రహదారులను బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. గూడూరుకు ఇది ఒక అదృష్టమని పేర్కొన్నారు. క్రిస్‌సిటీలో మూడు విడతల్లో 10 వేల ఎకరాల భూసేకరణ చేపట్టి భారీ పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పెద్దఎత్తున పరిశ్రమలు రానున్నాయని, తొలి దశలో గ్లాస్ పరిశ్రమ, ఈథనాల్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. రానున్న రోజుల్లో అభివృద్ధి ఫలితాలు గూడూరు ప్రాంతంలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో పాటు విమానాశ్రయం, బీపీసీఎల్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కూడా జిల్లాకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గూడూరు పరిసర ప్రాంతాల్లో వస్తున్న పరిశ్రమల కారణంగా యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోతుందని, స్థానికంగానే పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కొరత లేకుండా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పేదల ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే బూర్ల



ప్రత్తిపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంను గుంటూరు, 27వ డివిజన్, నల్లపాడు ఎస్సీ కాలనీలోనీ లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పెన్షన్లు పంపిణీ చేశారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో పెన్షన్ పథకాలకు పునాది వేసిన నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు చేపడుతోంది. పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థికంగా కొంత భరోసా పొందుతూ గౌరవప్రదమైన జీవితం గడపడానికి అవకాశం కలుగుతుందని,ప్రతి నెలా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): తాళ్లూరులోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ వేదిక వద్ద తాళ్లూరు మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా మంజూరైన 9 మందికి స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు. ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అవ్వ-తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఒకటో తేదీనే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం : మంత్రి డోలా



కొండపి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పేదరిక నిర్మూలన, సామాజిక భద్రతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను" పంపిణీ చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి చెప్పారు. బుధవారం ప్రకాశం జిల్లా, కొండపి మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఎన్టిఆర్ బరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, రూపాయి అవినీతి లేకుండా, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,17,573 మందికి 94కోట్ల 82 లక్షల 77 వేల రూపాయలు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కొండపి మండలంలో మొత్తం 6,063 మందికి రెండు కోట్ల అరవైదు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం సుమారు రూ.2,711.79 కోట్లు విడుదల చేస్తోందన్నారు. రాష్ట్రంలో దాదాపు 62.19 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర వర్గాల వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు.

**ప్రతి ఇంటికీ అందుతున్న పథకాల ఫలాలు**

కట్టుబడిపాలెం సభలో మంత్రి రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా, వాటిని నూటికి నూరు శాతం అమలు చేస్తూ ప్రజా సంక్షేమ రాజ్య స్థాపనకు కట్టుబడి ఉందన్నారు. వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ.4,000/- అలాగే దివ్యాంగులకు నెలకు రూ.6,000/- చొప్పున పెన్షన్ అందిస్తూ వారి జీవితాల్లో ప్రభుత్వం కొండంత భరోసానిచ్చింది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.15,000/- వరకు పెన్షన్ అందజేస్తోందన్నారు. అన్నదాతకు అండగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుబడుల మద్దతు, ఉచిత పంటల భీమా, సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీలను అందిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిందన్నారు.

# లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ

● ప్రతి ఇంట్లో చిరునవ్వు చుడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆదేశాలతో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. చీరాల మున్సిపాలిటీ 23వ వార్డు వైకుంటపురం సాయినగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 9 లక్షల రూపాయలతో నిర్మించేందుకు సిద్ధం చేసిన సీసీరోడ్డు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ... ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అవ్వ-తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఒకటో తేదీనే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మన నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తుందని, నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళ్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, AMC ఛైర్మన్ కౌతరపు జనార్ధన్, సజ్జ హేమలత, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్పత్రి బెడ్‌పైనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

● నెల్లూరులో మానవత్వం చాటిన ధర్మవరం సుబ్బారావు



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, 47, 48 క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ధర్మవరం సుబ్బారావు, 47 డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్... చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు సైతం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా బృందావనంలోని రామచంద్రారెడ్డి ప్రభుత్వ (ప్రజా) వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముల్లపూడి రమణయ్యను స్వయంగా పరామర్శించి, ఆస్పత్రి బెడ్‌పైనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మధనంబేటి మునిశేఖర్, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, కల్వకుంట సుధ మునికుమార్, పి. పెంచలయ్య పాల్గొన్నారు. ఇంటి వద్దకు రాలేని లబ్ధిదారుని వద్దకే ప్రభుత్వం చేరి పింఛన్ అందించడం పట్ల రమణయ్య కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురై ప్రభుత్వం, మంత్రి నారాయణ, ధర్మవరం సుబ్బారావు, డా. గణేష్ కుమార్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజల వద్దకే పాలన.. ప్రతి అర్హుడికి భరోసా" అనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఘటన మరో నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభినందించారు.

# కొర్రప్రోలు తండాలో పించన్ పంపిణీ చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): దోర్నాల మండలం కొర్రప్రోలు చెంచు తండాలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీ అనంతరం చెంచు తండా ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎరిక్షన్‌బాబు వారి కుటుంబ పరిస్థితులు, గ్రామంలో నెలకొన్న సమస్యలు, తాగునీరు, విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. చెంచు గిరిజనుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హులైన ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టీడీపీ అధ్యక్షులు షేక్ మాబూ, మండల కూటమి నాయకులు, సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు చెంచు తండా ప్రజలు పాల్గొన్నారు.

# ఆ రోజు సీఎం చంద్రబాబు కృషి.. ఈనాటి సెంట్రల్ యూనివర్శిటీ

- స్నాతకోత్సవ వేడుక సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాష్ట్రపతి, గవర్నర్, మంత్రి లోకేష్‌కు స్వాగతం
- పాదయాత్ర గాయాలను ఎమ్మెల్యే సునీతకు చూపించిన మంత్రి లోకేష్
- స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే.. ఈ రోజు జిల్లాలో మనకు కనిపిస్తున్న సెంట్రల్ యూనివర్శిటీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ తొలి స్నాతకోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు స్నాతకోత్సవానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌తో సమావేశమైన సందర్భంగా ఆయన ఎమ్మెల్యే సునీతతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీద ఉన్న గాయాలను ఆమెకు చూయించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు కార్యకర్తలు షేక్ ఇచ్చినప్పుడు అయిన గాయాలు ఇవి అని చెప్పారు. ఆరోజు ప్రజలు, కార్యకర్తలు చూపించిన అభిమానం ఈ గాయాల రూపంలో జ్ఞాపకంగా నిలిచిపోయాయని లోకేష్ అన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆ రోజు స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీలో ఇంత మంది ప్రముఖుల మధ్య జరిగిన తొలి స్నాతకోత్సవ వేడుకలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ లాంటి గొప్ప వ్యక్తులు పాల్గొన్న ఈ స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఆనందం చూస్తుంటే.. చాలా సంతోషం వేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఆ రోజు ఎన్నిఅడ్డంకులు ఎదురైనా, సౌకర్యాలు లేకపోయినా యూనివర్శిటీకి తొలి అడుగు పడేలా చేశారన్నారు. ఈ రోజు ఇంత పెద్ద యూనివర్శిటీ జిల్లాలో ఉండటం ఇక్కడి యువత అదృష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సీఎం చొరవతోనే అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీ

- అనంతపురంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రికి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలు విద్యార్థుల్లో స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం నింపేలా ఉన్నాయని పూల నాగరాజు పేర్కొన్నారు. అలాగే అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ కీలకమైందని, ఆయన హయాంలోనే యూనివర్సిటీ శాశ్వత భవనాల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో పట్టాలు అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పూల నాగరాజు ఆకాంక్షించారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): పట్టణం మున్సిపల్ 27వ వార్డు గోళ్లదాని మండపం,సింహకోట బజార్ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డోర్ టు డోర్ ఇండ్ల దగ్గరికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి 2ఏళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలనపై ప్రజలకు తెలియపరుస్తూ, అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, సచివాలయం సిబ్బంది, స్థానిక వార్డు నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబుది ప్రజా సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే సింధూరరెడ్డి



పుట్టపర్తి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు కొనియాడారు. కొత్త చెరువు మండలం మైలేపల్లిలో ఉదయం 7 గంటలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజులు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో సుపరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రెండేళ్ల కాలంలో పెన్షన్ల పంపిణీకి రాష్ట్ర వ్యాప్తంగా 68 వేల కోట్లకుపైగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వంలో సుమారు 23 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు దక్కుతుందని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలో రూ.1లక్షా 51 వేల కోట్లకు పైగా పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రాజధానిగా మారుతుందని పేర్కొన్నారు. ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని కొనియాడారు. పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, కన్వీనర్ రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క శ్రీనివాసులు, మైలే పల్లి గ్రామస్తులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి (చైతన్యరథం): కొండాపురం మండలం, గొట్టిగుండాల గ్రామంలో పేద ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి మరియు స్వచ్ఛతకు ప్రతీకగా నిర్వహించిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ సమర్థ నాయకత్వంతో రాష్ట్రంలో సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఏర్పడిందని తెలిపారు. ప్రజలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే సంకల్పంతో దేశంలోనే అత్యుత్తమ పింఛన్ విధానాన్ని అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి భరోసాగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వితంతు, వృద్ధాప్య, వికలాంగులు, డయాలసిస్ బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను పంపిణీ చేస్తూ, సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, డయాలసిస్ బాధితులకు రూ. 10,000, ప్రత్యేక అవసరాలున్న వారికి రూ.15,000 వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న వి.పి.ఆర్ అమృతధార కార్యక్రమం ద్వారా గొట్టిగుండాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శుద్ధి చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభంతో కలిపి ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో మొత్తం 37 వాటర్ ప్లాంట్లు, నెల్లూరు జిల్లాలో మొత్తం 200 వాటర్ ప్లాంట్ లను ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, కొండాపురం మండలంలోనే ఇప్పటికే 7 వాటర్ ప్లాంట్లను మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని పేర్కొన్నారు.

# ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడడమే టీడీపీ లక్ష్యం

- పేదవారి సేవలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పింఛన్ల పంపిణీ జరుగుతోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం పరిధిలోని కునుతూరు గ్రామంలో టీడీపీ నేతలతో కలిసి పేదవారి సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... పింఛన్లు అందుకునే ప్రతి ఒక్కరి కళ్లలో ఈ రోజు ఆనందం కనిపిస్తోందన్నారు. గతంలో ఎప్పుడు పింఛన్లు అందిస్తారో తెలిసేది కాదని.. ఇప్పుడు అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పింఛన్ల క్రమం తప్పకుండా అందిస్తున్నామని, 1వ తేదీ ఆదివారం వస్తే ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ జరుగుతోందన్నారు. తొలి రోజే 95శాతం మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. జగన్‌రెడ్డి 10లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోయాడన్నారు. సీఎం చంద్రబాబు తన అనుభవంతో రెండేళ్లలోనే గాడిలో పెట్టారని.. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచారన్నారు. ఓ వైపు సంక్షేమం, ఇంకో వైపు అభివృద్ధి సమానంగా జరుగుతోందన్నారు. రాష్ట్రానికి 25లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం పెట్టుబడులు ఏపీకే వస్తున్నాయని.. ఇది ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమర్థత వల్లే జరుగుతోందన్నారు. పుట్టపర్తి ప్రాంతంలో 5వ జనరేషన్ యుద్ధవిమానాల తయారీ పరిశ్రమ వచ్చిందంటే అది ఉమ్మడి అనంతపురం జిల్లాకే గర్వకారణమన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు (చైతన్యరథం): రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్య ఇస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. లింగసముద్రం పంచాయతీలోని రామకృష్ణాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పింఛన్ల రూపంలో లింగసముద్రం మండలంలో ప్రతినెలా 5133 మంది లబ్ధిదారులకు 2.25 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా ఘనంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం అరకొర సంక్షేమ పథకాలు అమలుచేసి, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు ఎమ్మెల్యే సూచించారు.



## గ్రేట్ ఇమిగ్రెంట్స్-2026 జాబితాలో

# నలుగురు భారతీయ అమెరికన్లు

**న్యూయార్క్:** అమెరికాలోని ప్రతిష్టాత్మక 'గ్రేట్ ఇమిగ్రెంట్స్' (గొప్ప వలసదారులు) 2026 జాబితాలో నలుగురుద భారతీయ అమెరికన్లకు చోటుదక్కింది. ప్రపంచవ్యాప్తంగా 21 దేశాల నుంచి వచ్చి అమెరికా పౌరసత్వం పొందిన 25 మందిని ఈ ఏడాది అగ్రరాజ్యం గొప్ప వలసదారులుగా గుర్తించింది. అమెరికా అభివృద్ధికి అందించిన విశేష సేవలకు న్యూయార్క్‌కు చెందిన కార్నెగీ కార్పొరేషన్ ఏటా ఈ ప్రతిష్టాత్మక జాబితాను విడుదల చేసింది.

**భారతీయ ప్రముఖులు వీరే...**

డాక్టర్ సంజీవ్ చోప్రా: హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రొఫెసర్.
రేష్మ కేవల్రమణి: వెర్టెక్స్ ఫార్మాస్యూటికల్స్ ప్రెసిడెంట్.
నికేష్ అరోడా: పాలో ఆల్టో నెట్‌వర్క్స్ చైర్మన్.
మెహజరీన్ బనాజీ: హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రవేత్త. (హైదరాబాద్‌లో జన్మించిన ఈమె ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు).

**దీపావళి పేరుతో**

**ప్రత్యేక పోస్టల్ స్టాంపు విడుదల...**

అమెరికా పోస్టల్ సర్వీస్ (USPS) ఈ ఏడాది విడుదల చేయబోయే ప్రత్యేక స్టాంపుల్లో భారతీయ సంప్రదాయ పండుగ అయిన దీపావళికి స్థానం కల్పించింది. హ్యూస్టన్‌కు చెందిన భారతీయ మూలాలు కలిగిన కళాకారిణి సంగీత భూతాడా రూపొందించిన అందమైన రంగోలి (ముగ్గు) చిత్రాన్ని ఈ స్టాంపుపై ముద్రించారు. భారతీయ సంస్కృతికి గౌరవ సూచకంగా ఈ దీపావళి స్టాంపును అధికారికంగా విడుదల చేస్తామని అమెరికా అధికారులు వెల్లడించారు.

## నేటి నుంచి ఎన్నారై వాసవీ అసోసియేషన్

# 8వ అంతర్జాతీయ మహాసభలు

### ముస్తాబవుతున్న స్ప్రింగ్‌ఫీల్డ్... ఆధ్యాత్మిక, సంగీత ప్రదర్శనలకు ఏర్పాట్లు పూర్తి

**మసాచుసెట్స్:** అమెరికాలో ఉన్న వాసవీయులను ఒకే వేదికపైకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఏర్పడిన ఎన్నారై వాసవీ అసోసియేషన్ తన 8వ అంతర్జాతీయ మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. మసాచుసెట్స్‌లోని స్ప్రింగ్‌ఫీల్డ్ నగరంలో ఉన్న ప్రతిష్టాత్మక 'మాస్‌మ్యూచువల్ సెంటర్' వేదికగా ఈ మహాసభలు జరగనున్నాయి. జూలై 2 నుంచి 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఎన్నారై విఎ అధ్యక్షుడు రమేష్ బాపనపల్లి, కన్వెన్షన్ కన్వీనర్ రమేష్ అమర్తులూరు, కో-కన్వీనర్ సురేష్ పొట్టి, కన్వెన్షన్ కో-ఆర్డినేటర్లు శ్రీనివాసన్ విజయకుమార్, సౌమ్యలక్ష్మి సూర, కన్వెన్షన్ సెక్రటరీ శ్రీలక్ష్మి, ప్రెసిడెంట్ ఎలక్ట్ ప్రవీణ్ తడకమళ్ల, సెక్రటరీ మహేష్ జెమోళ్ల, ట్రెజరర్ సంతోష్ వేలూరు, ఇమ్మీడియెట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు పందిరి ఆధ్వర్యంలో వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

ఈ మహాసభల్లో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జూలై 3వ తేదీన జరిగే బాంక్వెట్ నైట్‌లో 'సప్త తాండవం' పేరుతో నృత్యరూపకాన్ని ఏర్పాటు చేశారు. నలిన్ దొడ్డనారి దీనికి సంగీతం అందించారు. గురువు ఆదిలక్ష్మి గొల్లపూడి కొరియోగ్రఫీ చేశారు. జూలై 4వ తేదీ శనివారం ఎన్నారై విఎ ఛాప్టర్ల పెరేడ్ జరుగుతుంది. తర్వాత 'శతమానంభవతి' పేరుతో తల్లితండ్రులను గౌరవించుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10 నుంచి 11.30 వరకు ఆధ్మాత్మిక కార్యక్రమం జరుగుతుంది. ఇందులో డాక్టర్ చంద్ర పులమరశెట్టి మెడిటేషన్‌పై ప్రసంగిస్తారు. రాత్రి టాలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు 'రాక్‌స్టార్) దేవిశ్రీ ప్రసాద్ లైవ్ కాన్సెర్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. జూలై 5 ఆదివారం ఉదయం 8 గంటలకు లోకకల్యాణార్థం శ్రీస్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి వైభవోపేతమైన కల్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు.



Ramesh Bapanapalli
President

Ramesh Amarthuluru
Convention Convener

Suressh Kumar Potti
Convention Co-Convener

Praveen Thadakamalla
President-Elect

Srinivas Pandiri
Immediate Past-President

Mahesh Jemolla
General Secretary

Santosh Vellore
Treasurer

వీటితో పాటు అమెరికాలోని వివిధ చాప్టర్ల నుంచి తరలివచ్చే ప్రతిభావంతులైన వాసవీయులతో 'వీ-గాట్ టాలెంట్', బ్యూటీ పేజెంట్, వైవిధ్యభరితమైన నృత్య, సంగీత ప్రదర్శనలు కూడా జరుగుతాయి. సమాజ శ్రేయస్సు కోసం 'బ్యాక్ టు స్కూల్ డ్రైవ్', ఫుడ్ డ్రైవ్, స్టెమ్‌సెల్ డ్రైవ్, ఉచిత మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వ్యాపారవేత్తల కోసం బిజినెస్ ఇంట్రెస్ట్ గ్రూప్ సెమినార్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక సెషన్లు, యువత కోసం యూత్ బ్యాంక్వెట్, లీడర్‌షిప్ టాక్స్ నిర్వహిస్తున్నారు. మ్యాట్రిమోని (పెళ్ళిచూపుల) సమన్వయ కార్యక్రమాలు కూడా ఈ కార్యక్రమాల్లో ఉన్నాయి.

కన్వెన్షన్ కమిటీ నాయకులు ఎన్నారై విఎ అధ్యక్షుడు రమేష్ బాపనపల్లి, కన్వెన్షన్ కన్వీనర్ రమేష్ అమర్తులూరు, కో-కన్వీనర్ సురేష్ పొట్టి, కన్వెన్షన్ కో-ఆర్డినేటర్లు శ్రీనివాసన్ విజయకుమార్, సౌమ్యలక్ష్మి సూర, కన్వెన్షన్ సెక్రటరీ లక్ష్మి సంయుక్తంగా మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాసవీ కుటుంబ సభ్యులంతా ఈ మహాసభలకు తరలి రావాలన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని పిలుపునిచ్చారు.

# సిలికానాంధ్ర 25 ఏళ్ల ప్రస్థానం

## జూలై 31 నుంచి ఆగస్టు 1 వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలు




**కాలిఫోర్నియా:** అమెరికాలో తెలుగు సంస్కృతి వైభవాన్ని, ఖ్యాతిని చాటిచెప్పేలా సిలికానాంధ్ర 25ఏళ్ల ప్రస్థాన మైలురాయిని పురస్కరించుకుని జూలై 31 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు రజతోత్సవ వేడుకలను కాలిఫోర్నియాలోని ప్రసిద్ధ ఓక్‌లాండ్ ఎరీనా వేదికగా నిర్వహించనున్నారు. సుమారు 15 వేల మందికి పైగా ప్రవాస తెలుగువారి సమక్షంలో ఈ సంబరాలు జరుగుతాయని సిలికానాంధ్ర వ్యవస్థాపక చైర్మన్ కూచిభొట్ల ఆనంద్ తెలిపారు. ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా తెలుగు సంస్కృతిని, వైవిధ్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక ఆకర్షణీయమైన కార్యక్రమాలను రూపొందించారు. ఎంతోమంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు.

సిలికానాంధ్ర వ్యవస్థాపక చైర్మన్ కూచిభొట్ల ఆనంద్ మార్గదర్శకత్వంలో సిలికానాంధ్ర ప్రస్తుత అధ్యక్షురాలు సత్యప్రియా తనుగుల, సిల్వర్ జూబ్లీ కమిటీ చైర్ స్నేహా వేదుల, కో-కన్వీనర్లు వంశీ కృష్ణ నాదెళ్ల, నరాల కవిత, రఘు మల్లాది తదితరులు ఈ వేడుకల కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అమెరికా, ఇతర దేశాల నుంచి 5వేల మందికి పైగా కళాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ 'సాంస్కృతిక ఒలింపిక్స్' ప్రతి ఒక్క తెలుగువాడు గర్వపడేలా ఉంటుందని, ఈ అపూర్వమైన వేడుకలకు ప్రవాస తెలుగువారందరూ కుటుంబసమేతంగా విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, కొన్ని గిన్నిస్ రికార్డును సృష్టించేలా ఉంటాయని చెప్పారు.

అమెరికా గడ్డపై అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెద్ద ఎత్తున తెలుగు సంస్కృతి, సంప్రదాయాల కలయికతో ఒక కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి అని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల కోసం ఓక్లాండ్ ఎరీనాలో 60/40 అడుగుల భారీ వేదికను సిద్ధం చేస్తున్నారు. దాదాపు 300 మందికి పైగా వాలంటీర్లు కొన్ని నెలలుగా అహర్నిశలు శ్రమిస్తూ, దాతల సహకారంతో ఈ బృహత్ ప్రణాళికకు రూపకల్పన చేశారు.

ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సిలికానాంధ్ర నిర్వాహకుల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ కార్యక్రమాల నిర్వహణలో పాల్గొంటున్నవారికి సూచనలు అందజేస్తున్నారు. ఏర్పాట్లపై కూడా చర్చించుకుంటూ మార్పులు, చేర్పులు చేస్తున్నారు. ఈ వేడుకల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సంగీత అమృతవర్షిణి, లయ అమృతవర్షిణి, కూచిపూడి నాట్య అమృతవర్షిణి, లలిత గీత అమృతవర్షిణి, శతక శంఖారావం, వందేభారతం, దక్షయజ్ఞం, జానపద జాతర వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

అమెరికాలో ఓ తెలుగు కార్యక్రమంలో ఇలాంటి వేడుక నిర్వహించడం ఇదే ప్రథమం. ఇందులో 108 డ్యాన్సర్లు, 108 కలశాలతో అలరించనున్నారు.

**శతక శంఖారావం**

శతక శంఖారావం పేరుతో తెలుగు జీవితానికి మార్గదర్శకాలుగా నిలిచిన సుమతీ శతకం, వేమన శతకాల్లోని 18 అద్భుతమైన పద్యాలను దాదాపు 2000 మంది పిల్లలు, పెద్దలు కలిసి ఒకే వేదికపై కంఠస్థం చేసి పఠించనున్నారు. ఈ అరుదైన ప్రదర్శన ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

**జానపద జాతర**

జానపద జాతర పేరుతో తెలుగునాట ఎంతో ప్రాముఖ్యత కలిగిన తప్పెటగుళ్ళు, లంబాడి, కోయ, కొమ్ముకోయ, పులివేషాలు, గొండు, గుస్సాడి వంటి ఎన్నో సంప్రదాయ జానపద కళారూపాల ప్రదర్శన ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 9 ఏళ్ల పిల్లల నుంచి 99 ఏళ్ల వృద్ధుల వరకు ఈ ప్రదర్శనల్లో భాగస్వాములు కానున్నారు.

**వందే భారతం**

వందే భారతం పేరుతో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ దేశభక్తిని పెంపొందించేలా ప్రత్యేక గీతాలాపన, నృత్య రూపకాలతో కూడిన స్మరణార్చన చేయనున్నారు.

**సంగీతామృతవర్షిణి**

సంగీతామృత వర్షిణి కార్యక్రమంలో సుమారు 1,000 మందితో కూడిన భారీ కర్ణాటక సంగీత కచేరీ నిర్వహించనున్నారు. అన్నమయ్య, త్యాగరాజు వంటి ఐదుగురు దిగ్గజ వాగ్గేయకారుల కీర్తనలను ఇందులో ఆలపిస్తారు. ఇందుకోసం ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులను, ఇతర కళాకారులను ఆహ్వానించారు. కూచిపూడి నాట్యామృత వర్షిణి కార్యక్రమంలో 400 మందికి పైగా కళాకారులతో అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉండనున్నాయి.

కళా కదంబం, నాటకాలు తెలుగు సంప్రదాయ పౌరాణిక, సాంఘిక నాటకాలతో పాటు 64 కళల్లోని విశిష్ట రూపాలైన ధ్వన్యనుకరణ (మిమిక్రీ), మాయాజాలం (మ్యాజిక్), మూకాభినయం (మైమ్), గారడీ, బుడబుక్కల వంటి ఎన్నో విచిత్ర వేషధారణల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి.

ఈ చారిత్రాత్మక రజతోత్సవ సంబరాల్లో పాల్గొనాలనుకునే ప్రవాసాంధ్రులు, కళాకారులు సిలికానాంధ్ర అధికారిక వెబ్‌సైట్ silverjubilee.siliconandhra.org ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

చైతన్యరథం



## టీఎంసీ ఎంపీపై కోడిగుడ్లు, కూరగాయలతో దాడి

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా కార్యాలయంపై బీజేపీ ఆందోళనకారులు దాడి చేశారు. బుధవారం కృష్ణానగర్‌లోని ఆమె కార్యాలయంపై కోడిగుడ్లు, కూరగాయలు విసిరారు. దాడి జరిగిన సమయంలో మహువా మొయిత్రా కార్యాలయంలోనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆమె వీడియో తీశారు. ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. 'ఏం జరుగుతోందో చూడండి. నేను గంట సేపటినుంచి కిటికీ దగ్గర నిల్చుని ఉన్నాను. నేను డీజీపీతో పాటు అందరికీ ఫోన్ చేశాను. కానీ, పోలీసులు అక్కడ కూర్చుని చూస్తున్నారు. ఇది నా ఏరియా, నేను ఇక్కడ ఎంపీని. నేను నా ఆఫీస్‌లో ఉన్నాను. నేను ఇక్కడినుంచి వెళ్లను. ఒక్కసారి వాళ్ల ముఖాలు చూడండి. వాళ్లు మా వాళ్లు కాదని ప్రభుత్వం అంటుం ది. పోలీసులు, కోర్టులు ఈ దారుణాన్ని పట్టించుకోవు' అని అన్నారు. కాగా, మంగళవారం కోల్‌కతా హైకోర్టు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. రాజకీయ ప్రత్యర్థులపై గుడ్లు విసిరిన ప్రతీ సంఘటనపై ఎఫ్‌ఐఆర్ నమోదు అయ్యేలా చూసుకో మని ఆదేశించింది. ఇక, గుడ్లు విసిరే ఘటనలపై బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ సామిక్ భట్టాచార్య స్పందిస్తూ గుడ్లు విసరటం బీజేపీ సంప్రదాయం కాదని తెలిపారు. పార్టీకి చెందిన వాళ్లు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. లేదంటే పార్టీ పేరు దెబ్బతింటుందని చెప్పారు.

## రూ.3 కోట్ల లంచం కేసు..

### ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లోవత్ అరెస్ట్

న్యూఢిల్లీ: ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లోవత్ అరెస్ట్ అయ్యారు. 3 కోట్ల రూపాయల లంచం కేసులో సీబీఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కేసు వివరాలను అధికారులు బుధవారం మీడియాకు వెల్లడించారు. దీపక్ ఢిల్లీలోని బీసీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. నకిలీ మందుల తయారీ రాకెట్ కేసులో ఆయన 3 కోట్ల రూపాయలు లంచం అడిగినట్లు అధికారులకు తెలిసింది. ఈ నేపథ్యంలోనే దీపక్ నివాసం, కార్యాలయంలో సీబీఐ అధికా రులు సోదాలు నిర్వహించారు. డిజిటల్ పరికరాలు, హార్డ్ డిస్కులు, కీలక పత్రాలతో పాటు 90 లక్షల నగదును స్వాధీనం చేసుకు న్నారు. నకిలీ మందుల తయారీ కేసులో జూన్ 8వ తేదీన సీబీఐ అధికారులు ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ సింగ్, మధ్యవర్తి రాజ్ కుమార్, వ్యాపారవేత్త ఎన్.రాజాపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అదేరోజు సాయంత్రం సింగ్, రాజ్‌కుమార్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. విచారణ సందర్భంగా దీపక్ పేరు వెలుగులోకి వచ్చింది. తన ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి నకిలీ మందుల తయారీ కేసు నుంచి బయటకు తీసుకు వస్తానని దీపక్.. ఎన్.రాజాకు మాటిచ్చారు. ఇందుకోసం రూ.3 కోట్లు ఇవ్వమని అడిగారు. అది కూడా రూ.1.5 కోట్లు ముందుగానే చెల్లించాలని దీపక్ కోరారు. ఏరోసిటీలోని దీపక్ ఆఫీస్‌లో ఈ మేరకు ఓ ఒప్పందం కుదిరింది. దీపక్, ఎన్.రాజాల మధ్య సింగ్ మీడియేటర్‌గా వ్యవహరించాడు. ఎన్.రాజా హవాలా ద్వారా కోటి రూపాయలు సమకూర్చి సింగ్‌కు ఇచ్చాడు. సింగ్ సగం డబ్బులను మరో మీడియేటర్ ప్రభాత్‌కు ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులు సింగ్‌తో పాటు రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో దీపక్ గుట్టురట్టయింది.

# వాట్సాప్ యూజర్ నేమ్ ఫీచర్‌పై కేంద్రం నజర్!



ఢిల్లీ: వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్‌తో ఆన్‌లైన్ మోసాలకు అవకాశం ఏర్పడవచ్చన్న ఆందోళన నడుమ కేంద్రం ఈ అంశంపై దృష్టి సారించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఫీచర్‌తో యూజర్ల భద్రత ఎలా ప్రభావితం అవుతుందనే విషయాన్ని అధికారులు నిశితంగా సమీక్షిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. యూజర్ల వ్యక్తిగత గోప్యతను మరింత కట్టుదిట్టం చేసేందుకు యూజర్‌నేమ్ ఫీచర్‌ను తెస్తున్నట్టు వాట్సాప్ మాతృసంస్థ మెటా ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఫోన్ నెంబర్‌ను షేర్ చేయాల్సిన అవసరం లేకుండా కేవలం యూజ ర్‌నేమ్‌తో ఇతరులతో చాట్ చేసే అవకాశాన్ని ఈ ఫీచర్ కల్పి స్తోంది. ఈ ఫీచర్‌ను వాట్సాప్ ఇప్పటికే కొందరికి ప్రయోగాత్మ కంగా అందుబాటులోకి తెచ్చింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా లాంచ్ చేయనుంది. అపరిచితులతో తొలిసారి చాటింగ్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రత కాపాడుకునేందుకు ఈ ఫీచర్ ఉప యోగపడుతుందని మెటా చెబుతోంది. మెటా ప్రకటన ప్రకారం, యూజర్లు తమకు నచ్చిన యూజర్‌నేమ్‌ను ఎంచుకోవచ్చు. ఇందుకోసం వినియోగదారులు ముందుగా తమ వాట్సాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఆ తరువాత సెట్టింగ్స్‌లోని 'సెలెక్టింగ్ యూజర్‌నేమ్' ఆప్షన్‌ను ఎంచుకుని నచ్చిన పేరును తమ అకౌంట్‌కు పెట్టుకోవచ్చు. అయితే ఈ ఫీచర్ ఇంకా అందరికీ అందుబాటులోకి రాలేదు. కంటెంట్ క్రియేటర్లు, భారీ సంస్థలు, చిన్న వ్యాపారాలు తమకున్న వివిధ మెటా వేదికలకు ఒకే యూజర్‌నేమ్‌ను ఎంచుకునే అవకాశం కూడా ఉంది. ఇప్పటికే ఉన్న ఇన్‌స్టా, ఫేజ్‌బుక్ యూజర్ నేమ్‌లను కావాలనుకుంటే వాట్సాప్‌కు వినియోగించుకోవచ్చు. ఇక ఆయా దేశాల్లో ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినప్పుడు నోటిఫికేషన్స్ పంపిస్తామని కూడా మెటా తెలిపింది.

# విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర

### ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు





చెన్నై: తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తు న్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు. టీవీకే పార్టీ ఎమ్మెల్యే ఎన్.ఇళయరాజా కొద్దిరోజుల క్రితం చెన్నై పోలీసులను ఆశ్రయించారు. చెన్నైకి చెందిన ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో 'తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్‌కు చెందిన వ్యక్తి నాతో చెప్పాడు. అలా చేస్తే రూ.35 కోట్లు ఇస్తా నన్నాడు. ఈ ఆఫర్ గురించి ఎవరితోనూ మాట్లాడవద్దని చెప్పా డు' అని పేర్కొన్నాడు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. అతడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## భారత నావికుడి అవయవాలు మాయం

### సంచలనంగా రాకేష్ చౌహాన్ కేసు

ఉత్తరప్రదేశ్: వెనెజువెలాలో ఈ ఏడాది మే నెలలో అనుమా నాస్పద పరిస్థితుల్లో మరణిం చిన భారతీయ నావికుడు రాకేష్ చౌహాన్ కేసు సంచలనంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాకు చెందిన 33 ఏళ్ల రాకేష్ చౌహాన్ మృతదేహాన్ని భారత్‌కు తీసుకొచ్చిన తర్వాత నిర్వహించిన పోస్టుమార్టంలో సంచల న విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాకేష్ చౌహాన్ మృతదేహంలో మెదడు,గుండె, రెండు ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, ప్లీహం, క్లోమం, పేగులు సహా దాదాపు అన్ని ప్రధాన అంతర్గత అవయవాలు లేనట్లు వెలు గులోకి వచ్చింది. మృతదేహానికి ముందే విస్తృ తంగా కుట్లు వేసి ఉన్నాయని, మృత దేహాన్ని దాదాపు ఒక నెల పాటు డీప్ ఫ్రీజ్‌లో ఉంచా రని, మరణానికి కారణాన్ని నిర్ధారించలేక పోయారని పోస్ట్ మార్టం నివేదిక వెల్లడిం చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో రాకేష్, ఎక్స్‌ఫినిటీ సంస్థ తరపున మర్చంట్ నేవీ నౌక సిబ్బందిగా వెనెజువెలాకు వెళ్లారు. ఈ ఏడాది మేలో ఆయన మరణించినట్లు కుటుంబానికి కంపెనీ సమాచారం ఇచ్చింది. తొలుత నౌకపై పడిపోవడంతో గాయాలయ్యాయని, అనంతరం పరిస్థితి విషమించి మరణించారని చెప్పినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అయితే మృతదేహం దాదాపు నెల రోజుల తర్వాత భారత్‌కు చేరిందని వారు తెలిపారు. మృతదే హం భారత్‌కు చేరుకున్న తర్వాత జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో మళ్లీ పోస్టుమార్టం నిర్వహించారు. మెడ నుంచి నడుము వరకు 22 కుట్లు, తల వెనుక భాగంలో మరో 21 కుట్లు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ముఖ్యమైన అంతర్గత అవయవాలు లేకపోవడంతో మరణానికి కచ్చితమైన కారణాన్ని నిర్ధారించడం సాధ్యం కాలేదని పోస్టుమార్టం నివేదిక పేర్కొంది. ఈ ఘటనపై ఫెడరేషన్ ఆఫ్ సీఫేరర్స్ యూనియన్స్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వం, వెనెజువెలాలోని భారత రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకుని పూర్తి దర్యాప్తు చేపట్టాలని, కుటుంబానికి న్యాయం చేయాలని ఎఫ్‌ఎస్ యూఐ డిమాండ్ చేసింది.

# ఉద్యోగాల కోసం లంచం తీసుకున్నారా?

### అయోధ్య విరాళాల దుర్వినియోగంపై చర్చ

అయోధ్య: రామమందిర విరాళాల దుర్వినియోగంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై ప్రస్తుతం సమగ్ర విచారణ జరుగుతోంది. ఈ కేసులో మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా పాత్రపై ప్రత్యేక దర్యాప్తు బృందం దృష్టి సారించింది. ఇప్పటికే అరెస్టైన నిందితులను విచారించగా అనిల్ మిశ్రా పేరు పలు మార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. గత వారం ఆయన ట్రస్టీ పదవికి రాజీనామా చేశారు. దర్యాప్తులో వెలుగుచూసిన వివరాల ప్రకారం.. రామ మందిరంలో పనిచేస్తున్న కనీసం 125 మంది ఉద్యోగులు అనిల్ మిశ్రా సిఫార్సుతోనే నియమితులయ్యారని అధికారులు అనుమానిస్తున్నారు. ఉద్యోగాల కోసం అనిల్ మిశ్రా లంచాలు కూడా తీసుకున్నారనే ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగి స్తోంది. అంతేకాకుండా, ట్రస్టీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు ఎంత మేర పెరిగాయనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ కేసులో అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో అనుకల్ప్ మిశ్రా, లవ్ కుశ్ మిశ్రా ఉన్నారు. నిధులు కాజేయడంలో వీరి పాత్ర కూడా కీలకమైనదని, వీరిద్దరూ అనిల్ మిశ్రా బంధువులని అధికారులు భావిస్తున్నారు. కాగా, నిందితులు సీసీటీవీ కెమెరా లకు చిక్కకుండా ప్రత్యేక పద్ధతిని అనుసరించి నిధులను కాజేసినట్టు విచారణలో బయటపడింది. ఒక వ్యక్తి నగదును తీసుకెళ్లే సమయం లో మిగిలినవారు అతడి చుట్టూ కెమెరాకు అడ్డుగా నిలబడేవారని అధికారులు తెలిపారు. నగదును సమీపంలోని బాత్‌రూమ్‌లో దాచిపెట్టి, అవకాశం దొరికినప్పుడల్లా బయటకు తీసుకెళ్లేవారని వెల్లడైంది. ట్రస్టు అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో వారిని ఎవరూ తనిఖీ చేయలేదని కూడా దర్యాప్తులో తేలింది. ఇక, కౌంటింగ్ రూమ్‌కు చెందిన ఒక తాళం చెవి నిందితు లలో ఒకడైన టిన్నూ యాదవ్ దగ్గరా, మరొకటి బ్యాంకు సిబ్బంది దగ్గర ఉండేది. నాలుగు విరాళాల పెట్టెలలో జమ చేసిన నగదును, 11 మంది బ్యాంకు సిబ్బంది, ఆలయ ట్రస్ట్ నుంచి మరో ముగ్గురితో సహా మొత్తం 14 మంది సభ్యుల బృందం లెక్కించేది. వీరందరి పాత్రపై ప్రస్తుతం సిట్ దర్యాప్తు సాగిస్తోంది. ఆలయంలో భద్రతా నిబంధన లు పాటించకపోవడం, సీసీటీవీ ఫుటేజీని నిర్ణీత కాలం పాటు భద్రపరచకపోవడంతో పాటు విరాళాల లెక్కింపు ప్రక్రియలో కూడా అనేక లోపాలు ఉన్నట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరికొందరిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.





# అమెరికా సుప్రీంకోర్టులో ట్రంప్‌కు ఎదురుదెబ్బ

- అమెరికాలో పుట్టిన ప్రతి శిశువుకు పౌరసత్వం
- అది రాజ్యాంగ హక్కు.. సహజంగానే లభిస్తుంది
- ఆ హక్కును అధ్యక్షుడి కార్యనిర్వాహక
- ఉత్తర్వులతో మార్చడం కుదరదు
- జన్మత: పౌరసత్వంపై పరిమితుల కొట్టివేత



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఆ దేశ సుప్రీం కోర్టు భారీ షాకిచ్చింది. అమెరికాలో జన్మించిన పిల్లలకు పుట్టుకతోనే దేశ పౌరసత్వాన్ని కల్పించే రాజ్యాంగ హక్కును పరిమితం చేస్తూ ట్రంప్ సర్కారు జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను న్యాయ స్థానం మంగళవారం కొట్టివేసింది. 6-3 మెజారిటీతో వెలువడిన ఈ తీర్పులో.. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం.. అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతీ శిశువుకు అమెరికా పౌరసత్వం సహజంగా లభిస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించే హక్కును అధ్యక్షుడి కార్యనిర్వాహక ఉత్తర్వులతో మార్చలేమని స్పష్టం చేసింది. తల్లిదండ్రులు విదేశీయులైనా.. అమెరికాలో పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం లభిస్తుందని, ఆ పిల్లలు వారు పుట్టిన రాష్ట్రానికి చెందిన వారవుతారని రాజ్యాంగం లోని 14వ సవరణ చెబుతోంది. విదేశీ దౌత్య అధికారులు, శత్రు దేశాల సైనికుల పిల్లలకు మాత్రం పౌరసత్వం లభించదు. 1868నుంచి ఇది అమల్లో ఉంది. అయితే, రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ ఈ 14వ సవరణను తీవ్రంగా తప్పుబట్టారు. 14వ సవరణ ప్రపంచంలోనే చెత్త ఇమ్మిగ్రేషన్ విధానమని జేడీ వాన్స్ కూడా విమర్శించారు. ఈ మేరకు పుట్టుకతోనే పౌరసత్వం లభించే అంశంలో సవరణ చేస్తూ ట్రంప్ సర్కారు ఉత్తర్వులను జారీ చేసింది. విషయం న్యాయస్థానానికి చేరగా.. అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలతో అమెరికాలో ఉంటున్న వారికి పుట్టిన పిల్లలకు పౌరసత్వం ఇవ్వడం తగదని ట్రంప్ సర్కారు వాదించింది. కానీ సుప్రీం కోర్టు దీన్ని తోసిపుచ్చింది.

## క్రిప్టోతో ట్రంప్‌నకు భారీ ఆదాయం

### గతేడాది రూ.11 వేల కోట్ల పైనే సంపాదన



అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదాయం గతేడాది విపరీతంగా పెరిగింది. 2025లో తన క్రిప్టోకరెన్సీ వ్యాపారాల ద్వారా ట్రంప్ సుమారు 1.2 బిలియన్ డాలర్ల (రూ.11 వేల కోట్లకు పైగా) ఆదాయం పొందినట్లు తాజాగా విడుదలైన ఆర్థిక వివరాలు వెల్లడించాయి. దీంతో సాంప్రదాయ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కంటే క్రిప్టో వ్యాపారాలే ట్రంప్ కుటుంబానికి అత్యధిక ఆదాయ వనరుగా మారినట్లు తెలుస్తోంది. 1978 నాటి ఒక చట్టం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్య క్షుడు తమ ఆస్తులతో పాటు ఆదాయాన్ని కూడా ప్రకటించాల్సి ఉంటుంది. మంగళవారం ట్రంప్ ఆస్తులకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. ట్రంప్‌నకు చెందిన స్టార్టప్ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ద్వారా దాదాపు 550 మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది.క్రిప్టో వ్యాపారాలతో పాటు విదేశీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, లైసెన్సింగ్ ఒప్పందాలు, ట్రంప్ బ్రాండ్ ఉత్పత్తులు, గోల్ఫ్ రిసార్టులు కూడా గణనీయమైన ఆదాయాన్ని అందించాయి. ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఖతర్, వియత్నాం, రొమేనియా వంటి దేశాల్లోని ప్రాజెక్టుల ద్వారా కూడా ట్రంప్ కుటుంబానికి భారీ ఆదాయం సమకూరింది. కాగా ట్రంప్ క్రిప్టో వ్యాపారాలపై ఎప్పటి నుంచో విమర్శలు వ్యక్తమవుతున్నా యి. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో క్రిప్టో రంగానికి అనుకూల విధానాలు అమలు చేయడం, అదే సమయంలో ఆయన కుటుంబ వ్యాపారాలు భారీగా లాభపడడంపై ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు.



## వెనెజువెలాలో 58,870 భవనాలు ధ్వంసం

- నాసా ఉపగ్రహ రేడార్ సమాచారంతో అంచనా
- వెనెజువెలా అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ ప్రకటన

వాషింగ్టన్: వెనెజువెలాలో గత వారం సంభవించిన రెండు శక్తిమంతమైన భూకంపాలు ఆ దేశానికి తీరని నష్టాన్ని మిగిల్చాయి. జూన్ 24న సంభవించిన భూకంపాల వల్ల వెనెజువెలాలో సుమారు 58.870 భవనాలు ధ్వంసం అయ్యాయని పరిశోధకులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో కొన్ని భవనాలు పూర్తిగా కూలిపోగా మరికొన్ని ధ్వంసం అయ్యాయి. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఉపగ్రహాల నుంచి జూన్ 25న సేకరించిన ఉపగ్రహ రేడార్ సమాచారం ఆధారంగా ఈ అంచనాకు వచ్చారు. క్షేత్రస్థాయిలో జరిగిన విధ్వంసాన్ని అంచనా చేసి సహాయక బృందాలకు దిశానిర్దేశం చేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అయితే, భూకంపాల వల్ల 855 భవనాలు దెబ్బ తిన్నాయని ఇందులో 189 మాత్రం కూలిపోయాయని వెనెజువెలా నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ సోమవారం ప్రకటించడం గమనార్హం.

## చైనా గ్లాస్ బ్రిడ్జిపై బాలుడి పిచ్చి పని

బీజింగ్: చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బావోక్వాన్ క్లిఫ్ వరల్డ్ సీనిక్ ఏరియా ఉంది. ఈ ప్రదేశంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జి ప్రపంచ వ్యాప్తంగా చాలా ఫేమస్. ఈ బ్రిడ్జిని చూడ్డానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అయితే ఓ బాలుడు పిచ్చి పని చేశాడు. తన వెంట తెచ్చుకున్న గొడుగుతో ఓ అద్దాన్ని పగులగొట్టాడు. దీంతో ఆ బ్రిడ్జిపై కలకలం మొదలైంది. గ్లాస్ బ్రిడ్జి సిబ్బంది వెంటనే స్పందించారు. బ్రిడ్జిపై ఉన్న వారిని అక్కడినుంచి పక్కకు తీసుకువచ్చారు. జూన్ 20వ తేదీన చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్లాస్ బ్రిడ్జిలోని ప్యానెల్స్ ప్రత్యేకంగా డిజైన్ అయ్యాయి. ఆ ప్యానెల్స్ కొన్ని వేల కిలోల బరువును మోయగలవు. ఒకేసారి వంద మందికి పైగా ఆ బ్రిడ్జిపై తిరగడానికి అవకాశం ఉంటుంది. ప్రతీ ప్యానెల్‌కు మూడు లేయర్ల రక్షణ ఉంటుంది. బాలుడు గొడుగుతో పదే పదే పొడవగా.. ఒక గ్లాస్ ప్యానెల్‌లోని ఒక లేయర్ మాత్రమే పగిలిపోయింది. కింది భాగంలోని రెండు లేయర్లకు ఎలాంటి నష్టం కలగలేదు. అయినప్పటికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పర్యాటకులను బ్రిడ్జి మీద నుంచి పక్కకు తీసుకువచ్చారు. పగిలిపోయిన గ్లాస్ ప్యానెల్ స్థానంలో కొత్త దాన్ని రీప్లేస్ చేయడానికి తయారీదారులను సంప్రదించారు.






## అమెరికా సుప్రీంకోర్టు కీలక తీర్పు మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లపై నిషేధం

అమెరికా: అమెరికాలో సుదీర్ఘకాలంగా సాగుతున్న సాంస్కృతిక, క్రీడా వివాదానికి ఆ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తెరదించింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే మహిళల, బాలికల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్ అథ్లె ట్లు పాల్గొనకుండా పలు రాష్ట్రాలు విధించిన నిషేధాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఈ తీర్పుతో రిపబ్లికన్ పార్టీ నేతృత్వంలోని ఐడహో, వెస్ట్ వర్జీనియాతో పాటు మరో రెండు డజన్లకు పైగా అమెరికా రాష్ట్రాలకు పెద్ద ఉపశమనం లభించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో ఇకపై ఆయా రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో విద్యార్థులు తమ 'లింగ గుర్తింపు' ఆధారంగా కాకుండా, పుట్టిన ప్పుడు నమోదైన లింగ నిర్ధారణ ఆధారంగానే క్రీడా పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అంటే, అబ్బాయిలుగా పుట్టి ఆ తర్వాత అమ్మాయిలుగా మారిన ట్రాన్స్‌జెండర్లు.. ఇకపై మహిళల క్రీడా విభాగాల్లో పోటీ పడటానికి వీలుండదు. ఈ నిబంధనను కన్జర్వేటివ్ వర్గాలు గట్టిగా సమర్థిస్తున్నాయి. పురుష శారీరక దారుఢ్యం ఉన్నవారు మహిళల విభాగంలో పోటీ పడటం వల్ల అసలైన మహిళా అథ్లెట్లకు అన్యాయం జరుగుతుందన్న వారి వాదనతో కోర్టు ఏకీభవించింది. గత ఏడాది మైనర్లకు ఇచ్చే లింగ మార్పిడి చికిత్సలపై టెన్నెస్సీ రాష్ట్రం విధించిన నిషేధాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించిన సంగతి తెలిసిందే. తాజాగా వచ్చిన ఈ తీర్పు అమెరికా వ్యాప్తంగా క్రీడా, రాజకీయ రంగాల్లో పెద్ద చర్చకు దారితీసింది. మానవ హక్కుల సంఘాలు ఈ తీర్పును వ్యతిరేకి స్తుండగా, క్రీడల్లో సమానత్వం సాధించడంలో ఇది ఒక పెద్ద విజయమని రిపబ్లికన్ రాష్ట్రాలు కొనియాడుతున్నాయి.

## భారత్ క్లిష్టమైన ప్రాంతంలో ఉంది

### అమెరికా రాయబారి సెర్జియో గోర్

అమెరికా: భారత్ భౌగోళికంగా అత్యంత క్లిష్టమైన ప్రాంతంలో ఉందని, చుట్టూ ఉన్న కొన్ని పొరుగు దేశాలు సవాళ్లు విసురుతున్నాయని అమెరికా రాయబారి సెర్జియో గోర్ వ్యాఖ్యానించారు. వాషింగ్టన్ డీసీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ లీడర్‌షిప్ సమ్మిట్-2026లో పాల్గొన్న సెర్జియో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌కు పొరుగున కొన్ని కరుకు దేశాలు ఉన్నాయి. వాటిలో ఏదైనా దేశం ఆగ్రహంతో నిద్ర లేస్తే ఆ ప్రాంతంలో పరిస్థితులు మారిపోతాయి. ఈ నేపథ్యంలో భారత్ పలు సవాళ్లను ఎదుర్కొంటోంది' అని గోర్ పేర్కొన్నారు. ఇక, భారత్-అమెరికా భాగస్వామ్యం భవిష్యత్తులో మరింత విస్తరించనుందని గోర్ చెప్పారు. రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, ఇంధనం, వ్యూహాత్మక భద్రత వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కూడా తుది దశకు చేరుకుందని, మిగిలిన కొద్ది అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాంతీయ భద్రతా పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత కీలకమవు తోందని గోర్ పేర్కొన్నారు. ప్రపంచ స్థిరత్వం, ఇండో-పసిఫిక్ ప్రాంత భద్రత, ఆర్థిక సహకారం వంటి అంశాల్లో రెండు దేశాలు కలిసి ముందుకు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.



# ఈక్వెడార్‌ను చిత్తు చేసిన మెక్సికో

### 40 ఏళ్ల నాకౌట్ శాపానికి తెర



ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో ఆతిథ్య మెక్సికో జట్టు కొత్త చరిత్ర సృష్టించింది. తమకు కలిసొచ్చిన 'అజ్టెకా స్టేడియం'లో బుధవారం జరిగిన రౌండ్-32 నాకౌట్ మ్యాచ్‌లో మెక్సికో 2-0 గోల్స్ తేడాతో ఈక్వెడార్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ఏకంగా 40 ఏళ్లుగా వెంటాడుతున్న ప్రపంచకప్ నాకౌట్ శాపానికి మెక్సికో తెరదించింది. చివరిసారిగా 1986లో తమ దేశంలోనే ప్రపంచకప్‌కు ఆతిథ్యమిచ్చినప్పుడు మెక్సికో నాకౌట్ మ్యాచ్ గెలిచింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు నాకౌట్ మ్యాచ్‌లో విజయం సాధించి.. క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. వాతా వరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో మెక్సికో ఆది నుంచే ఈక్వెడార్‌పై ఎదురుదాడికి దిగింది. మ్యాచ్ 22వ నిమిషంలో జూలియన్ క్వినోనెస్ ఒక అద్భుతమైన గోల్‌తో మెక్సికోకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 30వ నిమిషంలో క్వినోనెస్ అందించిన అద్భుతమైన పాస్‌ను ఫుల్హామ్ స్ట్రైకర్ రౌల్ జిమెనెజ్ గోల్‌గా మలిచి జట్టు ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. ఈక్వెడార్ ఆటగాడు జాన్ యెబోవా గోల్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ మెక్సికో కీపర్ రౌల్ రంగెల్ సమర్థవంతంగా అడ్డుకున్నాడు. ఇరు జట్ల మధ్య జరిగిన పోరులో మ్యాచ్ ముగిసే సమయానికి ఈక్వెడార్ ఆటగాడు పీరో హించాపి రఫ్ బిహేవియర్ కారణంగా రెడ్ కార్డ్ పొంది మైదానాన్ని వీడాడు.

**పీలే సరసన మోరా..**

ఈ మ్యాచ్ ద్వారా మెక్సికోకు చెందిన 17 ఏళ్ల గిల్బర్టో మోరా సరికొత్త రికార్డు సృష్టించాడు. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లో బరిలోకి దిగిన రెండో అతి పిన్న వయస్కుడిగా మోరా నిలిచాడు. 1958లో బ్రెజిల్ దిగ్గజం పీలే సృష్టించిన రికార్డు తర్వాత ఆ ఘనత సాధించింది మోరానే కావడం విశేషం. ప్రస్తుత టోర్నీలో గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌లతో పాటు ఈ మ్యాచ్‌లోనూ మెక్సికో ఒక్క గోల్ కూడా సమర్పించుకోకుండా అజేయంగా దూసుకుపోతోంది. ఆదివారం జరగబోయే రౌండ్-16 పోరులో ఆయా మ్యాచుల ఫలితాలను బట్టి ఇంగ్లండ్ లేదా కాంగోతో మెక్సికో తలపడనుంది.

# వెస్టిండీస్‌తో వన్డేలకు న్యూజిలాండ్ జట్టు ప్రకటన



వెస్టిండీస్‌తో త్వరలో జరగబోయే ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు బుధవారం తమ జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు వ్యక్తిగత కారణాల వల్ల దూరమైన కివీస్ స్టార్ పేసర్, ఆర్సీబీ కీలక ప్లేయర్ జాకబ్ డఫీ(ఐపీఎల్ 2026) మళ్లీ జట్టులోకి వచ్చాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ క్రికెట్ జట్టులో 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్'గా ఉంటూ, ప్రతిష్ఠాత్మక 'సర్ రిచర్డ్ హాడ్లీ మెడల్' విన్నర్ అయిన డఫీ రాకతో ఆ జట్టు బౌలింగ్ బలం పుంజుకుంది. టీ20 ప్రపంచకప్2026 ఫైనల్ తర్వాత డఫీ మళ్లీ బ్లాక్ క్యాప్స్ జెర్సీని ధరించబోతున్నాడు. అతనితో పాటు 26 ఏళ్ల మాట్ ఫిషర్ కూడా పేస్ విభాగానికి ఎంపికయ్యాడు. ఇంగ్లండ్‌పై 2-1తేడాతో టెస్ట్ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన నాథన్ స్మిత్(16 వికెట్లు)తో పాటు బెన్ సియర్స్ ఈ వన్డే సిరీస్‌కూ ఎంపికయ్యారు. అయితే, పనిభారం కారణంతో సీనియర్ బౌలర్లు కైల్ జేమీసన్, మాట్ హెన్రీ, విల్ ఒరుర్కేలకు బోర్డు విశ్రాంతినిచ్చింది. అలాగే చీలమండ సర్జరీ కారణంగా బ్లెయిర్ టిక్నర్ జట్టుకు దూరం కాగా.. రెండోసారి తండ్రైన డెవాన్ కాన్వేకు కుటుంబంతో గడిపేం దుకు విశ్రాంతి ఇచ్చారు. మరో స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర 'మేజర్ లీగ్ క్రికెట్' ఆడటానికి బోర్డు అనుమతించింది. ఈ సిరీస్‌కు మిచెల్ శాంట్నర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

**న్యూజిలాండ్ వన్డే జట్టు:**

మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, క్రిస్టియన్ క్లార్క్, జేకబ్ డఫీ, మాట్ ఫిషర్, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, మిచ్ హే, నిక్ కెల్లీ, టామ్ లాథమ్, జైడెన్ లెనాక్స్, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, బెన్ సియర్స్, నాథన్ స్మిత్, విల్ యంగ్.

# ఖరీదైన ఉంగరంతో సెరెనా విలియమ్స్!





టెన్నిస్ దిగ్గజం, 44 ఏళ్ల సెరెనా విలియమ్స్ దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత ప్రొఫెషనల్ సింగిల్స్ కోర్టులోకి ఘనంగా పునరాగమనం చేశారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్-2026 ద్వారా కోర్టులోకి ఎంట్రీ ఇచ్చారు. సెంటర్ కోర్టులో జరిగిన రౌండ్-1 ఉత్కంఠభరిత పోరులో ఈ అమెరికా స్టార్ ఓటమిపాలైనప్పటికీ.. తన ఆటతోనే కాకుండా స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టినీ ఆకర్షించారు. 2 గంటల 22 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో సెరెనా ధరించిన ఖరీదైన రింగ్, వాచ్ అందరినీ ఆకర్షించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆమె ధరించిన ఈ ఖరీదైన వస్తువులపైనే చర్చ నడుస్తోంది. ఈ మ్యాచ్‌లో సెరెనా చేతికి ఉన్న డైమండ్ రింగ్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంది. తన భర్త, రెడ్డిట్ సహ వ్యవస్థాపకుడు అలెక్సిస్ ఒహానియన్ ఇచ్చిన ఈ నిశ్చితార్థపు ఉంగరం విలువ సుమారు 3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 కోట్లు) ఉంటుందని అంచనా. ఇందులో 17 క్యారెట్ల ఓవల్-కట్ వైట్ డైమండ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో పాటు ఆమె ప్రత్యేకంగా చేయించుకున్న నెయిల్ మానిక్యూర్ (గ్లేజ్ క్రోమ్ ట్రెండ్) ఫ్యాషన్ ప్రియులను ఫిదా చేసింది. మరోవైపు ఆమె మణికట్టుకు ఉన్న ఖరీదైన డైమండ్ వాచ్ కూడా ప్రత్యేకంగా నిలిచింది. స్విస్ వాచ్ మేకర్ ఆడెమర్స్ పిగ్యుట్ రూపొందించిన 'రాయల్ ఓక్ ఆఫ్‌షోర్ సెల్ఫ్ వైండింగ్ క్రోనోగ్రాఫ్' వాచ్‌ను ఈ అమెరికా స్టార్ ధరించారు. వైట్ గోల్డ్‌తో తయారై, పింక్ యాక్సెంట్స్, 32 బ్రిలియంట్ కట్ వజ్రాలతో మెరిసిపోతున్న ఈ వాచ్.. వింబుల్డన్ సాంప్రదాయ తెల్ల దుస్తులకు సరిగ్గా సరిపోయింది. సెంటర్ కోర్టులో డేవిడ్ బెక్హాం, రోమియో బెక్హాం (పాటెక్ ఫిలిప్) వంటి ప్రముఖులు లగ్జరీ వాచ్‌లతో కనిపించిన ప్పటికీ.. సెరెనా ధరించిన వాచ్ వాటన్నింటికంటే ప్రత్యేకంగా నిలిచి ఫ్యాషన్‌పై ఆమెకు ఉన్న మక్కువను చాటిచెప్పింది.

## శ్రీశాంత్‌పై కేరళ క్రికెట్ నిషేధం ఎత్తివేత



కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారని టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై మూడేళ్ల నిషేధం పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ నిషేధాన్ని కేసీఏ ఎత్తివేసింది. అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్న ట్లు వెల్లడించింది. అయితే భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీశాంత్‌ను హెచ్చరించింది. గతంలో కేసీఏ ప్రతిష్ఠకు భంగం కలిగించే శ్రీశాంత్ వ్యాఖ్యలు చేశాడు. దీంతో అతడిపై కేసీఏ మూడేళ్ల నిషేధం విధించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీశాంత్ తిరువనంతపురం మున్సిఫ్ కోర్టును ఆశ్రయించాడు. కానీ కోర్టు అతడి పిటిషన్‌ను కొట్టేసింది. ఆ తర్వాత శ్రీశాంత్ కేసీఏకు అధికారికంగా క్షమాపణ చెప్పాడు. తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చి విచారం వ్యక్తం చేశాడు. దీనిపై నేడు(బుధవారం) కేసీఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో చర్చించి.. అతడిపై నిషేధం ఎత్తివేయాలని నిర్ణయించారు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ (కేసీఎల్) మూడో సీజన్‌లో ఏరీస్ కొల్లం సెయిలర్స్ ఫ్రాంచైజీ సహ యజమానిగా శ్రీశాంత్ కొనసాగేందు కు మార్గం సుగమమైంది.

## జర్మనీ గోల్‌కీపర్ నోయర్ సంచలన నిర్ణయం

జర్మనీ స్టార్ గోల్‌కీపర్ మనువెల్ నోయర్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రెండోసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రపంచకప్‌లో జర్మనీ జట్టు ఊహించని రీతిలో టోర్నీ నుంచి నిష్క్రమించడంతో 40 ఏళ్ల నోయర్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. సోమవారం పరాగ్వేతో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో జర్మనీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ పరాజయం తర్వాత మీడియాతో మాట్లాడిన నోయర్.. అంతర్జాతీయ కెరీర్‌లో ఇదే తన చివరి మ్యాచ్ అని స్పష్టం చేశాడు. 'ఇలాంటి చేదు జ్ఞాపకంతో కెరీర్‌ను ముగించాల్సి రావడం చాలా బాధగా ఉంది' అని ఆవేదన వ్యక్తం చేశాడు. నోయర్ 2024 యూరోపియన్ ఛాంపియన్‌షిప్ అనంతరం అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు తొలిసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. మళ్లీ జట్టులోకి వచ్చే ప్రసక్తే లేదని అప్పట్లో తేల్చి చెప్పాడు. అయితే, బార్సిలోనా కీపర్ మార్క్-ఆండ్రీ టెర్ స్టెగెన్ గాయపడ టంతో జర్మనీ కోచ్ జూలియన్ నాగెల్స్‌మన్ విజ్ఞప్తి మేరకు నోయర్ ప్రపంచకప్2026 కోసం మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. నోయర్ పునరాగమనం వరకు ఒలివర్ బౌమాన్ జర్మనీ నంబర్-1 కీపర్‌గా అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ నాగెల్స్‌మన్ ప్రపంచకప్‌లో నోయర్‌కే అగ్రతాంబూలం ఇచ్చాడు. కానీ, కోచ్ నమ్మకాన్ని నోయర్ నిలబెట్టుకోలేకపోయాడు. పరాగ్వేతో జరిగిన నాకౌట్ మ్యాచ్‌లో నిర్ణీత సమయానికి ఇరు జట్లు 1-1తో సమం గా నిలిచాయి. ఆ తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో నోయర్ ఒక పెనాల్టీని అడ్డుకున్నప్పటికీ జర్మనీ ఆటగాళ్లు గోల్స్ చేయడంలో విఫలమవడంతో జర్మనీ 3-4 తేడాతో పరాజయం పాలైంది. 2009లో జర్మనీ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నోయర్.. మొత్తం 128 మ్యాచ్‌లు ఆడాడు. 2014లో ప్రపంచకప్ సాధించిన జర్మనీ జట్టులో ప్రస్తుతం ఆడుతున్న ఏకైక ఆటగాడు నోయర్ కావడం విశేషం. అతడు రిటైర్మెంట్‌తో జర్మనీ ఫుట్‌బాల్‌లో ఒక సువర్ణమైన, గొప్ప శకం ముగిసిందని క్రీడా నిపుణులు అంటున్నారు.



చైతన్య రథం సినిమా

గురువారం 2 జూలై 2026 X



# పిల్లల సినిమాలో క్రష్ సాంగ్!

కథాబలం ఉన్న చిత్రాలను నిర్మించడానికి ఉత్సాహం చూపిం చే ధీరజ్ మొగిలినేనికి పంపిణీదారుడిగానూ మంచి అనుభవం ఉంది. ఇప్పుడాయన 'సమ్మర్ హాలిడేస్' పేరుతో ఓ సినిమాను నిర్మించారు. ఈ చిత్రానికి శ్రీకర్ దర్శ కత్వం వహించారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రలు పోషించారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమా నుంచి క్రష్ సాంగ్‌ను హీరో ఆనంద్ దేవరకొండ, డైరెక్టర్ ఆదిత్య హాసన్, ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ఈ సంద ర్భంగా రచయిత కొండల్‌రావు మాట్లాడు తూ, 'ఈ సినిమాకు ఆరు నెలలు వర్క్ చేశాం. ఆ ఆరు నెలలు ఎలా గడిచి పోయాయో తెలియదు. అంత హ్యాపీగా టీమ్ అంతా ఈ మూవీకి పనిచేశాం. రీసెంట్‌గా టీజర్ రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడు క్రష్ సాంగ్ పెద్ద హిట్ అవుతుందనే వైబ్స్ కనిపిస్తున్నాయి. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూస్తున్నాం' అని అన్నారు. గీత రచయిత కిట్టూ విస్సాప్రగడ మాట్లాడుతూ 'కొన్ని పాటలు మన జ్ఞాపకాలను గుర్తు చేస్తాయి. కానీ ఈ పాట మన జ్ఞాపకంగా మిగిలిపోతుంది.మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ అంత బాగా ఈపాటను కంపోజ్ చేశారు. మీకు నచ్చిన వారికి ఈ పాట షేర్ చేసి వారితో కలిసి ఈ పాట వినమని రిక్వెస్ట్ చేస్తున్నాను' అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని, అనురాగ్ కులకర్ణి, మాస్టర్ రోహన్ రాయ్, బేబీ ఖుషి, కొరియో గ్రాఫర్ లక్ష్మణ్, సంగీత దర్శకుడు సింజిత్, దర్శకుడు శ్రీకర్ పాల్గొన్నారు.

# లవ్ గురుగా రమ్యకృష్ణ



సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడు ఏ వార్త వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా సీనియర్ బ్యూటీ రమ్యకృష్ణకు సంబంధించిన ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ నగర్‌లో హల్‌చల్ చేస్తోంది. వెండితెరపై తన నటనతో, గంభీరమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించిన రమ్యకృష్ణ ఇప్పుడు సరికొత్త అవతారం లో అలరించ డానికి సిద్ధమయ్యారు. 'బాహుబలి'తో శివగామిగా తెలుగు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటి రమ్య కృష్ణ... ఇప్పుడు మరో కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. బిగ్ స్క్రీన్ నుంచి బుల్లితెరపై మరో ఇన్నింగ్స్ మొదలు పెట్టబోతోంది. తమిళ రియాలిటీ సిరీస్ 'సెకండ్ లవ్'కు ఆమె హోస్ట్‌గా వ్యవహ రించబోతుండటం ఆసక్తికరంగా మారింది. కోలీవుడ్ వేదికగా తెరకెక్కుతున్న 'సెకండ్ లవ్' అనే రియాలిటీ షోకు రమ్యకృష్ణ హోస్ట్‌గా వ్యవహరించబోతున్నారు. ఇప్పటి వర కు వచ్చిన సాధారణ డేటింగ్ షోలకు భిన్నంగా, ఒక విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఈషో రాబోతోంది. బనిజయ్ ఆసియా నిర్మిస్తున్న ఈ షో జులై 13 నుంచి జియో హాట్‌స్టార్‌లో హాట్‌స్టార్ స్పెషల్స్ బ్యానర్‌పై స్ట్రీమింగ్ కానుంది. విఫల మైన సంబంధాలు లేదా వివాహాలను ఎదుర్కొన్న 30 ఏళ్ల వయసు పైబడిన 12 మంది సింగిల్ కంటెస్టెంట్లు ఒక విల్లాలో కలిసి ఉంటూ... మన సుకైన గాయాలను మాన్పుకుంటూ, తమను తాము తెలుసుకుంటూ, మళ్లీ ప్రేమను వెతుక్కునే ప్రయాణాన్ని ఈ షో ఆవిష్కరించనుంది. ఇటీవల విడుదలైన సినిమాటిక్ మ్యూజికల్ ప్రోమోకు అనుషా విశ్వనాథన్ దర్శకత్వం వహించగా దీనితో వీక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. బిగ్‌బాస్ తమిళ్ ఫేమ్ శృతిక అర్జున్ కూడా ఈ షోలో పాల్గొంటుండటంతో తమిళ తంబీల్లో అప్పుడే క్యూరియాసిటీ మొదలైంది. ఇక ఈ షోకు అలెక్స్ శామ్యూల్ జెనిటో సంగీతం అందించా రు. తన గంభీరమైన నటనతో మెప్పించిన రమ్యకృష్ణ, ఇప్పుడు హోస్ట్‌గా ఈ 'సెకండ్ లవ్' షో ద్వారా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందో చూడాలి!

# సినీ ఆశావహులకు పవన్‌కళ్యాణ్ బంపర్ ఆఫర్


చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాలని, తమ ప్రతిభను నిరూపిం చుకోవాలని తహతహలాడే ప్రతిభావంతులు ఎందరో ఉన్నారు. అలాంటి వారందరికీ పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఒక అద్భుతమైన అవకాశాన్ని ప్రకటించారు. ఆయన సొంత నిర్మాణ సంస్థ అయిన 'పవన్‌కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియే టర్స్, టెక్నీషియన్స్, ఆర్టిస్టులు, సినీ అవకాశాల కోసం చూస్తున్న సినీ ఔత్సాహికులు, ప్రొఫెషనల్స్, రీసెర్చర్స్‌ను తమ గ్లోబల్ క్రియేటివ్ ఎకోసిస్టమ్‌లో భాగస్వాములు కావాల్సిందిగా అధికారి కంగా ఆహ్వానాన్ని విడుదల చేసింది. సినిమా పట్ల ప్యాషన్ ఉన్నవారందరినీ ఒకే తాటిపైకి తెచ్చేందుకు చూఖజఔ జశీఎఎబఅఊఎ పేరిట ఈ బృహత్తర కార్యక్రమానికి ఈ సంస్థ శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంటెడ్ పీపుల్స్ నమ్మకంతోనే 'పవన్‌కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్'కు పునాది పడింది. సినిమా రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్, తదుపరి తరం క్రియేటివ్ ఇన్నోవేషన్‌కు సంబంధించిన ప్రతిభావంతులను గుర్తించి, వారికో గుర్తింపు ఇవ్వడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. సినీ పరిశ్రమలో కథకుడిగానే కాకుండా, ఫిల్మ్‌మేకర్‌గా, టెక్నీషియన్‌గా మూడు దశాబ్దాలకు పైగా ప్రయాణం చేసిన పవన్ కళ్యాణ్.. ఎంతోమంది కొత్త ప్రతిభను గుర్తించి, వారి విజయాలకు మార్గదర్శకుడిగా నిలిచారు. ూఖజఔ దృష్టిలో కథలు చెప్పడమనేది కేవలం వ్యాపా ర కోణం మాత్రమే కాదు.. విలువల పరిరక్షణకు, సమాజాన్ని మేల్కొల్పడానికి ఉపయోగపడే ఒక శక్తివంతమైన మాధ్యమంగా దీనిని ఆయన చూస్తున్నారు. ఈ సందర్భంగా



ఈ బ్యానర్ వ్యవ స్థాపకులైన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వ్యక్తిలోనూ ఒక అద్భుతమైన కథకుడు ఉంటాడు. కథలు అనేవి మనల్ని అలరించాలి, ఆలోచింపజేయాలి. ఇంకా మనకు జ్ఞానాన్ని ప్రసా దించాలి. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా అలాంటి క్రియేటర్స్ అందరితో కలిసి పనిచేయడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని స్పష్టం చేశారు. అసాధారణమైన క్రియేటివిటీ కలిగి ఉండి, సరైన గుర్తింపు కోసం ఎదురుచూసే వారిని ప్రోత్సహిస్తూ.. సరికొత్త తరం ఫిల్మ్‌మేకర్లను, సినీ నిపుణులను తయారుచేస్తూ.. భారతీయ సినిమా పరిణామ క్రమంలో భాగస్వామ్యం చేయడమే ఈ కమ్యూనిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మరి.. ఇంకెందుకు ఆలస్యం.. మీలోని సినీ టాలెంట్‌కు ఒక అంతర్జాతీయ గుర్తింపు దక్కాలంటే వెంటనే ఈ చూఖజఔజశీఎఎబఅఊఎలో జాయిన్ అవ్వండి!

# హృతిక్ కోసం విజయ్ సేతుపతి త్యాగం

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకె క్కించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'జైలర్'. ఈ సినిమాకు సీక్వెల్‌గా రూపుదిద్దుకుంటో న్న 'జైలర్ 2'పై రోజుకో ఆసక్తికరమైన వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోన్న విష యం తెలియందికాదు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ అతిథి పాత్రలో నటిస్తున్నారనే వార్త ఇప్పటికే ఇండస్ట్రీ లో సెన్సేషన్‌ని క్రియేట్ చేసింది. తాజా సమాచారం ప్రకారం,హృతిక్ రోషన్‌కు సంబంధించిన కేమియో పోర్షన్, రజనీ కాంత్‌తో ఆయన కలిసి నటించిన కాంబినేషన్ సీన్స్, విజువల్స్ అద్భుతం గా వచ్చాయని కోలీవుడ్ ఇండస్ట్రీ టాక్. నెల్సన్ అనుకున్న దానికంటే స్క్రీన్‌పై వీరిద్దరి సీన్స్ చాలా అద్భుతంగా పండ టంతో,సినిమాకు ఇవి ప్రధాన ఆకర్షణ గా నిలవనున్నాయని మేకర్స్ భావిస్తు న్నారు. వాస్తవానికి ఈ పాత్ర నిడివిని ముందుగా అనుకున్న సమయం కంటే కాస్త ఎక్కువే చిత్రీకరించారట. సాధార ణంగా రన్‌టైమ్ ఎక్కువైతే సీన్లను ట్రిమ్ చేస్తుంటారు, కానీ రజనీకాంత్, హృతిక్ కాంబో సీన్స్ మాస్‌హై ఇస్తుండటంతో, ఎడిటింగ్‌లో వాటిని అస్సలు తగ్గించ కూడదని చిత్ర బృందం నిర్ణయించుకు న్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెల్‌ను కేవలం సౌత్ ఇండియాలోనే కాకుండా,ఉత్తరాది ప్రేక్షకులను కూడా భారీగా ఆకట్టుకు నేలా ప్లాన్ చేస్తున్నారు. హృతిక్ రోషన్ వంటి స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంవల్ల హిందీ బెల్ట్‌లో ఈ సినిమా బిజినెస్ పొటెన్షియల్, బాక్సాఫీస్ మార్కెట్ రేంజ్ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు సైతం విశ్లేషిస్తున్నాయి. ఇదిలా ఉంటే, హృతిక్ రోషన్‌సీన్ల నిడివి పెరగడంవల్ల సినిమా మొత్తం రన్‌టైమ్ భారీగా పెరిగిపోయిన ట్లుగా తెలుస్తోంది. దీనితో బ్యాలెన్స్ చేయడానికి మేకర్స్ మరో స్టార్ హీరో విజయ్ సేతుపతి అతిథి పాత్రపై కీలక నిర్ణయంతీసుకున్నట్లు వినికిడి. సినిమా నిడివిని కంట్రోల్‌లో ఉంచేందుకు విజయ్ సేతుపతి కేమియో పోర్షన్‌ను కొంతమేర తగ్గించాలని నెల్సన్ అండ్ టీమ్ భావిస్తోందట. అంటే హృతిక్ కోసం విజయ్ సేతుపతి త్యాగం చేస్తు న్నాడన్నమాట. ప్రస్తుతం 'జైలర్ 2' చిత్రం రీషూట్, ప్యాచ్ వర్క్ దశలో ఉంది. అవుట్‌పుట్‌ను మరింత పెంచ డానికి, కొన్ని కీలకమైన సన్నివేశాలను మరింత ఎఫెక్టివ్‌గా మార్చడానికి మేక ర్స్ కొన్ని రీషూట్‌లను నిర్వహిస్తున్నట్లు గా తెలుస్తోంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈయాక్షన్ ఎంటర్‌టైనర్‌పై దేశవ్యాప్తం గా సినీ ప్రియులలో భారీ అంచనాలు న్నాయనే విషయం తెలిసిందే.



# అంబ'స్ రివెంజ్' స్పెషల్!

మహాభారతం నేపథ్యంలో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర కనకవర్షం కురిపిస్తున్నాయి. మహాభారతంలోని పాత్రలతో, ఆ పాత్ర లను పోలిన కథలతో వచ్చిన సినిమాలకు జనాలు నీరాజనాలు పదు తున్నారు. ఇప్పుడలాంటి నేపథ్యంలోనే కాదు కాదు.. 'మహాభారతం' లోని ఓ పాత్రకు సంబంధించిన రివెంజ్ కథతో ఓ సినిమా ముస్తా బవుతోంది. అదే.. 'అంబ'స్ రివెంజ్'. నక్క తోక ఫిలిమ్స్ బ్యానర్‌పై యోగేంద్ర పొట్లూరి, రాణి మాడిసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. జయవర్ధన్ మడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఉన్న స్పెషల్ ఏంటంటే.. పూర్తి స్థాయి కృత్రిమ మేధ (ఏఐ) సహకారంతో రూపొందుతున్న తొలి తెలుగు ఫీచర్ ఫిల్మ్ ఇది. ఈచిత్రానికి ఏఐ విజువల్ డిజైన్‌అండ్ డెవలప్‌మెంట్ ను 'కాలై విజువల్ స్టూడియోస్' అందిస్తోంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ మేకర్స్ ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. భారత ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైనపాత్ర 'అంబ'స్ఫూర్తితో ఈ చిత్రా న్ని రూపొందిస్తున్నారు. పురాణ గాథను ఆధునిక దృక్పథంతో, అత్యాధునిక ఏఐ సాంకేతికతను మేళవించి వినూత్నంగా ప్రేక్ష కుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టు కుని పనిచేస్తోంది. తాజాగా వదిలిన ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. ఇది మరొక 'మహావతార్ నరసింహ' రేంజ్ చిత్రం



అవుతుందనే ఫీల్‌ని ఇస్తూ.. పరిశ్రమ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పోస్టర్ విడుదల సందర్భంగా నిర్మాత యోగేంద్ర పొట్లూరి, దర్శకుడు జయవర్ధన్ మడి మాట్లాడుతూ.. తెలుగు సినిమాకు ఇదొక కొత్త ప్రయోగాత్మక అధ్యాయానికి నాంది అని తెలిపారు. చిత్ర నిర్మా ణంలోని పలు దశల్లో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, ముఖ్యంగా విజువల్ డిజైన్, పాత్రల రూపకల్పన, కథా రూపాంతరం వంటి అంశాల్లో ఆధునిక ఏఐ సాధనాలను ఉపయోగించి, వినూత్న కథనాన్ని ఆవిష్కరిస్తున్నామని చెప్పారు. ఇదొక విజువల్ వండర్‌లా ప్రేక్షకులను కట్టిపడేస్తుందనే నమ్మకంతో ఉన్నామని అన్నారు. టైటిల్ పోస్టర్ విడుదలతో చిత్రాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసే తొలి అడుగు పడిందని, సినిమా విడుదలకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తామని వారు వెల్లడించారు.